www.prajanaava.in
Telugu Daily
ప్రజానావ
ప్రతి అక్షరం జనం కోసం..
పేజీలు : 08 | వెల రూ.5.00
Published from: **Hyderabad, Rangareddy, Karimnagar** Circulated to: **Warangal, Khammam, Nalgonda, Mahabubnagar, Nizamabad**
హైదరాబాద్ | సంపుటి 01 | సంచిక: 184 | శనివారం | 27 జూన్, 2026

ప్రజానావ
ప్రతి అక్షరం జనం కోసం..
పాఠక మహాశయులకు విజ్ఞప్తి
తెలుగు రాష్ట్రాల్లో శరవేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రజానావ దినపత్రికలో అతి తక్కువ ధరకే ప్రకటనలివ్వండి!
వివరాలకు ఈ క్రింది ఫోన్ నెంబర్లను సంప్రదించగలరు.
☎ : 99484 33277 / 9014966169

శిథిలాల కిందే
వందలాది ప్రాణాలు!

వేలాది మంది గల్లంతు

589కి చేరిన వెనిజులా భూకంప మృతుల సంఖ్య

లాగ్వైరా: వరుసగా సంభవించిన రెండు భారీ భూకంపాలు వెనిజులాలో అపార ప్రాణ, ఆస్తి నష్టాన్ని మిగిల్చాయి. బుధవారం 7.2, 7.5 తీవ్రతతో సంభవించిన ప్రకంపనల్లో ఇప్పటివరకు కనీసం 589 మంది ప్రాణాలు కోల్పోగా, వేలాది మంది గాయపడ్డారు. మరో వేలాది మంది గల్లంతైనట్లు సమాచారం. శిథిలాల కింద ఇంకా అనేక మంది చిక్కుకుపోయి ఉండొచ్చన్న అంచనాలతో మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశముందని అధికారులు తెలిపారు. శిథిలాలను తొలగిస్తూ ప్రాణాలతో ఉన్నవారిని వెలికితీసేందుకు సహాయక బృందాలతో పాటు స్థానిక ప్రజలు కూడా రేయింబవళ్లు శ్రమిస్తున్నారు. వెనిజులా తాత్కాలిక అధ్యక్షురాలు డెల్సీ రోడ్రిగ్జ్ వెల్లడించిన వివరాల ప్రకారం లాగ్వైరా రాష్ట్రంలోనే అత్యధిక నష్టం సంభవించింది. అక్కడ సైన్యాన్ని మోహరించి సహాయక చర్యలను యుద్ధ ప్రాతిపదికన కొనసాగిస్తున్నారు. ఆహారం, తాగునీటి సరఫరాతో పాటు శిథిలాల కింద చిక్కుకున్న వారిని తరువాయి 2లో..

ఆత్మీయుల కోసం ఆగని గాలింపు

- ఇళ్లల్లోకి వెళ్లేందుకే భయపడుతున్న ప్రజలు
- పార్కులు, ఖాళీ ప్రదేశాలు, పార్కింగ్ స్థలాల్లోనే మకాం
- ప్రపంచ దేశాల నుంచి సహాయక బృందాల రాక

భారత్ అండ

- భూకంప బాధితుల కోసం 'ఆపరేషన్ అమిస్తాద్'
- రెండు సీ–17 విమానాల్లో బయల్దేరిన 41మంది సభ్యులు

6

మూసీ రూపురేఖలు మారుద్దాం

తొలి దశ పనులను వేగవంతంగా పూర్తిచేయాలి

- నిర్వాసితులకు ఇండ్లు, భూ యజమానులకు టీడీఆర్ లేదా పరిహారం
- నెక్లెస్ రోడ్డులో 'మూసీ ఎక్స్‌పీరియన్స్ సెంటర్' ఏర్పాటుకు సూచన
- అధికారులతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమీక్ష

ప్రజానావ, హైదరాబాద్:

మూసీ రివర్ ఫ్రంట్ అభివృద్ధి ప్రాజెక్టును రాష్ట్ర ప్రతిష్ఠాత్మక కార్యక్రమంగా భావించి తొలి దశ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. మూసీ నదీ పరివాహక ప్రాంతంలో నివసిస్తున్న అర్హులైన కుటుంబాలకు డబుల్ బెడ్రూం ఇళ్లను కేటాయించి పునరావాసం కల్పించాలని స్పష్టం చేశారు. అలాగే ప్రాజెక్టు కోసం భూములు సమకూర్చే యజమానులకు ట్రాన్స్‌ఫరబుల్ డెవలప్‌మెంట్ రైట్స్ (టీడీఆర్) లేదా ప్రభుత్వ నిబంధనల ప్రకారం తగిన పరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. శుక్రవారం ఎంసీఆర్ హెచ్‌ఆర్‌డీ బోధి పేవిలియన్‌లో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ముఖ్యమంత్రి మూసీ రివర్ ఫ్రంట్ ప్రాజెక్టు పురోగతిని సమీక్షించారు. వివిధ విభాగాల మధ్య సమన్వయంతో పనులను వేగంగా పూర్తి చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. గాంధీ సరోవర్ ప్రాజెక్టు కోసం రక్షణ శాఖ నుంచి రాష్ట్రానికి బదలాయిస్తున్న భూముల్లో ఉన్న నిర్మాణాలను రాష్ట్ర ప్రభుత్వమే తొలగించేలా అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ప్రాజెక్టు అమలులో ఎలాంటి జాప్యం చోటుచేసుకోకుండా ముందస్తు ప్రణాళికతో వ్యవహరించాలని సూచించారు. మూసీ రివర్ ఫ్రంట్ ప్రాజెక్టుపై ప్రజలకు సమగ్ర అవగాహన కల్పించేందుకు హైదరాబాద్‌లోని నెక్లెస్ రోడ్డులో అత్యాధునిక మూసీ ఎక్స్‌పీరియన్స్ సెంటర్ ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి తరువాయి 2లో..

డ్రగ్ ఫ్రీ తెలంగాణలో భాగస్వాములవుదాం

ప్రజానావ, హైదరాబాద్: తెలంగాణను డ్రగ్స్ రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దే లక్ష్య సాధనలో ప్రతి పౌరుడు భాగస్వామి కావాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు. అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రజలకు సందేశం విడుదల చేశారు. మాదక ద్రవ్యాల మహమ్మారితో వ్యక్తుల జీవితాలతో పాటు కుటుంబాలను, సమాజాన్ని కూడా తీవ్రంగా దెబ్బతీస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. డ్రగ్స్ బారిన పడకుండా యువత అప్రమత్తంగా ఉండాలని, వాటికి పూర్తిగా దూరంగా ఉండాలని ముఖ్యమంత్రి సూచించారు. డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణంలో యువత పాత్ర అత్యంత కీలకమని, స్వచ్ఛందంగా ముందుకొచ్చి తరువాయి 2లో..

- ప్రజల్లో అవగాహతోనే మాదక ద్రవ్యాల నియంత్రణకు శాశ్వత పరిష్కారం
- యువత డ్రగ్స్‌కు దూరంగా ఉండాలి
- అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి

కర్నాటక అక్రమ ప్రాజెక్టులపై మౌనం ఎందుకు?

- తెలంగాణ జల హక్కులను విస్మరిస్తున్న రేవంత్ ప్రభుత్వం
- టీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కామెర నవీన్

ప్రజానావ, హైదరాబాద్: తెలంగాణ నీటి హక్కులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం విస్మరిస్తోందని తెలంగాణ రక్షణ సేన రాష్ట్ర నాయకుడు కామెర నవీన్ కుమార్ ఆరోపించారు. హోస్పేట పర్యటనలో కర్నాటక చేపడుతున్న అక్రమ ప్రాజెక్టులు, ఆర్‌డీఎస్ ఆధునీకరణ జాప్యం, ఆల్మట్టి ఎత్తు పెంపుపై ముఖ్యమంత్రి ఎందుకు ప్రశ్నించలేదని నిలదీశారు. పోలవరం–బనకచర్ల లింక్ ప్రాజెక్టుపై అపెక్స్ కౌన్సిల్ సమావేశాన్ని కూడా డిమాండ్ చేయకుండా, కేంద్ర సమావేశంలో పరోక్షంగా ఆమోదం తెలిపారని ఆరోపించారు. దీంతో కేంద్రం, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆ ప్రాజెక్టును వేగవంతం చేశాయని అన్నారు. కేఆర్‌ఎంబీకి ప్రాజెక్టులు అప్పగించేందుకు ప్రభుత్వం తొలుత అంగీకరించి, ప్రజల వ్యతిరేకతతో వెనక్కి తగ్గిందని గుర్తు చేశారు. కర్నాటక, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్ చర్యలతో తెలంగాణ కృష్ణా, గోదావరి జలాల్లో నష్టపోతోందని, అక్రమ ప్రాజెక్టులను అడ్డుకోకపోతే ఉమ్మడి మహబూబ్‌నగర్, నల్గొండ, ఖమ్మం, రంగారెడ్డి జిల్లాలతో పాటు హైదరాబాద్ తాగునీటి అవసరాలు కూడా ప్రమాదంలో పడతాయని నవీన్ కుమార్ హెచ్చరించారు. తెలంగాణ జలహక్కుల పరిరక్షణకు ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

కొత్త సీఎస్‌గా సంజయ్ జాజు

- ఉత్తర్వులు జారీ చేసిన రాష్ట్ర ప్రభుత్వం
- జూన్ 30న బాధ్యతల స్వీకరణ
- కేంద్ర సర్వీసుల నుంచి రిలీవ్ అయిన మరుసటి రోజే నియామకం

ప్రజానావ, హైదరాబాద్ (శ్రీరామ్): తెలంగాణ రాష్ట్ర నూతన ప్రధాన కార్యదర్శిగా 1992 బ్యాచ్‌కు చెందిన సీనియర్ ఐఏఎస్ అధికారి సంజయ్ జాజును రాష్ట్ర ప్రభుత్వం నియమించింది. ఈ మేరకు గురువారం అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది. ప్రస్తుతం సీఎస్‌గా కొనసాగుతున్న కె. రామకృష్ణారావు పదవీకాలం ఈ నెల 30తో ముగియనుండగా, అదే రోజు సంజయ్ జాజు బాధ్యతలు స్వీకరించనున్నారు. ప్రభుత్వ విజ్ఞప్తి మేరకు కేంద్ర కేబినెట్ నియామకాల కమిటీ సంజయ్ జాజును కేంద్ర సర్వీసుల నుంచి రిలీవ్ చేసి మాతృ కేడర్‌కు పంపిన మరుసటి రోజే రాష్ట్ర ప్రభుత్వం నియామక ఉత్తర్వులు జారీ చేయడం ప్రాధాన్యత సంతరించుకుంది. సంజయ్ జాజు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌తో పాటు కేంద్ర ప్రభుత్వంలోనూ సమర్థవంతమైన అధికారిగా గుర్తింపు పొందారు. ఉమ్మడి రాష్ట్రంలో ఐటీ శాఖ కార్యదర్శిగా పనిచేసిన సమయంలో ప్రజలకు విస్తృతంగా ఉపయోగపడుతున్న మీసేవ సేవలు, మున్సిపల్ పరిపాలనలో డిజిటల్ సంస్కరణలకు దోహదపడిన పలు ప్రాజెక్టుల రూపకల్పనలో కీలకపాత్ర పోషించారు. అలాగే ఉమ్మడి హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్‌గా, తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్‌గా, రాష్ట్ర విభజన అనంతరం తెలంగాణ భవన్ రెసిడెంట్ కమిషనర్‌గా సేవలందించారు. గత 13 ఏళ్లుగా కేంద్ర ప్రభుత్వంలో డెప్యుటేషన్‌పై పనిచేసిన ఆయన రక్షణ ఉత్పత్తి శాఖ, సమాచార–ప్రసారాల శాఖ కార్యదర్శిగా కీలక బాధ్యతలు నిర్వహించారు. ఇటీవల ఈశాన్య ప్రాంత అభివృద్ధి శాఖ కార్యదర్శిగా సేవలందించారు. కేంద్ర ప్రభుత్వంలోని వివిధ శాఖలతో ఆయనకు ఉన్న అనుభవం, సమన్వయం రాష్ట్ర ప్రయోజనాల సాధనలో ఉపయోగపడుతుందని ప్రభుత్వ వర్గాలు భావిస్తున్నాయి.

పరిశీలనలో పలువురి పేర్లు..

ప్రస్తుత సీఎస్ రామకృష్ణారావు పదవీ విరమణ నేపథ్యంలో పలువురు సీనియర్ అధికారుల పేర్లు పరిశీలనలోకి వచ్చినప్పటికీ, ఐటీ, డిజిటల్ పరిపాలనలో అనుభవం, వివాదరహిత తరువాయి 2లో..

అజిత్‌రెడ్డి ఔట్!

- ఇన్వెస్ట్ తెలంగాణ సీవోవోగా నియామకం
- ఒకేసారి 13మంది ఐఏఎస్‌లను బదిలీ చేస్తూ ఉత్తర్వులు
- నూతన సీఎంవో ముఖ్య కార్యదర్శిగా ఎన్. శ్రీధర్
- జీఏడీ ప్రధాన కార్యదర్శిగా అహ్మద్ నదీమ్
- అటవీ శాఖ ముఖ్య కార్యదర్శిగా శైలజా రామయ్యర్

ప్రజానావ, హైదరాబాద్ (శ్రీరామ్):

రాష్ట్ర పరిపాలనా వ్యవస్థలో కీలక మార్పులు చేపట్టిన తెలంగాణ ప్రభుత్వం ఒకేసారి 13 మంది ఐఏఎస్ అధికారులను బదిలీ చేస్తూ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. పాలనను మరింత సమర్థవంతంగా, వేగవంతంగా నిర్వహించే లక్ష్యంతో చేపట్టిన ఈ మార్పుల్లో పలు కీలక శాఖలకు కొత్త అధికారులను నియమించింది. తాజా బదిలీల్లో భాగంగా ముఖ్యమంత్రి కార్యాలయం (సీఎంవో) ముఖ్య కార్యదర్శిగా సీనియర్ ఐఏఎస్ అధికారి ఎన్. శ్రీధర్ నియమితులయ్యారు. ఇప్పటివరకు సీఎంవోలో కీలక బాధ్యతలు నిర్వహించిన అజిత్‌రెడ్డిని అక్కడి నుంచి బదిలీ చేసి ఇన్వెస్ట్ తెలంగాణ సీఈవోగా నియమించింది. సాధారణ పరిపాలన శాఖ (జీఏడీ) ప్రధాన కార్యదర్శిగా అహ్మద్ నదీమ్ బాధ్యతలు స్వీకరించనున్నారు. విపత్తు నిర్వహణ శాఖ ముఖ్య కార్యదర్శిగా తరువాయి 2లో..

ఆరెంజ్ అలర్ట్

- నేటి నుంచి జులై 2వరకు రాష్ట్రవ్యాప్తంగా భారీ వర్షాలు
- హైదరాబాద్ సహా అన్ని జిల్లాల్లో ఉరుములు, మెరుపులు
- గంటకు 50 కి.మీ. వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం
- అప్రమత్తంగా ఉండాలన్న ఐఎండీ

ప్రజానావ, హైదరాబాద్: రాష్ట్రంలో రానున్న ఆరు రోజుల పాటు విస్తారంగా వర్షాలు కురిసే అవకాశముందని భారత వాతావరణ శాఖ హెచ్చరించింది. జూన్ 27 నుంచి జులై 2 వరకు రాష్ట్రంలోని పలు జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు నమోదయ్యే అవకాశం ఉందని పేర్కొంటూ ఆయా జిల్లాలకు ఆరెంజ్, ఎల్లో అలర్ట్‌లు జారీ చేసింది. వాతావరణ శాఖ అంచనాల ప్రకారం, హైదరాబాద్ నగరంలోనూ రానున్న రెండు రోజులు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలతో పాటు గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో బలమైన ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వికారాబాద్, తరువాయి 2లో..

హైదరాబాద్‌లో తొలి డేటా సెంటర్ సిటీ

- దేశంలోనే సరికొత్త అధ్యాయానికి నాంది
- వికారాబాద్ జిల్లా చేవెళ్లలో త్వరలో ఏర్పాటు
- 1,500 ఎకరాల విస్తీర్ణంలో భూ కేటాయింపు
- సమగ్ర నివేదిక సిద్ధం చేస్తున్న ప్రభుత్వం

2

ఓటరు నమోదుకు పాస్‌పోర్ట్ చెల్లుబాటు

- ఓటర్ల జాబితా సవరణలో 12 ధ్రువీకరణ పత్రాల్లో స్థానం
- స్పష్టం చేసిన ఎన్నికల సంఘం
- పౌరసత్వానికి ఆధారం కాకపోయినా గుర్తింపు, నివాస ధ్రువీకరణకు చెల్లుబాటేనని వివరణ

2

ఓపెన్ ఏఐ భారత్ ఎండీగా ప్రభ్‌జిత్ సింగ్

- భారత్‌లో కార్యకలాపాల విస్తరణకు కీలక అడుగు
- సెప్టెంబరులో బాధ్యతలు
- వినియోగదారుల విస్తరణ, భాగస్వామ్యాలు, ప్రభుత్వ సంబంధాలపై దృష్టి

2

హైదరాబాద్‌లో తొలి డేటా సెంటర్ సిటీ

- దేశంలోనే సరికొత్త అధ్యాయానికి నాంది
- 1,500 ఎకరాల విస్తీర్ణంలో భూ కేటాయింపు
- వికారాబాద్ జిల్లా చేవెళ్లలో త్వరలో ఏర్పాటు
- సమగ్ర నివేదిక సిద్ధం చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం

ప్రజానావ, హైదరాబాద్: సమాచార సాంకేతిక రంగంలో ఇప్పటికే దేశంలోనే అగ్రగామిగా నిలిచిన హైదరాబాద్ మరో ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టుకు వేదిక కానుంది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ), క్లౌడ్ కంప్యూటింగ్, డిజిటల్ సేవలకు ప్రపంచవ్యాప్తంగా పెరుగుతున్న డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకుని, దేశంలోనే తొలిసారిగా ప్రత్యేకంగా డేటా సెంటర్ల కోసం 'డేటా సెంటర్ సిటీ'ని అభివృద్ధి చేయాలని తెలంగాణ ప్రభుత్వం సన్నాహాలు ప్రారంభించింది. డిజిటల్ మౌలిక సదుపాయాల రంగంలో ఈ ప్రాజెక్టు దేశానికి కొత్త దిశను చూపనుందని అధికారులు భావిస్తున్నారు. ఈ మెగా ప్రాజెక్టును హైదరాబాద్‌కు సుమారు 55 కిలోమీటర్ల దూరంలో ఉన్న వికారాబాద్ జిల్లా చేవెళ్ల మండలం ఆలూరు గ్రామ పరిసరాల్లో సుమారు 1,500 ఎకరాల విస్తీర్ణంలో ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ప్రాజెక్టుకు అవసరమైన భూమి గుర్తింపు ప్రక్రియ దాదాపు పూర్తయినట్లు సమాచారం. రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ ఇప్పటికే ఈ ప్రతిపాదనకు సూత్రప్రాయంగా ఆమోదం తెలిపినట్లు అధికార వర్గాలు వెల్లడిస్తున్నాయి. డేటా సెంటర్ అంటే కేవలం కంప్యూటర్ల భవనం మాత్రమే కాదు. వేలాది హైఎండ్ సర్వర్లు, భారీ శీతలీకరణ వ్యవస్థలు, విద్యుత్ సబ్‌స్టేషన్లు, ట్రాన్స్‌ఫార్మర్లు, అత్యాధునిక నెట్‌వర్క్ పరికరాలు, భవిష్యత్ విస్తరణకు తగిన స్థలం వంటి సమగ్ర మౌలిక వసతులు అవసరమవుతాయి. ఈ అవసరాలన్నింటినీ దృష్టిలో పెట్టుకుని డేటా సెంటర్ సిటీని అంతర్జాతీయ ప్రమాణాలతో అభివృద్ధి చేయనున్నారు. భవిష్యత్ సాంకేతిక అవసరాలకు అనుగుణంగా ఏఐ, క్వాంటమ్ కంప్యూటింగ్ రంగాలకు ప్రత్యేక మౌలిక సదుపాయాలు కల్పించనున్నారు. హైసెక్యూరిటీ జోన్లు, అత్యాధునిక ఫైబర్ కనెక్టివిటీ, విశ్వసనీయ విద్యుత్ సరఫరా, అధునాతన డిజిటల్ నెట్‌వర్క్ వ్యవస్థలను ఏర్పాటు చేయనున్నారు. ఈ ప్రాజెక్టుకు అవసరమైన విద్యుత్, నీరు, రవాణా, డిజిటల్ కనెక్టివిటీ తదితర అంశాలపై సమగ్ర నివేదిక సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించినట్లు తెలుస్తోంది.

నిరంతరాయ విద్యుత్ సరఫరా?

జెనరేటివ్ ఏఐ, మెషిన్ లెర్నింగ్ వినియోగం వేగంగా పెరుగుతున్న నేపథ్యంలో డేటా సెంటర్ల విద్యుత్ అవసరాలు కూడా గణనీయంగా పెరిగాయి. గతంలో ఒక సర్వర్ ర్యాక్‌కు 5 నుంచి 15 కిలోవాట్ల విద్యుత్ సరిపోతుండగా, ప్రస్తుతం జీపీయూ ఆధారిత ఏఐ వ్యవస్థలకు 30 నుంచి 120 కిలోవాట్ల వరకు విద్యుత్ అవసరమవుతోంది. ఈ పెరుగుతున్న అవసరాలను దృష్టిలో ఉంచుకుని సంస్థలకు ఓపెన్ యాక్సెస్ పవర్ విధానంలో నిరంతరాయ విద్యుత్ సరఫరా అందించే అవకాశాన్ని ప్రభుత్వం పరిశీలిస్తోంది. అవసరమైతే ప్రైవేటు విద్యుత్ ఉత్పత్తి సంస్థల నుంచి నేరుగా విద్యుత్ కొనుగోలు చేసుకునే వెసులుబాటును కూడా కల్పించనుంది. ప్రస్తుతం హైదరాబాద్ అమెజాన్, మైక్రోసాఫ్ట్, కంట్రోల్‌ఎస్, క్యాపిటాల్యాండ్, ఎస్టీటీ గ్లోబల్, ఎన్‌టిటి డేటా వంటి అంతర్జాతీయ దిగ్గజ సంస్థల డేటా సెంటర్లకు ప్రధాన కేంద్రంగా ఉంది. నగరంలో ఇప్పటికే 150 నుంచి 200 మెగావాట్ల సామర్థ్యంతో డేటా సెంటర్లు కార్యకలాపాలు నిర్వహిస్తుండగా, మరో 5 గిగావాట్ల సామర్థ్యంతో ప్రాజెక్టులు నిర్మాణ దశలో ఉన్నాయి. అదనంగా తెలంగాణలో 11 గిగావాట్లకు పైగా సామర్థ్యం గల డేటా సెంటర్ ప్రాజెక్టుల కోసం పలు సంస్థలతో అవగాహన ఒప్పందాలు కుదిరాయి. చందనవెల్లి, భారత్ ఫ్యూచర్ సిటీ, ఫ్యాబ్ సిటీ ప్రాంతాలు ఇప్పటికే డేటా సెంటర్ క్లస్టర్లుగా రూపుదిద్దుకుంటుండగా, చేవెళ్లలో ప్రతిపాదిత డేటా సెంటర్ సిటీ తెలంగాణను దేశంలోనే అతిపెద్ద డిజిటల్ మౌలిక సదుపాయాల కేంద్రంగా నిలబెట్టే దిశగా కీలక మైలురాయిగా నిలవనుందని అధికారులు భావిస్తున్నారు.

ప్లగ్ అండ్ ప్లే విధానంలో సదుపాయాలు

ఇది సాధారణ ఐటీ పార్క్ లేదా పారిశ్రామిక ప్రాంతం కాదని అధికారులు చెబుతున్నారు. డేటా సెంటర్ కంపెనీల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ప్లగ్ అండ్ ప్లే విధానంలో ముందుగానే అన్ని మౌలిక సదుపాయాలను సిద్ధం చేయనున్నారు. విద్యుత్ సబ్‌స్టేషన్లు, హైస్పీడ్ ఫైబర్ నెట్‌వర్క్‌లు, కూలింగ్ వ్యవస్థలు, బ్యాకప్ పవర్, అత్యాధునిక భద్రతా వ్యవస్థలు ఒకే ప్రాంగణంలో అందుబాటులో ఉండటంతో సంస్థలు తక్కువ సమయంలోనే కార్యకలాపాలు ప్రారంభించే అవకాశం ఉంటుంది. ఈ ప్రాజెక్టులో అత్యంత కీలక మైన అంశం నీటి పునర్వినియోగం. డేటా సెంటర్లు నిరంతరం పనిచేయాల్సి ఉండటంతో శీతలీకరణ కోసం భారీగా నీటి అవసరం ఉంటుంది. తాగునీటిపై ఒత్తిడి తగ్గించేందుకు శుద్ధి చేసిన మురుగునీటినే వినియోగించాలనే ప్రణాళికను ప్రభుత్వం రూపొందిస్తోంది. హైదరాబాద్ మెట్రోపాలిటన్ వాటర్ సప్లై అండ్ సీవరేజ్ బోర్డు ఆధ్వర్యంలోని 41 మురుగునీటి శుద్ధి కేంద్రాల నుంచి రోజుకు సుమారు 530 మిలియన్ లీటర్ల శుద్ధి చేసిన నీటిని ప్రత్యేక పైప్‌లైన్ల ద్వారా డేటా సెంటర్ సిటీతో పాటు పారిశ్రామిక ప్రాంతాలకు సరఫరా చేసే ప్రతిపాదన సిద్ధమైంది.

డ్రగ్స్ రహిత తెలంగాణే లక్ష్యం

- యువత భవిష్యత్తు కోసం కఠిన చర్యలు
- డ్రగ్స్ కేసుల్లో ఎంతటి వారినైనా ఉపేక్షించం
- ఈగల్ ఫోర్స్‌కు పూర్తి సహకారం అందిస్తాం
- ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

ప్రజానావ, హైదరాబాద్: రాష్ట్రంలో డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. డ్రగ్స్ మహమ్మారి నుంచి యువతను కాపాడేందుకు ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటోందని, డ్రగ్స్ నిర్మూలన కోసం పనిచేస్తున్న ఈగిల్ ఫోర్స్‌కు అన్ని విధాలా అండగా నిలుస్తామని హామీ ఇచ్చారు. హైదరాబాద్‌లోని శిల్పకళా వేదికలో శుక్రవారం నిర్వహించిన ఈగిల్ ఫోర్స్ యాంటీ డ్రగ్ అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ, విలువైన జీవితాలను డ్రగ్స్ బారిన పడి నాశనం చేసుకోవద్దని విద్యార్థులు, యువతకు సూచించారు. డ్రగ్స్ రవాణా, వినియోగంలో ఎంతటి ప్రభావశీలులు ఉన్నా వదిలిపెట్టబోమని హెచ్చరించారు. డ్రగ్స్ ముఠాలపై ప్రాణాలకు తెగించి పోరాడుతున్న పోలీసు అధికారులకు, సిబ్బందికి ప్రభుత్వం ప్రత్యేక ప్రోత్సాహకాలు అందిస్తోందని తెలిపారు. ఈగిల్ ఫోర్స్ సమర్థంగా పనిచేసేందుకు అవసరమైన అన్ని వసతులు కల్పించామని చెప్పారు. రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో డ్రగ్స్‌పై విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని భట్టి తెలిపారు. చట్టాలు మాత్రమే సరిపోవని, సమాజంలోనూ మార్పు రావాల్సిన అవసరం ఉందన్నారు. సినీ నటులు, కళాకారులు డ్రగ్స్ వ్యతిరేక ప్రచారంలో చురుకుగా పాల్గొని యువతకు స్ఫూర్తినివ్వాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రి పొన్నం ప్రభాకర్, డీజీపీ సీవీ ఆనంద్, సినీనటులు రామ్ పోతినేని, మీనాక్షి చౌదరి తదితరులు పాల్గొన్నారు.

జాతీయ యుద్ధ స్మారకంలో సిందూర్ అమరవీరుల పేర్లు

- వీరమరణం పొందిన ఆరుగురు సైనికులకు దేశం ఘన నివాళి
- త్యాగ్ చక్రంపై పేర్ల చెక్కింపు..
- తొలిసారిగా అమరవీరుల వివరాలను అధికారికంగా వెల్లడించిన కేంద్ర ప్రభుత్వం

న్యూఢిల్లీ: ఆపరేషన్ సిందూర్‌లో దేశ రక్షణ కోసం ప్రాణత్యాగం చేసిన ఆరుగురు భారత సైనికుల పేర్లను ఢిల్లీలోని జాతీయ యుద్ధ స్మారకం (నేషనల్ వార్ మెమోరియల్)లో శాశ్వతంగా చెక్కించారు. అమరవీరుల త్యాగానికి గుర్తింపుగా త్యాగ్ చక్రంలోని 3డీ గోడపై ఈ పేర్లను ఇటీవల పొందుపరిచినట్లు అధికార వర్గాలు వెల్లడించాయి. గత ఏడాది నిర్వహించిన ఆపరేషన్ సిందూర్ అనంతరం వీర మరణం పొందిన సైనికుల పేర్లను కేంద్ర ప్రభుత్వం అధికారికంగా ప్రకటించడం ఇదే తొలిసారి. స్మారకంపై చెక్కించిన వారిలో భారత భూసేనకు చెందిన సుబేదార్ మేజర్ పవన్‌కుమార్, వీరచక్ర అవార్డు గ్రహీత రైఫిల్‌మన్ సునీల్‌కుమార్, లాన్స్‌నా యక్ దినేశ్‌కుమార్, అగ్నివీర్ మూడ్ మురళీనాయక్, హవల్దార్ సునీల్‌కుమార్ సింగ్‌తో పాటు భారత వైమానిక దళానికి చెందిన సార్జెంట్ సురేంద్రకుమార్ ఉన్నారు. వీరి పేర్లతో పాటు ఆయా యూనిట్ల వివరాలను కూడా స్మారకంపై చెక్కించారు. జాతీయ యుద్ధ స్మారకం అధికారిక వెబ్‌సైట్‌లోని 'రోల్ ఆఫ్ హానర్'లోనూ ఈ అమర వీరుల పేర్లను చేర్చారు. గతేడాది ఏప్రిల్ 22న జమ్మూకశ్మీర్‌లోని పహల్గామ్‌లో జరిగిన ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత్ మే 7న ఆపరేషన్ సిందూర్‌ను చేపట్టింది. ఈ ఆపరేషన్‌లో భాగంగా పాకిస్థాన్, పాకిస్థాన్ ఆక్రమిత కశ్మీర్‌లోని ఉగ్రవాద స్థావరాలపై భారత సాయుధ దళాలు కచ్చితమైన దాడులు నిర్వహించాయి. అనంతరం ఇరు దేశాల మధ్య సైనిక ఉద్రిక్తతలు నెలకొన్నప్పటికీ, మే 10న పరస్పర అవగాహనతో కాల్పుల విరమణ అమల్లోకి వచ్చింది. దేశ రక్షణలో ప్రాణాలర్పించిన ఈ ఆరుగురు సైనికుల పేర్లను జాతీయ యుద్ధ స్మారకంలో శాశ్వతంగా నిలిపివేయడం ద్వారా వారి త్యాగానికి దేశం మరోసారి గౌరవ వందనం తెలిపింది.

ఓపెన్ ఏఐ భారత్ ఎండీగా ప్రభ్‌జిత్ సింగ్

- భారత్‌లో కార్యకలాపాల విస్తరణకు కీలక అడుగు
- సెప్టెంబరులో బాధ్యతల స్వీకరణ
- వినియోగదారుల విస్తరణ, భాగస్వామ్యాలు, ప్రభుత్వ సంబంధాలపై దృష్టి

న్యూఢిల్లీ: కృత్రిమ మేధ రంగంలో ప్రముఖ సంస్థ ఓపెన్ ఏఐ భారత్ కార్యకలాపాల మేనేజింగ్ డైరెక్టర్‌గా ప్రభ్‌జిత్ సింగ్‌ను నియమించింది. సెప్టెంబరులో ఆయన బాధ్యతలు చేపట్టనున్నట్లు సంస్థ శుక్రవారం ప్రకటించింది. ఆసియా–పసిఫిక్ (ఏపీఏసీ) మేనేజింగ్ డైరెక్టర్ కిరణ్ మణికి ఆయన నివేదిస్తారు. భారత్‌లో ఓపెన్‌ఏఐకి అత్యున్నత అధికారిగా వ్యవహరించే ప్రభ్‌జిత్ సింగ్ వినియోగదారుల విస్తరణ, సంస్థల్లో ఏఐ వినియోగం, భాగస్వామ్యాలు, నియంత్రణ సంస్థలతో సమన్వయం, కార్యకలాపాల నిర్వహణను పర్యవేక్షించనున్నారు. అలాగే దేశంలోని ఏఐ పర్యావరణ వ్యవస్థను బలోపేతం చేయడంతో పాటు వ్యాపార సంస్థలు, విద్యాసంస్థలు, ప్రభుత్వ విభాగాల్లో ఏఐ వినియోగాన్ని పెంపొందించేందుకు కృషి చేయను న్నారు. ప్రస్తుతం ఉబెర్‌లో ఇండియా, దక్షిణాసియా అధ్యక్షుడిగా పనిచేస్తున్న ప్రభ్‌జిత్ సింగ్ భారత్, శ్రీలంక, బంగ్లాదేశ్‌లలో సంస్థ మొబిలిటీ వ్యాపారాన్ని విజయవంతంగా నడిపించారు. ఆయన ఐఐటీ ఖరగ్‌పూర్, ఐఐఎం అహ్మదాబాద్ పూర్వ విద్యార్థి. భారత్‌ను అత్యంత ప్రాధాన్య మార్కెట్లలో ఒకటిగా భావిస్తున్న ఓపెన్‌ఏఐ, ఇటీవల దేశంలో పెట్టుబడులు, భాగస్వామ్యాలను వేగవంతం చేసింది. 2025 నవంబరులో న్యూఢిల్లీలో తొలి కార్యాలయాన్ని ప్రారంభించిన సంస్థ, భారత్‌లో ఏఐ వినియోగం వేగంగా పెరుగుతోందని పేర్కొంటూ మరిన్ని పెట్టుబడులకు సిద్ధమని ఓపెన్‌ఏఐ సీఈఓ సామ్ ఆల్ట్‌మన్ పలుమార్లు వెల్లడించారు.

వంద రోజుల్లో సమగ్ర నివేదిక సిద్ధం

టీటీడీ అకౌంటింగ్ వ్యవస్థ ఆధునికీకరణకు ఐసీఏఐ అధ్యయనం

న్యూఢిల్లీ: దేశంలోనే అత్యంత సంపన్న హిందూ దేవాలయ సంస్థ అయిన తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) అకౌంటింగ్ వ్యవస్థను మరింత సమర్థవంతంగా తీర్చిదిద్దేందుకు భారతీయ చార్టర్డ్ అకౌంటెంట్ల సంస్థ (ఐసీఏఐ) ప్రత్యేక అధ్యయనం చేపట్టింది. ప్రస్తుత అవసరాలకు అనుగుణంగా టీటీడీ కోసం కొత్త అకౌంటింగ్ మాన్యువల్‌ను రూపొందించనున్నట్లు ఐసీఏఐ అధ్యక్షుడు ప్రసన్న కుమార్ డీ. తెలిపారు. టీటీడీ అభ్యర్థన మేరకు ఐసీఏఐకి చెందిన అకౌంటింగ్ రీసెర్చ్ ఫౌండేషన్ ఇప్పటికే ప్రాథమిక అధ్యయనాన్ని ప్రారంభించిందన్నారు. ఈ అధ్యయనాన్ని 100 రోజుల్లో పూర్తి చేసి సమగ్ర నివేదికను టీటీడీకి సమర్పించనున్నట్లు వెల్లడించారు. హుండీ వసూళ్లు, ఇతర ఆదాయాలు, చెల్లింపులు, అకౌంటింగ్ విధానాలు, బ్యాలెన్స్ షీట్ తయారీ తదితర అన్ని ఆర్థిక అంశాలను ఈ అధ్యయనంలో పరిశీలించనున్నట్లు తెలిపారు. ప్రస్తుతం టీటీడీలో ఎంటర్‌ప్రైజ్ రిసోర్స్ ప్లానింగ్ (ఈఆర్‌పీ) ఆధారిత అకౌంటింగ్ వ్యవస్థ అమలులో ఉన్నప్పటికీ, అది పాత విధానంపై ఆధారపడినందున మరింత ఆధునికీకరించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.

ఓటరు నమోదుకు పాస్‌పోర్ట్ చెల్లుబాటు

- ఓటర్ల జాబితా సవరణలో 12 ధ్రువీకరణ పత్రాల్లో స్థానం
- స్పష్టం చేసిన ఎన్నికల సంఘం
- పౌరసత్వానికి ఆధారం కాకపోయినా గుర్తింపు, నివాస ధ్రువీకరణకు చెల్లుబాటేనని వివరణ

న్యూఢిల్లీ: ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) ప్రక్రియలో పాస్‌పోర్ట్ వినియోగంపై నెలకొన్న సందేహాలకు కేంద్ర ఎన్నికల సంఘం తెరదించింది. ఓటర్ల జాబితాలో పేరు నమోదు చేసుకోవడానికి లేదా ఇప్పటికే నమోదైన వివరాలను సవరించుకోవడానికి అనుమతించిన 12 రకాల ధ్రువీకరణ పత్రాల్లో పాస్‌పోర్ట్ కూడా ఒకటేనని ఎన్నికల సంఘం స్పష్టం చేసింది. విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఇటీవల 1967 పాస్‌పోర్ట్ చట్టాన్ని ప్రస్తావిస్తూ, పాస్‌పోర్ట్ అనేది ప్రయాణ పత్రం మాత్రమేనని, అది భారత పౌరసత్వానికి ప్రత్యక్ష ఆధారం కాదని పేర్కొనడంతో సామాజిక మాధ్యమాలు, రాజకీయ వర్గాల్లో చర్చ మొదలైంది. దీంతో పాస్‌పోర్ట్ ఆధారంగా ఓటరు నమోదుకు అవకాశం ఉంటుందా లేదా అనే సందేహాలు వ్యక్తమయ్యాయి. ఈ నేపథ్యంలో ఎన్నికల సంఘం అధికారులు స్పందిస్తూ, ఓటరు నమోదుకు దరఖాస్తుదారు భారతీయ పౌరుడై ఉండటం, చట్టబద్ధమైన వయస్సు కలిగి ఉండటం ప్రాథమిక అర్హతలని తెలిపారు. ఈ వివరాలను పరిశీలించే ప్రక్రియలో గుర్తింపు, నివాస ధ్రువీకరణ కోసం అంగీకరించిన 12 పత్రాల్లో పాస్‌పోర్ట్ కూడా కొనసాగుతుందని స్పష్టం చేశారు. పాస్‌పోర్ట్ ఒక వ్యక్తి గుర్తింపు, చిరునామా నిర్ధారణకు కీలకమైన అధికారిక పత్రంగా పరిగణిస్తామని, ఈ విషయంలో ఎలాంటి మార్పు లేదని ఎన్నికల సంఘం వర్గాలు వెల్లడించాయి. గతంలో బిహార్, అసోం రాష్ట్రాల్లో నిర్వహించిన ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణలతో పాటు దేశవ్యాప్తంగా జరిగిన పునర్విమర్శల్లో కూడా పాస్‌పోర్ట్‌ను చెల్లుబాటు అయ్యే ధ్రువీకరణ పత్రంగానే స్వీకరించినట్లు పేర్కొన్నారు. ఓటరు నమోదు ప్రక్రియలో పాస్‌పోర్ట్‌తో పాటు ఆధార్ కార్డు, పాన్ కార్డు, డ్రైవింగ్ లైసెన్స్ తదితర మరో 11 రకాల పత్రాలను కూడా అధికారులు పరిశీలిస్తారని తెలిపారు. దరఖాస్తుదారు సమర్పించిన పత్రాలను సంబంధిత ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారి పరిశీలించి, నిబంధనల ప్రకారం ఓటరు నమోదుపై తుది నిర్ణయం తీసుకుంటారని వివరించారు. పాస్‌పోర్ట్ ప్రాముఖ్యతను తగ్గించేలా కేంద్ర ప్రభుత్వం గానీ, ఎన్నికల సంఘం గానీ ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని అధికారులు స్పష్టం చేశారు. అందువల్ల పాస్‌పోర్ట్ సమర్పించిన దరఖాస్తుదారుల పత్రాలను నిబంధనల మేరకు పరిగణనలోకి తీసుకుంటారని తాజా వివరణతో స్పష్టత వచ్చింది.

డ్రగ్ ఫ్రీ తెలంగాణలో భాగస్వాములవుదాం

(మొదటిపేజీ తరువాయి)

అవగాహన కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని కోరారు. మాదక ద్రవ్యాల నియంత్రణ కేవలం చట్టాలు, పోలీసుల చర్యలతోనే సాధ్యం కాదని, ప్రజల్లో అవగాహన పెంపొందినప్పుడే ఆశించిన ఫలితాలు వస్తాయని రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. అక్రమ డ్రగ్స్ రవాణా, వినియోగాన్ని అరికట్టేందుకు ప్రతి ఒక్కరూ తమ సామాజిక బాధ్యతగా భావించి అధికారులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. యువతలో సానుకూల దృక్పథం, నైతిక విలువలు పెంపొందించడం ద్వారా డ్రగ్స్ బారిన పడకుండా కాపాడవచ్చని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు. మాదక ద్రవ్యాల వల్ల కలిగే దుష్పరిణామాలపై నిరంతరం ప్రజల్లో చైతన్యం పెంచాల్సిన అవసరం ఉందన్నారు. డ్రగ్స్ మహమ్మారిని నిర్మూలించాలంటే ప్రభుత్వం, పోలీసు యంత్రాంగం, విద్యాసంస్థలు, తల్లిదండ్రులు, యువతతో పాటు సమాజంలోని ప్రతి వర్గం సమిష్టిగా కృషి చేయాల్సిన అవసరం ఉందని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. డ్రగ్ ఫ్రీ తెలంగాణ సాధనే లక్ష్యంగా ప్రతి పౌరుడు బాధ్యతతో ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు.

అజిత్‌రెడ్డి ఔట్!

(మొదటిపేజీ తరువాయి)

రాహుల్ బొజ్జాను నియమించిన ప్రభుత్వం, ఆయనకు బీసీ సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి హోదాలో అదనపు బాధ్యతలను కూడా అప్పగించింది. శైలజా రామయ్యర్ను అటవీ శాఖ ముఖ్య కార్యదర్శిగా నియమించడంతో పాటు దేవాదాయ శాఖ ముఖ్య కార్యదర్శి అదనపు బాధ్యతలను కూడా అప్పగించింది. చేనేత, హస్తకళల శాఖ ప్రత్యేక కార్యదర్శి సవ్యసాచి ఘోష్‌కు అదే శాఖలో అదనపు బాధ్యతలు కేటాయించగా, ఆ శాఖ జాయింట్ సెక్రటరీగా కాత్యాయనీ దేవిని నియమించారు. గనుల శాఖ ముఖ్య కార్యదర్శిగా రఘునందన్‌రావుకు అదనపు బాధ్యతలు అప్పగించారు. ఇక హెచ్‌ఎండీఏ జాయింట్ కమిషనర్‌గా కె. చంద్రకళ, తెలంగాణ రెడ్‌కో చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్‌గా ముషారఫ్ అలీ, ఆర్‌అండ్‌బీ ప్రత్యేక కార్యదర్శిగా గంగాధర్ నియమితులయ్యారు. గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కొత్త కమిషనర్‌గా టి. వెంకన్నను ప్రభుత్వం నియమించగా, రాష్ట్ర పర్యాటక రంగ అభివృద్ధికి కీలకమైన టూరిజం డైరెక్టర్ పదవిని కె. విద్యాసాగర్‌కు అప్పగించింది.

మాజీ సీఎస్‌కూ పదవి

మరో కీలక నిర్ణయంలో భాగంగా, ఈ నెల 30న పదవీ విరమణ చేయనున్న సీనియర్ ఐఏఎస్ అధికారి కె. రామకృష్ణారావును సీఎంకి సలహాదారు (అడ్వైజర్), ఎక్స్‌ఆఫిషియో స్పెషల్ చీఫ్ సెక్రటరీగా నియమించింది. ఈ మేరకు ప్రభుత్వం జీఓ ఆర్టీ నెం. 912 జారీ చేసింది. పరిపాలనలో ఆయనకున్న విశేష అను భవాన్ని రాష్ట్ర ప్రయోజనాల కోసం వినియోగించుకోవాలనే ఉద్దేశంతో ఈ నియామకం చేపట్టినట్లు ఉత్తర్వుల్లో పేర్కొంది. ఈ పదవికి సంబంధించిన నిబంధనలు, సేవా షరతులను ప్రత్యేక ఉత్తర్వుల ద్వారా వెల్లడించనున్నట్లు ప్రభుత్వం స్పష్టం చేసింది.

శిథిలాల కిందే వందలాది ప్రాణాలు!

(మొదటిపేజీ తరువాయి)

సురక్షితంగా బయటకు తీసుకురావడమే ప్రభుత్వ తొలి ప్రాధాన్యమని ఆమె స్పష్టం చేశారు. భూకంపాల ధాటికి ఉత్తర వెనిజులాలో అనేక బహుళ అంతస్తుల భవనాలు కుప్పకూలగా, రహదారులు భారీ పగుళ్లతో దెబ్బతిన్నాయి. తప్పిపోయిన కుటుంబ సభ్యుల కోసం ప్రజలు శిథిలాలను స్వయంగా తొలగిస్తూ గాలిస్తున్నారు. మరికొందరు అదృశ్యమైన వారి ఫొటోలు, వివరాలతో పోస్టర్లు ప్రదర్శిస్తూ ఆచూకీ కోసం ప్రయత్నిస్తున్నారు. టెలిఫోన్ సేవలకు అంతరాయం ఏర్పడడంతో విదేశాల్లో నివసిస్తున్న వెనిజులా పౌరులు తమ కుటుంబ సభ్యుల పరిస్థితిపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రాజధాని కారకాస్‌లో వందలాది కుటుంబాలు ఇళ్లలోకి వెళ్లేందుకు భయపడి పార్కులు, ఖాళీ ప్రదేశాలు, పార్కింగ్ స్థలాల్లోనే తలదాచుకుంటున్నాయి. శిథిలాల కింద చిక్కుకున్న తన ఎనిమిదేళ్ల కుమారుడి కోసం ఎదురుచూస్తున్న దయానా డెల్గాడో అనే మహిళ, ప్రభుత్వం ప్రకటించిన భారీ యంత్రాలు ఇంకా ఘటనాస్థలాలకు చేరలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారుల కంటే స్థానికులే ఎక్కువగా సహాయక చర్యల్లో పాల్గొంటున్నారని ఆమె తెలిపారు.

సజీవంగా బయటకు

విషాదం మధ్య కొన్ని ఆశాకిరణాలు కూడా కనిపిస్తున్నాయి. కూలిపోయిన భవనాల శిథిలాల నుంచి చిన్నారులు, మహిళలను సజీవంగా రక్షిస్తున్న దృశ్యాలు బాధితుల్లో ధైర్యాన్ని నింపుతున్నాయి. లాగ్వైరాలో కుప్పకూలిన పదంతస్తుల భవనం శిథిలాల నుంచి ఓ బాలికను ప్రాణాలతో బయటకు తీయడం సహాయక బృందాలకు ఊరటనిచ్చింది. భూకంపాల ప్రభావంతో దేశవ్యాప్తంగా సుమారు 67.6 లక్షల మంది ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశం ఉందని అంతర్జాతీయ వలసల సంస్థ (ఐఓఎం) అంచనా వేసింది. రాజధాని కారకాస్‌లోనే దాదాపు 20 లక్షల మంది ప్రభావితమయ్యే పరిస్థితి నెలకొంది. ఆస్పత్రులు దెబ్బతినడంతో వైద్య సేవలపై తీవ్ర ఒత్తిడి ఏర్పడింది. ఇదిలా ఉండగా, సహాయక చర్యలకు ప్రపంచ దేశాలు అండగా నిలుస్తున్నాయి. ఐక్యరాజ్యసమితి సమన్వయంతో స్పెయిన్, జర్మనీ, స్విట్జర్లాండ్, చిలీ, మెక్సికో, టర్కీ, చైనా, ఎల్ సాల్వడార్, డొమినికన్ రిపబ్లిక్ తదితర దేశాల నుంచి ప్రత్యేక శోధన, రక్షణ బృందాలు వెనిజులాకు చేరుకుంటున్నాయి. శిక్షణ పొందిన శునకాలు, భూగర్భ స్కానింగ్ పరికరాల సాయంతో శిథిలాల కింద చిక్కుకున్న వారి కోసం విస్తృతంగా గాలింపు కొనసాగుతోంది. అమెరికా సహా పలు దేశాలు అత్యవసర ఆర్థిక, సాంకేతిక సహాయాన్ని ప్రకటించాయి.

మూసీ రూపురేఖలు మారుద్దాం

(మొదటిపేజీ తరువాయి)

సూచించారు. ఈ కేంద్రంలో ప్రాజెక్టు పరిధిలో చేపట్టనున్న అభివృద్ధి కార్యక్రమాలను డిజిటల్ సాంకేతికతతో ప్రదర్శించడంతో పాటు, ప్రజల సూచనలు, అభిప్రాయాలు స్వీకరించే విధంగా ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. సమీక్ష సమావేశంలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఎంపీ వేమ్ నరేందర్‌రెడ్డి, ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్, మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్ ప్రాజెక్టు ఎండీ నర్సింహారెడ్డి, ఎంఆర్‌సీఎల్ జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ గౌతమి, హెచ్‌ఎండీఏ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్, సీఎంఓ కార్యదర్శి మాణిక్‌రాజ్‌తో పాటు పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

ఆరెంజ్ అలర్ట్

(మొదటిపేజీ తరువాయి)

సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేశారు. అదే విధంగా హైదరాబాద్, ఆదిలాబాద్, కుమురం భీం ఆసిఫాబాద్, జగిత్యాల, కరీంనగర్, వరంగల్, హనుమకొండ, జనగామ, సిద్ధిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, మేడ్చల్– మల్కాజిగిరి, మహబూబ్‌నగర్ జిల్లాలకు ఎల్లో అలర్ట్ ప్రకటించారు. భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, లోతట్టు ప్రాంతాల ప్రజలు అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని, ఉరుములు, మెరుపులు సంభవించే సమయంలో చెట్ల కింద, బహిరంగ ప్రదేశాల్లో నిలవకుండా అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ సూచించింది.

కొత్త సీఎస్‌గా సంజయ్ జాజు

(మొదటిపేజీ తరువాయి)

సేవా చరిత్ర, పరిపాలనా సామర్థ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి సంజయ్ జాజుపై విశ్వాసం వ్యక్తం చేసినట్లు అధికార వర్గాలు పేర్కొంటున్నాయి. కొత్త సీఎస్‌గా బాధ్యతలు చేపట్టిన అనంతరం రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్ఠాత్మక పథకాల అమలు, ఆర్థిక వనరుల సమీకరణ, పారిశ్రామికాభివృద్ధి, పరిపాలనా సంస్కరణలు, కేంద్రంతో సమన్వయం, రాష్ట్ర విభజనకు సంబంధించిన పెండింగ్ అంశాల పరిష్కారం వంటి కీలక బాధ్యతలు సంజయ్ జాజు ముందున్న ప్రధాన సవాళ్లుగా భావిస్తున్నారు. పరిపాలనలో ఆయన అనుభవం తెలంగాణ ప్రభుత్వానికి మరింత బలాన్ని చేకూరుస్తుందనే అభిప్రాయం అధికార వర్గాల్లో వ్యక్తమవుతోంది.

డిజిటల్ పన్ను విధిస్తే 100% సుంకం

- అమెరికా టెక్ కంపెనీలపై పన్ను వేస్తే కఠిన ప్రతిస్పందన తప్పదు
- యూరోపియన్ దేశాలనే లక్ష్యంగా సోషల్ మీడియా వేదికగా ట్రంప్ వ్యాఖ్యలు

వాషింగ్టన్: అమెరికా కంపెనీల డిజిటల్ సేవలపై పన్ను విధించే దేశాలపై కఠిన వాణిజ్య చర్యలు తీసుకుంటామని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హెచ్చరించారు. అమెరికా సంస్థలపై డిజిటల్ సేవల పన్ను అమలు చేసే ఏ దేశంపైనైనా ఆ దేశం నుంచి అమెరికాకు వచ్చే అన్ని వస్తువులపై 100 శాతం దిగుమతి సుంకం (టారిఫ్) విధిస్తామని స్పష్టం చేశారు. సామాజిక మాధ్యమం ద్వారా స్పందించిన ట్రంప్.. అమెరికా కంపెనీలపై డిజిటల్ సేవల పన్ను విధించే నిర్ణయం తీసుకునే ఏ దేశమైనా వెంటనే భారీ సుంకాన్ని ఎదుర్కోవాల్సి ఉంటుందని పేర్కొన్నారు. ముఖ్యంగా అమెరికా టెక్నాలజీ సంస్థలపై డిజిటల్ పన్ను అమలుకు సిద్ధమవుతున్న యూరోపియన్ దేశాలను ఆయన ప్రత్యేకంగా ప్రస్తావించారు. ఇప్పటికే కుదిరిన వాణిజ్య ఒప్పందాల కంటే ఈ కొత్త సుంక విధానానికే ప్రాధాన్యం ఉంటుందని ట్రంప్ స్పష్టం చేశారు. డిజిటల్ సేవల పన్ను అమలు చేసే ఏ దేశంపైనా ఈ నిర్ణయం వర్తిస్తుందని పేర్కొన్నప్పటికీ, తన వ్యాఖ్యల్లో ప్రధానంగా యూరప్ దేశాలపైనే దృష్టి సారించారు. ట్రంప్ తాజా హెచ్చరికతో అమెరికా–యూరప్ మధ్య వాణిజ్య సంబంధాలు మరోసారి ఉద్రిక్తంగా మారే అవకాశం ఉందని అంతర్జాతీయ వాణిజ్య వర్గాలు అభిప్రాయపడుతున్నాయి. అమెరికా డిజిటల్ దిగ్గజాలపై పన్ను విధించే అంశంపై ఇరుపక్షాల మధ్య ఇప్పటికే భిన్నాభిప్రాయాలు ఉన్న నేపథ్యంలో ఈ ప్రకటనకు ప్రాధాన్యం ఏర్పడింది.

మూర్ఖపు ఉల్లంఘన!

- హర్మూజ్‌లో సరుకు నౌకపై డ్రోన్ దాడి
- ఇరాన్ కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘించింది



హర్మూజ్ జలసంధిలో సరుకు రవాణా నౌకపై జరిగిన డ్రోన్ దాడికి ఇరాన్‌నే బాధ్యురాలిగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆరోపించారు. ఈ ఘటనను అమెరికాతో కుదిరిన కాల్పుల విరమణ ఒప్పందానికి సంబంధించిన మూర్ఖపు ఉల్లంఘనగా ఆయన అభివర్ణించారు. సామాజిక మాధ్యమం వేదికగా స్పందించిన ట్రంప్.. ఒక డ్రోన్ సరుకు నౌక ఎగువ డెక్‌ను ఢీకొట్టడంతో కొంత నష్టం జరిగినప్పటికీ, నౌక తన ప్రయాణాన్ని కొనసాగించిందని తెలిపారు. అలాగే మరో మూడు డ్రోన్లను అమెరికా బలగాలు విజయవంతంగా కూల్చివేశాయని వెల్లడించారు. అయితే దాడికి గురైన నౌక పేరు, ఘటన జరిగిన కచ్చితమైన సమయాన్ని ట్రంప్ వెల్లడించలేదు. ఇదిలా ఉండగా, గురువారం ఒమాన్ తీరానికి సమీపంలో ఓ వాణిజ్య నౌక ప్రక్షేపక దాడికి గురైనట్లు బ్రిటిష్ సైన్యం ప్రకటించిన విషయం తెలిసిందే. అమెరికా–ఇరాన్ మధ్య యుద్ధానికి శాశ్వత ముగింపు పలికే దిశగా చర్చలు కొనసాగుతున్న సున్నితమైన సమయంలో ఈ తాజా ఘటన చోటుచేసుకోవడం ఉద్రిక్తతలను మరింత పెంచే అవకాశముందని విశ్లేషకులు భావిస్తున్నారు.

మతం మారినంత మాత్రాన
రిజర్వేషన్లు వర్తించవు

- ప్రభుత్వ ఉత్తర్వులు రాజ్యాంగ విరుద్ధమైనవి
- సంచలన తీర్పు వెల్లడించిన మద్రాస్ హైకోర్టు

మద్రాస్ : మతం మార్పిడులు, రిజర్వేషన్ల ప్రయోజనాలపై మద్రాస్ హైకోర్టు సంచలన తీర్పును వెలువరించింది. ఇతర వెనుకబడిన వర్గాల నుండి ఇస్లాం మతంలోకి మారిన వారికి “వెనుకబడిన తరగతి ముస్లిం” టగిరీ కింద రిజర్వేషన్ ప్రయోజనాలను కల్పిస్తూ తమిళనాడు ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వును హైకోర్టు రాజ్యాంగ విరుద్ధమని పేర్కొంటూ పూర్తిగా కొట్టివేసింది. 2024 మార్చి 9న తమిళనాడు ప్రభుత్వం ఒక ప్రత్యేక ఉత్తర్వును జారీ చేసింది. దీని ప్రకారం... వెనుకబడిన తరగతి), అత్యంత వెనుకబడిన తరగతి, డినోటిఫైడ్ కమ్యూనిటీస్), షెడ్యూల్డ్ కులాలకు చెందిన వ్యక్తులు ఇస్లాం మతంలోకి మారినప్పటికీ, వారు ‘బీసీ ముస్లిం’ టగిరీ కింద రిజర్వేషన్ ప్రయోజనాలను పొందడం కొనసాగించవచ్చని పేర్కొంది. అంతేకాకుండా, ప్రభుత్వం నోటిఫై చేసిన ఏడు ప్రత్యేక బీసీ ముస్లిం వర్గాలలో ఒకదానికి చెందిన సభ్యులుగా వారిని గుర్తిస్తూ కమ్యూనిటీ సర్టిఫికెట్లు జారీ చేయడానికి డా ఈ ఉత్తర్వు అనుమతించింది. తమిళనాడు ప్రభుత్వ భావన చట్టపరంగా మరియు భావనాత్మకంగా పూర్తిగా తప్పని మద్రాస్ హైకోర్టు ధర్మాసనం స్పష్టం చేసింది. “ఇస్లాం మతంలోకి మారిన వ్యక్తి వెనుకబడిన తరగతి ముస్లిం హోదాను పొందలేరని మేము నిర్ధారిస్తున్నాము. మతం మారిన వ్యక్తి వలం ఒక ముస్లిం మాత్రమే అవుతాడు, అంతే తప్ప ప్రత్యేక వర్గానికి చెందదు” అని కోర్టు స్పష్టం చేసింది. రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన ఏడు ప్రత్యేక వెనుకబడిన ముస్లిం వర్గాలలో అన్సార్, దక్కనీ ముస్లింలు, దుబేకుల, లబ్బాయి, మాపిళ్ళ, షేక్, సయ్యద్ ఎవరైనా కొత్తగా మతం మారిన వారిని సభ్యునిగా పరిగణించడం సాధ్యం కాదని, అందువల్ల వారు ఆ వర్గం కింద రిజర్వేషన్లు పొందడానికి అర్హులు కారని కోర్టు తేల్చి చెప్పింది. జూలై 2008లో జారీ చేసిన ఒక ప్రభుత్వ ఉత్తర్వు ద్వారా తమిళనాడులోని పైన పేర్కొన్న ఏడు ముస్లిం వర్గాలను ప్రత్యేక కేటగిరీలో చేర్చారు. అయితే, ఇతర సామాజిక వర్గాల నుండి ఇస్లాంలోకి మారిన వారికి డా ఈ సర్టిఫికెట్లు ఇవ్వాలనే 2024 నాటి ప్రభుత్వ నిర్ణయం చెల్లదని హైకోర్టు స్పష్టం చేయడంతో తమిళనాడు ప్రభుత్వానికి దౌత్యపరంగా పెద్ద ఎదురుదెబ్బ తగిలింది.

జీడబ్ల్యూఎంసీ నూతన కమిషనర్‌గా వెంకన్న

- నాలుగు నెలల తర్వాత గ్రేటర్ వరంగల్‌కు రెగ్యులర్ కమిషనర్ నియామకం
- హెచ్ఎండీఏ నుంచి జీడబ్ల్యూఎంసీకి బదిలీ
- అభివృద్ధి పనులు వేగం పుంజుకుంటాయా? అన్న ఆసక్తి

GREATER WARANGAL MUNICIPAL CORPORATION

ప్రజానావ, వరంగల్ : గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ (జీడబ్ల్యూఎంసీ) నూతన కమిషనర్‌గా టీ. వెంకన్న నియమితులయ్యారు. ఇప్పటివరకు హెచ్ఎండీఏ కోర్ అర్బన్ రీజియన్, మెట్రో రైల్ విభాగంలో జాయింట్ మెట్రోపాలిటన్ కమిషనర్‌గా విధులు నిర్వహిస్తున్న ఆయనను జీడబ్ల్యూఎంసీ కమిషనర్‌గా నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. టీ. వెంకన్న నాన్–ఐఏఎస్ అధికారి అని సమాచారం. దాదాపు నాలుగు నెలలుగా జీడబ్ల్యూఎంసీకి రెగ్యులర్ కమిషనర్ లేకపోవడం గమనార్హం. గతేడాది జూన్ నుంచి కమిషనర్‌గా పనిచేసిన చాహత్ బాజ్‌పాయ్‌ను ఈ ఏడాది ఫిబ్రవరి 26న ప్రభుత్వం హనుమకొండ కలెక్టర్‌గా నియమించింది. అనంతరం జీడబ్ల్యూఎంసీ కమిషనర్ అదనపు బాధ్యతలను కూడా ఆమెకే అప్పగించారు. తర్వాత ఈ ఏడాది మే 6న జీడబ్ల్యూఎంసీ పాలకమండలి గడువు ముగియడంతో ప్రత్యేకాధికారిగా కూడా చాహత్ బాజ్‌పాయ్‌ను నియమించారు. తాజాగా ఆమెను కమిషనర్ ఎఫ్ఏసీ బాధ్యతల నుంచి ప్రభుత్వం రిలీవ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. కొత్త కమిషనర్ వెంకన్న ఒకటి, రెండు రోజుల్లో బాధ్యతలు స్వీకరించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

పట్టు వచ్చేలోపే బదిలీలు

గతేడాది జూన్ 12న జీడబ్ల్యూఎంసీ కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన చాహత్ బాజ్‌పాయ్ ఏడాదిలోపే బదిలీ అయ్యారు. సాధారణంగా గ్రేటర్ వరంగల్ వంటి పెద్ద నగర పాలనపై పూర్తి అవగాహన, పట్టు సాధించేందుకు కొంత సమయం అవసరం అవుతుంది. అయితే ఇటీవల కమిషనర్లు పట్టు సాధించేలోపే బదిలీలు అవుతుండటం నగరాభివృద్ధిపై ప్రభావం చూపుతోందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఇటీవల నియమితులైన ఇద్దరు, ముగ్గురు కమిషనర్లు కూడా ఏడాదిన్నరలోపే బదిలీ కావడం గమనార్హం.

పాలన గాడిలో పడుతుందా?

కొన్ని నెలలుగా రెగ్యులర్ కమిషనర్ లేకపోవడంతో అభివృద్ధి పనులు, శానిటేషన్, టౌన్ ప్లానింగ్ కార్యకలాపాలు నత్తనడకన సాగుతున్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. పాలకమండలి గడువు కూడా ముగియడంతో డివిజన్లలో స్థానిక సమస్యలు పెరిగాయని నగరవాసులు చెబుతున్నారు. జీడబ్ల్యూఎంసీ ప్రజావాణికి కూడా అనేక విజ్ఞప్తులు వస్తున్నాయని, పలు అభివృద్ధి పనులకు సంబంధించిన ఫైళ్లు ముందుకు కదలడం లేదనే ఆరోపణలు ఉన్నాయి. నాన్–ఐఏఎస్ అధికారిని కమిషనర్‌గా నియమించడంపై రాజకీయ వర్గాల్లో చర్చ సాగుతోంది. గతేడాది ఐఏఎస్ స్థాయి అధికారి కమిషనర్‌గా ఉన్న సమయంలో వరంగల్ నగరం వరదల బారిన పడింది. ఆ సమయంలో అధికారులు తీసుకున్న పలు నిర్ణయాలు ఇప్పటికీ అమలుకు నోచుకోలేదనే విమర్శలు ఉన్నాయి. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ పనులు కూడా ఆశించిన స్థాయిలో పురోగతి సాధించలేదని విమర్శలు వ్యక్తమవుతున్నాయి. అభివృద్ధి పనులకు సంబంధించిన అంచనాల రూపకల్పనలో అధికారులు అలసత్వం ప్రదర్శిస్తున్నారని ఇటీవల జరిగిన దిశా సమావేశంలో ప్రజాప్రతినిధులు కూడా ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో కొత్త కమిషనర్ రాజకీయ ఒత్తిళ్లకు లోనవుతారా? లేక అభివృద్ధి పనులకు వేగం పెంచుతారా? అనే అంశాలపై నగరవాసులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

‘కుడా’ ప్లాట్ల వేలంపై కొత్త కమిషనర్ దృష్టి?

జీడబ్ల్యూఎంసీ కమిషనర్‌గా బాధ్యతలు నిర్వహించే అధికారే కాకతీయ పట్టణాభివృద్ధి సంస్థ (కుడా) వైస్ చైర్మన్‌గా కూడా వ్యవహరిస్తారు. ఈ నేపథ్యంలో వెంకన్న ‘కుడా’ వైస్ చైర్మన్ బాధ్యతలు కూడా చేపట్టే అవకాశం ఉంది. ఇటీవల హనుమకొండ బాలసముద్రంలో ‘కుడా’ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్లాట్ల వేలంపై బీఆర్ఎస్ నాయకులు ఆరోపణలు చేశారు. కొందరు సిండికేట్‌గా ఏర్పడి ప్రభుత్వానికి ఆదాయ నష్టం కలిగించారని విమర్శించారు. ఆ వేలాన్ని రద్దు చేసి తిరిగి కొత్తగా నిర్వహించాలని డిమాండ్లు వస్తున్నాయి. ఈ పరిస్థితుల్లో ‘కుడా’పై వస్తున్న ఆరోపణలపై నూతన కమిషనర్ ఎలా స్పందిస్తారన్నది ఆసక్తికరంగా మారింది.

మరో నాలుగు చెరువుల పునరుద్ధరణ

- 107 కోట్లతో చేపట్టిన హైడ్రా

ప్రజానావ, హైదరాబాద్ : నగరంలో వరదల కట్టడి, భూగర్భ జలాల పెంపే లక్ష్యంగా హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అసెట్ ప్రొటెక్షన్ ఏజెన్సీచెరువుల పునరుద్ధరణకు శ్రీకారం చుట్టింది. ఇందులో భాగంగా రూ. 107 కోట్ల భారీ వ్యయంతో మరో నాలుగు ప్రముఖ చెరువుల అభివృద్ధి పనులను హైడ్రా కమిషనర్ ఏ.వి. రంగనాథ్ అధికారికంగా ప్రారంభించారు. ఇబ్రహీంపట్నంలోని పెద్ద చెరువు, కాముని చెరువుల వద్ద ఆయన స్వయంగా భూమి పూజ చేసి పనులను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. హైడ్రా చేపట్టిన ఈ పునరుద్ధరణ జాబితాలో ఇబ్రహీం పెద్ద చెరువు, భగీరథమ్మ చెరువు, కాముని చెరువు, కాప్రా చెరువులు ఉన్నాయి. మొత్తం 311 ఎకరాల భారీ విస్తీర్ణంలో ఉన్న ఈ నాలుగు చెరువులను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దేలా పక్కా ప్రణాళికను సిద్ధం చేశారు. వీటిని వలం జలాశయాలుగానే కాకుండా, స్థానికులకు ఆహ్లాదాన్ని పంచే అద్భుతమైన పర్యాటక ంద్రాలుగా మార్చనున్నారు. ఇందులో భాగంగా చెరువుల చుట్టూ వాకింగ్ ట్రాక్‌లు, ఓపెన్ జిమ్‌లు, పిల్లల కోసం ప్రత్యేక ప్లే ఏరియాలను ఏర్పాటు చేయనున్నారు. వీటితో పాటు పెద్ద చెరువుల్లో పర్యాటక శాఖ సహకారంతో త్వరలోనే బోటింగ్ వ్యవస్థను కూడా అందుబాటులోకి తెచ్చేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తోంది.

పాఠశాలలు, పిల్లలపై దాడులు ఉపేక్షించం

- దాడులు చేసేవారిని వదిలిపెట్టొద్దు
- ఐరాసలో గళమెత్తిన భారత ప్రతినిధులు

న్యూఢిల్లీ, : ప్రపంచవ్యాప్తంగా యుద్ధ ప్రాంతాల్లో నలిగిపోతున్న పిల్లలపై భారత్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. సరిహద్దుల్లో యుద్ధాలు, అంతర్గత ఘర్షణల సమయంలో పాఠశాలలు, పిల్లలను లక్ష్యంగా చేసుకుని దాడులు చేసేవారిని వదిలిపెట్టొద్దని, చట్టం ముందు నిలబెట్టాలని భారత్ పేర్కొంది. ఐక్యరాజ్య సమితి భద్రతా మండలి వేదికగా భారత్ ఈ మేరకు స్పష్టం చేసింది. వలం పిల్లలకు రక్షణ కల్పించడం మాత్రమే సరిపోదని, వారిపై అఘాయిత్యాలకు ఒడిగట్టే వారిని చట్టం ముందు నిలబెట్టి కఠినంగా శిక్షించినప్పుడే ఆ రక్షణకు పూర్తి అర్థం చేరుతుందని నొక్కి చెప్పింది. ఐరాసలో భారత శాశ్వత ప్రతినిధి పర్వతనేని హరీశ్ భద్రతా మండలిలో జరిగిన “సంఘర్షణల ప్రభావితమైన పిల్లల విద్యా సంరక్షణ – నిబంధనల అమలు” అనే అంశంపై జరిగిన చర్చలో పాల్గొని ఆయన మాట్లాడారు. యుద్ధాలు, అంతర్గత కలహాల వల్ల తీవ్రంగా నష్టపోయేది భవిష్యత్తు తరమైన పిల్లలేనని భారత్ ఆవేదన వ్యక్తం చేసింది. భీకర ఘర్షణల సమయంలో డా విద్య అనేది పిల్లల ప్రాథమిక హక్కుగా కొనసాగాలని, దీన్ని ఏ శక్తీ హరించలేదని పర్వతనేని హరీశ్ స్పష్టం చేశారు. సమాజంలో శాశ్వత శాంతిని స్థాపించడంలో విద్య అత్యంత కీలకమైన పాత్ర పోషిస్తుందని, సాయుధ పోరాటాల్లో పిల్లల ప్రాణాలను కాపాడటానికి, వారి విద్యా హక్కును రక్షించడానికి భారతదేశం ఎల్లప్పుడూ అగ్రభాగాన నిలుస్తుందని ఆయన పునరుద్ఘాటించారు. పాఠశాలలపై బాంబుల వర్షం కురిపిస్తూ, బాల్యాన్ని చిదిమేస్తున్న శక్తుల పట్ల అంతర్జాతీయ సమాజం కఠినంగా వ్యవహరించకపోతే మానవాళి ముప్పుని హెచ్చరించారు. ప్రపంచవ్యాప్తంగా పిల్లలపై జరుగుతున్న అఘాయిత్యాలు, హక్కుల ఉల్లంఘనలు చరిత్రలో ఎన్నడూ లేని విధంగా అత్యంత భయంకరమైన స్థాయికి చేరుకున్నాయని భారత్ గుర్తుచేసింది. ఈ మేరకు ఇటీవల ఐక్యరాజ్యసమితి సెక్రటరీ జనరల్ సమర్పించిన నివేదికలోని గణాంకాలను ప్రస్తావించింది. ఈ నివేదికలోని గణాంకాలు అంతర్జాతీయ సమాజపు సామూహిక వైఫల్యానికి అద్దం పడుతున్నాయని విచారం వ్యక్తం చేసింది. వలం ఒక సంవత్సర కాలంలోనే పిల్లలపై ఏకంగా 38,558 తీవ్రమైన మానవ హక్కుల ఉల్లంఘనలు జరిగాయని ఐరాస నివేదిక చెబుతోంది. వీటివల్ల ప్రపంచవ్యాప్తంగా 24,174 మంది పిల్లలు ప్రత్యక్షంగా నష్టపోయారు. ఇందులో 15,493 మంది బాలురు, 7,990 మంది బాలికలు ఉండగా, మిగిలిన వారి వివరాలు లభ్యం కాలేదు. ఐక్యరాజ్యసమితి ఈ రికార్డులను సేకరించడం ప్రారంభించిన తర్వాత, ఇంత భారీ సంఖ్యలో పిల్లలు హింసకు గురికావడం ఇదే మొదటిసారి. యుద్ధాలు, అంతర్గత కలహాలు జరిగే ప్రాంతాల్లో పిల్లలపై ఒకటి కంటే ఎక్కువసార్లు జరుగుతున్న దాడుల సంఖ్య డా ఏటా పెరిగిపోతోందని నివేదిక చెబుతోంది. యుద్ధ నిబంధనలను, అంతర్జాతీయ మానవతా చట్టాలను ఆయా పక్షాలు తుంగలో తొక్కుతున్నాయని భారత్ ఆందోళన వ్యక్తం చేసింది. అన్నింటికంటే దారుణమైన విషయం ఏమిటంటే, కేవలం ఒక్క ఏడాదిలోనే పాఠశాలలు, విద్యాసంస్థలపై జరిగిన దాడుల సంఖ్య 44 శాతం పెరిగాయి. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా దాదాపు 47.3 కోట్ల మంది పిల్లలు అంటే ప్రపంచంలోని ప్రతి ఆరుగురిలో ఒకరు యుద్ధ వాతావరణంలో బతుకుతున్నారు లేదా ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని వలసపోతున్నారని ఐరాస నివేదిక చెప్పింది. వీరిలో 8.5 కోట్ల మందికి పైగా పిల్లలకు అసలు చదువుకునే భాగ్యమే లేకుండా పోయిందని ఆందోళన వ్యక్తం చేసింది. ఇది పిల్లల భవిష్యత్తును మాత్రమే కాదని, ఆయా దేశాల భవితవ్యాన్ని డా నాశనం చేస్తోందని భారత్ ఆవేదన వ్యక్తం చేసింది. దురదృష్టవశాత్తూ కొన్ని ప్రాంతాల్లో ప్రభుత్వ బలగాలే బాధ్యతారహితంగా ఆసుపత్రులు, పాఠశాలలపై దాడులకు కారణమవుతున్నాయని ఐరాస నివేదిక స్పష్టం చేసింది. ఈ సంక్షోభ పరిస్థితుల్లో పిల్లల రక్షణ కోసం భారత్ కొన్ని పరిష్కార మార్గాలను సూచించింది. ప్రతి దేశంలోనూ పిల్లల విద్యా హక్కును కాపాడటంలో ఆయా ప్రభుత్వాలదే ప్రాథమిక బాధ్యత అని ఐరాస వేదికపై భారత్ స్పష్టం చేసింది. ఈ విషయంలో భారత్ సాధించిన ప్రగతిని హరీశ్ పర్వతనేని వివరించారు. భారతదేశంలో 14 సంవత్సరాల లోపు పిల్లలందరికీ ఉచిత, నిర్బంధ విద్యను అందించేలా ‘విద్యా హక్కు’ను రాజ్యాంగబద్ధమైన ప్రాథమిక హక్కుగా మార్చినట్లు తెలిపారు. మారుమూల ప్రాంతాలకు, పేద పిల్లలకు కూడా నాణ్యమైన విద్యను చేర్చడానికి భారత్ సాంకేతికతను అందిపుచ్చుకుందని, ఇందులో భాగంగానే దేశంలో ‘దీక్ష’ అనే జాతీయ డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌ను విజయవంతంగా నడుపుతోందని చెప్పారు. కోవిడ్ మహమ్మారి సమయంలో పాఠశాలలు వతపడినప్పుడు ఈ డిజిటల్ విద్య ఎలాగైతే కోట్ల మంది పిల్లల చదువులను కాపాడిందో, అదేవిధంగా యుద్ధాలు, ఘర్షణల వల్ల దెబ్బతిన్న ప్రాంతాల్లోని పిల్లలకు విద్యను అందించడానికి డిజిటల్ లెర్నింగ్ ఒక అద్భుతమైన వంతెనలా ఉపయోగపడుతుందని భారత్ ప్రపంచానికి దిశానిర్దేశం చేసింది. భారతదేశం వలం తన దేశ సరిహద్దుల పరిమితం కాకుండా, పొరుగు దేశాలలోని శరణార్థులు, అంతర్గతంగా నిరాశ్రయులైన కుటుంబాల పిల్లల చదువుల కోసం నిరంతరం పాటుపడుతోందని హరీశ్ స్పష్టం చేశారు. యుద్ధం వల్ల సర్వస్వం కోల్పోయిన పొరుగు దేశాల్లో విద్యా మౌలిక వసతులను నిర్మించడం, పాఠశాలలను పునర్నిర్మించడం, యువతకు ఉపాధి కల్పించే వత్తి విద్యా కేంద్రాలను ఏర్పాటు చేయడంలో భారత్ ఎల్లప్పుడూ ముందు వరుసలో ఉంటూ తన బాధ్యతను చాటుకుంటోందని భద్రతా మండలి వేదికగా భారత్ ప్రకటించింది.

సీఆర్ పాటిల్‌తో సీఎం ఏం మాట్లాడారో ప్రజలకు చెప్పాలి

- బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు

ప్రజానావ, హైదరాబాద్ : బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ంద్ర మంత్రి సీఆర్ పాటిల్ ప్రస్తావించిన ప్రాజెక్టులపై స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. శుక్రవారం పార్టీ రాష్ట్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ, తుంగభద్ర అంశంపై ప్రభుత్వం పూర్తి వివరాలు వెల్లడించాలని అన్నారు. తెలంగాణకు ఆ రెండు ప్రాజెక్టుల నుంచి 15.9 టీఎంసీల నీటి వాటా రావాల్సి ఉండగా, వలం 5 టీఎంసీలే చూపిస్తున్నారని ఆరోపించారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వాలు రాష్ట్ర ప్రజలను మోసం చేశాయని విమర్శించారు. సీఆర్ తెలంగాణకు రావాల్సిన వాటా కంటే తక్కువకు అంగీకరించారని పేర్కొన్నారు. అలాగే ఎస్ఐఆర్‌పై ఓవైసీ చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ, భాజపా ఐడీ కార్డు మాత్రమే కాదు, పాస్‌పోర్ట్ వంటి గుర్తింపు పత్రాల చెల్లుబాటుపై ఆయన చేసిన వ్యాఖ్యలను తప్పుబట్టారు.

వేల మంది సైన్యానికి ఇమామ్ ఎదురు నిలిచారు

- భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ
- ఇమామ్ త్యాగాన్ని స్మరించుకున్న ప్రధాని

న్యూఢిల్లీ, : మొహర్రం పవిత్ర మాసం సందర్భంగా.. సత్యం, ధర్మం కోసం హజ్రత్ ఇమామ్ హుస్సేన్ చేసిన అత్యున్నత త్యాగాన్ని భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్మరించుకున్నారు. ఈ మేరకు ఆయన తన అధికారిక సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ (గతంలో ట్విట్టర్) ద్వారా ఒక సందేశాన్ని పంచుకున్నారు. “హజ్రత్ ఇమామ్ హుస్సేన్ చేసిన త్యాగం... సత్యం, న్యాయం కోసం స్థిరంగా పోరాడేలా ఎంతో మందికి స్ఫూర్తినిస్తూనే ఉంటుంది. ఇది అచంచలమైన ధైర్యం, విశ్వాసానికి సజీవ ప్రతీకగా నిలుస్తుంది” అని ప్రధాని మోదీ తెలిపారు. స్లాం మత ప్రవక్త అయిన మహమ్మద్ ప్రవక్త మనవడే (తురు ఫాతిమా, అల్లుడు అలీల కుమారుడు) హజ్రత్ ఇమామ్ హుస్సేన్. ఇస్లామిక్ క్యాలెండర్ ప్రకారం మొదటి నెల అయిన మొహర్రంలో 10వ రోజును ‘ఆషూరా’ (అని పిలుస్తారు. ఈ రోజున షియా ముస్లింలు ఇమామ్ హుస్సేన్, ఆయన అనుచరుల అమరత్వాన్ని స్మరించుకుంటూ, దీనిని అత్యంత విషాద దినంగా పాటిస్తారు. క్రీస్తుశకం 680 (హిజ్రీ సంవత్సరం 61)లో ప్రస్తుత ఇరాక్ దేశంలోని ‘కర్బలా’ అనే ప్రాంతంలో జరిగిన చారిత్రాత్మక యుద్ధంలో ఈ మహా త్యాగం జరిగింది. ఆ సమయంలో ఉమయ్యద్ రాజవంశానికి చెందిన పాలకుడు యజీద్, తనను ఇస్లామిక్ సామ్రాజ్యానికి ఏకైక నాయకుడిగా (ఖలీఫాగా) అందరూ అంగీకరించాలని డిమాండ్ చేశాడు. అయితే, యజీద్ ఒక క్రూరుడు, అవినీతిపరుడు, ఇస్లాం ప్రాథమిక, నైతిక సూత్రాలకు విరుద్ధంగా పాలించేవాడు. ఆయన పాలనను అంగీకరిస్తే, అది సత్యం, ధర్మాన్ని కాలరాయడమే అవుతుందని ఇమామ్ హుస్సేన్ దఢంగా భావించారని ఎన్‌సైక్లోపీడియా బ్రిటానికా లోని ఇస్లామిక్ హిస్టరీ అండ్ బ్యాటిల్ ఆఫ్ కర్బలా చెబుతోంది. అధికార దాహంతో ఉన్న యజీద్‌కు లొంగిపోవడానికి నిరాకరించిన ఇమామ్ హుస్సేన్, వలం 72 మంది కుటుంబ సభ్యులు, అనుచరులతో కలిసి యజీద్ పంపిన వేల మంది సైన్యంతో కర్బలా మైదానంలో ఎదురునిలిచారు. ఆ చిన్న సవహంలో 6 నెలల పసికందుతో పాటు మహిళలు, వద్ధులు డా ఉన్నారు. శత్రువులు వారి దారుణత్వాన్ని ప్రదర్శిస్తూ, ఫ్రటీస్ నది నుంచి ఇమామ్ హుస్సేన్ బందానికి చుక్క నీరు డా అందకుండా వదు రోజుల పాటు అడ్డుకున్నారు. మండుటెండలో దాహంతో అలమటిస్తున్నప్పటికీ వారు ధర్మాన్ని వీడలేదు. చివరగా, ఆషూరా రోజున జరిగిన అసమాన పోరులో హజ్రత్ ఇమామ్ హుస్సేన్, ఆయన అనుచరులు అత్యంత దారుణంగా, వీరోచితంగా పోరాడి ప్రాణత్యాగం చేశారు.

డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణంలో భాగస్వాములు కండి

- అదనపు డీసీపీ కుశాల్కర్
- అంతర్జాతీయ మాదకద్రవ్యాల నిర్మూలన దినోత్సవం సందర్భంగా అవగాహన సదస్సు
- మత్తు పదార్థాల విక్రయాలు, వినియోగంపై కఠిన చర్యల హెచ్చరిక

INTERNATIONAL DAY AGAINST DRUG ABUSE
SAY NO TO DRUGS
SAY YES TO LIFE
International Day Against DRUG ABUSE & TRAFFICKING
June 26
INSTITUTE OF M
EAIPET

ప్రజానావ, గజ్వేల్ : మాదకద్రవ్యాల రహిత సమాజ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ అదనపు డీసీపీ (అడ్మిన్) కుశాల్కర్ అన్నారు. అంతర్జాతీయ మాదకద్రవ్యాల నిర్మూలన దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం ములుగు మండలం లక్ష్మక్కపల్లిలోని ఆర్వీఎం మెడికల్ కాలేజీలో విద్యార్థులు, యువత కోసం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా కుశాల్కర్ మాట్లాడుతూ మాదకద్రవ్యాల మహమ్మారి ప్రభావం కేవలం ఒక వ్యక్తిపైనే కాకుండా కుటుంబం, సమాజంపైనా తీవ్ర ప్రభావం చూపుతుందని తెలిపారు. జిల్లాలో ఎలాంటి మత్తు పదార్థాల విక్రయాలు, వినియోగాన్ని సహించబోమని స్పష్టం చేశారు. డ్రగ్స్ సరఫరా, వినియోగంపై ఎలాంటి సమాచారం తెలిసినా వెంటనే పోలీస్ శాఖకు తెలియజేయాలని కోరారు. సమాచారం అందిన వెంటనే కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. తల్లిదండ్రులు తమ పిల్లల ప్రవర్తనపై నిరంతరం నిఘా ఉంచాలని, యువతను మత్తు పదార్థాలకు దూరంగా ఉంచడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలను ఎవరైనా వినియోగిస్తున్నట్లు తెలిసిన వెంటనే బాధ్యతగా పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. ఈ అవగాహన కార్యక్రమంలో అదనపు డీసీపీ (ఏఆర్) సుభాష్ చంద్రబోస్, గజ్వేల్ రూరల్ సీఐ రవిరాజు, గజ్వేల్ పట్టణ ఇన్‌స్పెక్టర్ రవికుమార్, తొగుట సీఐ లతీఫ్, ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణ, ఎస్ఐలు రఘుపతి, కృష్ణారెడ్డి, మెడికల్ కాలేజీ ప్రతినిధులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సమష్టిగా ఏఐ పునాదులను పటిష్టం చేద్దాం

- భారత్–ఎస్ రౌండ్‌టేబుల్ సమావేశంలో నిర్ణయం

న్యూఢిల్లీ, : భారత్, అమెరికా సంబంధాలలో కీలక పరిణామం జరిగింది. ఇరు దేశాల వ్యూహాత్మక సాంతిక భాగస్వామ్యాన్ని మరింత పటిష్టం చేసుకునే ప్రయత్నంలో భాగంగా భారత్, అమెరికాలు ఒక రహస్య రౌండ్‌టేబుల్ సమావేశాన్ని నిర్వహించాయి. ఈ మీటింగ్‌లో ఇరు దేశాల సీనియర్ ప్రభుత్వ అధికారులు, పారిశ్రామిక నాయకులు పాల్గొని ఏఐ, సెమీకండక్టర్ సరఫరా గొలుసులు, కీలక ఖనిజాల రంగాలలో సహకారాన్ని బలోపేతం చేయడంపై చర్చించారు. ఈ సమావేశంలో కలిసికట్టుగా ఏఐ పునాదులను పటిష్టం చేద్దామని ఇరు దేశాలు నిర్ణయించాయి. ఈ మీటింగ్ ప్రాధాన్యాన్ని తెలియజేస్తూ అమెరికాలోని భారత రాయబార కార్యాలయం శుక్రవారం ఎక్స్‌లో పోస్ట్ పెట్టింది. “చిప్స్, కీలక ఖనిజాలు, ఏఐ రంగాలలో పనిచేస్తున్న భారతీయ, అమెరికన్ కంపెనీల బందాన్ని ఉద్దేశించి అమెరికాలో భారత రాయబారి వినయ్ క్వాత్రా, ఐటీ కార్యదర్శి ఎస్. కష్ణన్, వాణిజ్య శాఖ డిప్యూటీ అండర్ సెక్రటరీ బిల్ గైడెరా ప్రసంగించారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశాన్ని ఎస్లోని ఇండియన్ ఎంబసీ ఎస్ఐఎస్పీ ఎఫ్, సిల్వరాడో పాలసీ యాక్సిలరేటర్ (పరిశోధనా సంస్థ)తో కలిసి నిర్వహించింది. ఈ మీటింగ్‌లో జరిగిన చర్చలలో విదేశాంగ మంత్రిత్వ శాఖ అదనపు కార్యదర్శి నాగరాజ్ నాయుడు, ఎస్ఐఎస్పీఎఫ్ అధ్యక్షుడు ముశ్? అఘి, ఇంధన శాఖ డిప్యూటీ అసిస్టెంట్ సెక్రటరీ క్రిస్టోఫర్ సల్దానా డా పాల్గొన్నారు. పెట్టుబడి వాతావరణాన్ని బలోపేతం చేయడం, ఏఐ రంగంలో ద్వైపాక్షిక సహకారాన్ని విస్తరించడంపై ఈ రౌండ్ టేబుల్ సమావేశం దష్టి సారించింది” అని అమెరికాలోని ఇండియన్ ఎంబసీ ఎక్స్ పోస్టులో పేర్కొంది. కొద్ది రోజుల క్రితం అమెరికాలోని భారత రాయబారి వినయ్ మోహన్ క్వాత్రా పెట్టుబడి విస్తరణ, సరఫరా గొలుసు, అభివద్ధి చెందుతున్న సాంతికతల గురించి చర్చించడానికి అగ్రశ్రేణి కార్పొరేట్, టెక్నాలజీ నాయకులతో పలు ఉన్నత స్థాయి సమావేశాలు నిర్వహించారు. అమెరికాతో ఢిల్లీకి పెరుగుతున్న ఆర్థిక, సాంతిక భాగస్వామ్యాన్ని ప్రముఖంగా ప్రస్తావించారు. భారత మార్కెట్లో తమ ఉనికిని మరింత విస్తరించుకోవడంపై చర్చించడానికి రిటైల్ దిగ్గజం వాల్‌మార్ట్ ప్రెసిడెంట్, సీఈఓ క్రిస్ నికోలస్తో సమావేశమయ్యారు. “దేశంలో వాల్‌మార్ట్ పెట్టుబడులు, దీర్ఘకాలిక వద్ధి ప్రణాళికలు, పటిష్టమైన సరఫరా గొలుసులను నిర్మించాలనే నిబద్ధతపై ఆ కంపెనీ ప్రెసిడెంట్, సీఈఓ క్రిస్ నికోలస్తో ఫలప్రదమైన చర్చలు జరిపా “ అని వినయ్ క్వాత్రా పేర్కొన్నారు. సీషెల్స్ అధ్యక్షుడు పాట్రిక్ హెర్మిని అహ్వానం మేరకు ప్రధాని నరేంద్ర మోదీ ఆ దేశంలో జూన్ 27–29 వరకు పర్యటించనున్నారు. జూన్ 29న జరిగే సీషెల్స్ జాతీయ దినోత్సవ వేడుకల్లో గౌరవ అతిథిగా పాల్గొననున్నారు. అలాగే సెషెల్స్ జాతీయ అసెంబ్లీని ఉద్దేశించి ప్రసంగించనున్నారు. ప్రవాస భారతీయుల తో డా సమావేశమవుతారు. అయితే మోదీ పర్యటన నేపథ్యంలో విక్టోరియా–మహే ప్రాంతమంతటా ప్రవాస భారతీయులు ఆయనకు స్వాగతం పలుకుతూ పోస్టర్లను ఏర్పాటు చేశారు.

ఆటోలోనే గర్భిణీ ప్రసవం

ప్రజానావ, భద్రాద్రి కొత్తగూడెం : ప్రభుత్వాలు మారుతున్నా ఏజెన్సీ ప్రాంతాల్లో మౌలిక వసతులు, వైద్య సౌకర్యాలు మాత్రం మెరుగుపడటం లేదు. తాజాగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండలంలో అర్ధరాత్రి వేళ ఒక గర్భిణీకి ఎదురైన అనుభవం ఇక్కడి వైద్య లీలలను కళ్ళకు కడుతోంది. పినపాక మండలం అమరారం గ్రామానికి చెందిన కలివేటి సంధ్య అనే గర్భిణీకి అర్ధరాత్రి అకస్మాత్తుగా పురిటి నొప్పులు వచ్చాయి. అత్యవసర సహాయం కోసం కుటుంబ సభ్యులు 108 అంబులెన్స్‌కు ప్రయత్నించగా అది అందుబాటులో లేదు. గిరిజనుల కోసం ప్రత్యేకంగా టాయించిన 108 వాహనాన్ని వేరే ప్రాంతానికి తరలించడమే దీనికి కారణం. విధిలేని పరిస్థితుల్లో వారు ఒక ఆటోను మాట్లాడుకుని సంధ్యను జానంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. తీరా అక్కడికి వెళ్లేసరికి పీహెచ్‌సీ తాళం వేసి ఉండటంతో వారి ఆశలు అడియాశలయ్యాయి. అక్కడి నుండి పినపాక పీహెచ్‌సీకి తరలిస్తుండగా మార్గమధ్యంలోనే సంధ్య ఆటోలోనే ఒక బిడ్డకు జన్మనిచ్చింది. తొలి కాన్పు కావడంతో ఆమె పురిటి నొప్పులతో అల్లాడిపోయింది. తీవ్ర రక్తస్రావం కావడంతో నరకయాతన అనుభవించింది. ప్రస్తుతం మణుగూరులోని 100 పడకల ఆసుపత్రిలో తల్లి, బిడ్డ ఇద్దరూ క్షేమంగా ఉన్నారని కుటుంబ సభ్యులు తెలిపారు. రాత్రి వేళల్లో పీహెచ్‌సీలు వసి ఉంచడం, అంబులెన్స్ అందుబాటులో లేకపోవడంపై స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి ఏజెన్సీ ప్రాంతాల్లో నిరంతర అంబులెన్స్ సౌకర్యంతో పాటు, రాత్రి వేళల్లో డా పీహెచ్‌సీలలో వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

ప్రజానావ
ప్రతి అక్షరం జనం కోసం..
విలేకరులు కావలెను
రెండు తెలుగు రాష్ట్రాల్లో వేగంగా విస్తరిస్తున్న తెలుగు దినపత్రిక ప్రజానావలో
పని చేయుటకు మా సంస్థ ఆహ్వానం పలుకుతోంది
తెలంగాణ వ్యాప్తంగా అన్ని జిల్లా కేంద్రాలు,
నియోజకవర్గ కేంద్రాలు,
మండల కేంద్రాల్లో పనిచేయుటకు విలేకరులు కావలెను.
మండలాలు, అర్బన్, పట్టణ కేంద్రాల్లో
పనిచేసే వారికి కనీస అర్హత ఇంటర్మీడియట్
స్టాఫ్ రిపోర్టర్, ఆర్‌సీ ఇన్‌చార్జీలకు
కనీస అర్హత డిగ్రీ ఉండాలి
మీ బయోడేటాను ఇప్పుడే ఈ నెంబర్లకు వాట్సాప్ చేయండి
☎ 9948433277, 9014966169

వెనిజువెలా విలయం..!

> ఒక్క నిమిషం వ్యవధిలో రెండు తీవ్ర భూకంపాలు రావడంతో భారీ ఆస్తి, ప్రాణ నష్టాలు సంభవించాయి. ఇకపోతే లాటిన్ అమెరికా దేశం వెనెజువెలాలో సెకన్ల వ్యవధిలో సంభవించిన రెండు భారీ భూకంపాలు పెను విషాదాన్ని మిగిల్చాయి. ఈ విలయంలో మృతులు అంతకంత పెరుగుతుండగా గల్లంతైన వారి సంఖ్య వేలల్లో ఉండటం విచారకరం. ప్రకృతి ప్రకోపానికి ఇప్పటివరకు 235 మంది బలైనట్లు ఆ దేశ ఆరోగ్య మంత్రిత్వ శాఖ తాజాగా వెల్లడిం చింది. మరో 4300 మంది గాయపడి నట్లు తెలిపింది. భవన శిథిలాల కింద ఇంకా అనేక మంది చిక్కుకున్నట్లు పేర్కొంది. ఈ వరుస భూకంపాల అనంతరం దాదాపు 40వేల మంది జాడ తెలియరా లేదని అధికారిక వర్గాలు వెల్లడించాయి.

EDITORIAL

పర్యావరణ విధ్వంసం డా భూకంపాలకు కారణమై ఉండొచ్చని నిపుణులు కొందరు అభిప్రాయ పడుతున్నారు. జాపన్ భూకంపాలకు నిలయం. అయితే ఇప్పుడు వెనిజువెలాలో జరిగిన భూకంప విలయం అంతా ఇంతా కాదు. ఏకకాలంలో పలు దేశాల్లో భూకంపాలు ఆందోళనకు గురిచేశాయి. ఇవి మానవులకు హెచ్చరిక కావాలి. వెనెజువెలాలో సంభవించిన రెండు భారీ భూకంపాలు అక్కడి ప్రజల జీవితాలను అతలాకుతలం చేశాయి. ఒక్క నిమిషం వ్యవధిలో రెండు తీవ్ర భూకంపాలు రావడంతో భారీ ఆస్తి, ప్రాణ నష్టాలు సంభవించాయి. ఇకపోతే లాటిన్ అమెరికా దేశం వెనెజువెలాలో సెకన్ల వ్యవధిలో సంభవించిన రెండు భారీ భూకంపాలు పెను విషాదాన్ని మిగిల్చాయి. ఈ విలయంలో మృతులు అంతకంత పెరుగుతుండగా గల్లంతైన వారి సంఖ్య వేలల్లో ఉండటం విచారకరం. ప్రకృతి ప్రకోపానికి ఇప్పటివరకు 235 మంది బలైనట్లు ఆ దేశ ఆరోగ్య మంత్రిత్వ శాఖ తాజాగా వెల్లడిం చింది. మరో 4300 మంది గాయపడి నట్లు తెలిపింది. భవన శిథిలాల కింద ఇంకా అనేక మంది చిక్కుకున్నట్లు పేర్కొంది. ఈ వరుస భూకంపాల అనంతరం దాదాపు 40వేల మంది జాడ తెలియరా లేదని అధికారిక వర్గాలు వెల్లడించాయి. దీంతో మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. వెనెజువెలా రాజధా ని కారకాస్ సహా దేశవ్యాప్తంగా పలు నగరాల్లో ఈ భూప్రకంపనలు సంభవించాయి. అయితే, అత్యంత తీవ్రంగా ప్రభావితమైన లా గువేరాలో మాత్రం పరిస్థితి దయనీయంగా ఉంది. భూకంపం ధాటికి ఈ తీర నగరం అతలాకుతలమైంది.ఇక్కడ 100కు పైగా భవనాలు నేలమట్టమైనట్లు సహాయక చర్యల్లో పాల్గొన్న ఐరాస ప్రతినిధులు వెల్లడించారు. వీటి కింద చిక్కుకున్నవారిని గుర్తించడం డా కష్టతరంగా మారిందని పేర్కొన్నారు. శిథిలాలను తొలగించ డానికి చాలా సమయం పడుతోందని తెలిపారు. దేశవ్యాప్తంగా దాదాపు 250 బహుళ అంతస్తుల భవనాలు పూర్తిగా శిథిలాల దిబ్బ గా మారినట్లు తాత్కాలిక అధ్యక్షురాలు డెల్సీ రోడ్రిగ్స్ వెల్లడించారు. భూకంపం నేపథ్యంలో సామాజిక మాధ్యమాలపై ఉన్న ఆంక్షలను తొలగించాలని ఐరాస ప్రతినిధులు వెనెజువెలా ప్రభుత్వాన్ని కోరారు. సోషల్ మీడియాతో ప్రజలు కీలక సమాచారాన్ని వేగంగా తెలుసుకోగలుగుతారని పేర్కొన్నారు. ఇందుకు ప్రభుత్వం సానులం గా స్పందించడంతో వెనెజువెలా పౌరులకు 'ఎక్స్' అందుబాటులోకి వచ్చింది. 2024లో మదురో అధికారంలో ఉన్నప్పుడు ఈ మైక్రోబ్లా గింగ్ సైట్‌ను నిషేధించిన సంగతి తెలిసిందే. మరోవైపు ఈ క్లిష్ట సమయంలో వెనెజువెలాను ఆదుకునేందుకు పలు దేశాలు ముందు కు వస్తున్నాయి. 150 మిలియన్ డాలర్ల విలువైన సహాయక సామగ్రి ని అందిస్తామని అమెరికా ప్రకటించింది. దీన్ని తరలించేందుకు ఇప్పటి రెండు యుద్ధ నౌకలు, రవాణా విమానాలు, హెలికాప్టర్లను సిద్ధం చేసింది. స్పెయిన్,జర్మనీ,ఫ్రాన్స్, స్విట్జర్లాండ్,నెదర్లాండ్, మెక్సికో, బ్రెజిల్ వంటి దేశాలు డా సహాయక సిబ్బంది, వైద్య సిబ్బంది, మానవతా సాయం అందించేందుకు సిద్ధమయ్యాయి. ఈ భూకంపాల ప్రభావం భారత్‌పై డా తీవ్రంగా పడనుందని నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా ఇటీవల వాణిజ్యపరంగా ఆదేశంతో పలు ఒప్పందాలు జరిగాయి. ఇప్పుడు దెబ్బతిన్న వెనిజువెలా తో మనకు తీవ్ర నష్టం వాటిల్లే అవకాశం ఉంది. ఇటీవలి కాలంలో వెనెజు వెలా నుంచి భారత్ చమురు దిగుమతులను గణనీయంగా పెంచింది. పశ్చిమాసియాలో నెలకొన్న అనిశ్చితి నేపథ్యంలో భారత చమురు శుద్ధి సంస్థలు ఇటీవల వెనెజువెలా నుంచి ముడి చమురు కొనుగోళ్లను పెంచా యి. ఏప్రిల్, మే నెలల్లో భారత్‌కు ప్రధాన చమురు సరఫరాదారు ల్లో ఒకటిగా వెనెజువెలా ఎదిగింది. ఈ పరిస్థితుల్లో భూకంపం వల్ల అక్కడి ఎగుమతి వ్యవస్థకు అంతరాయం కలిగితే భారత్‌పై డా ప్రభావం పడే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు. భూ÷ఔకంపం కారణంగా వెనెజువెలా నౌకాశ్రయాల కార్యకలాపాలు దెబ్బతినడం, విద్యుత్ అంతరా యాలు, రవాణా వ్యవస్థలో సమస్యలు, అత్యవసర ఆంక్షలు అమలులోకి రావడం వల్ల చమురు ట్యాంకర్ల రాకపోకలు ఆలస్యమయ్యే అవకాశం ఉంది. దీంతో సరుకు రవాణా ఖర్చులు, బీమా ప్రీమియంలు, నౌకల నిర్వహణ వ్యయాలు పెరిగే ప్రమాదం ఉందని నిపుణులు పేర్కొంటున్నారు. భారత ప్రభుత్వ రంగ సంస్థ ఓఎన్‌జీసీ విదేశ్‌కు వెనెజువెలా చమురు ప్రాజెక్టుల్లో పెట్టుబడులు ఉన్నాయి. భూకంప ప్రభావం ఎక్కువకాలం కొనసాగితే ఆ పెట్టుబడుల నిర్వహణ, ఉత్పత్తి కార్యకలాపాలపై డా ప్రభావం పడే అవకాశం ఉందని విశ్లేషకులు చెబుతున్నారు. అయితే వెనిజువెలా కోలుకుంటేనే మళ్లీ వ్యాపార కార్యకలాపాలు ముమ్మరం కానున్నాయి. అందువల్ల అప్పటి వరకు భారత్ వ్యాపారాలకు దెబ్బగానే భావించాలి.

> భారత చమురు శుద్ధి సంస్థలు ఇటీవల వెనెజువెలా నుంచి ముడి చమురు కొనుగోళ్లను పెంచాయి. ఏప్రిల్, మే నెలల్లో భారత్‌కు ప్రధాన చమురు సరఫరాదారు ల్లో ఒకటిగా వెనెజువెలా ఎదిగింది. ఈ పరిస్థితుల్లో భూకంపం వల్ల అక్కడి ఎగుమతి వ్యవస్థకు అంతరాయం కలిగితే భారత్‌పై డా ప్రభావం పడే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు. భూ÷ఔకంపం కారణంగా వెనెజువెలా నౌకాశ్రయాల కార్యకలాపాలు దెబ్బతినడం, విద్యుత్ అంతరాయాలు, రవాణా వ్యవస్థలో సమస్యలు, అత్యవసర ఆంక్షలు అమలులోకి రావడం వల్ల చమురు ట్యాంకర్ల రాకపోకలు ఆలస్యమయ్యే అవకాశం ఉంది. దీంతో సరుకు రవాణా ఖర్చులు, బీమా ప్రీమియంలు, నౌకల నిర్వహణ వ్యయాలు పెరిగే ప్రమాదం ఉందని నిపుణులు పేర్కొంటున్నారు.

సంగమేశ్వర ఆలయంలో కలెక్టర్ ప్రత్యేక పూజలు

ప్రజానావ, నాగర్‌కర్నూల్ : నల్లమల అటవీ ప్రాంతంలో ఆంధ్రప్రదేశ్ సరిహద్దులో కృష్ణా నదిలో కొలువై ఉన్న సంగమేశ్వర ఆలయంలోని సంగమేశ్వర స్వామిని జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ పాటిల్ దంపతులు శుక్రవారం దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన పూజారి సంగమేశ్వర ఆలయ విశిష్టత, చారిత్రక నేపథ్యాన్ని కలెక్టర్ దంపతులకు వివరించారు. కృష్ణా నదిలో సంవత్సరంలో ఎనిమిది నెలల పాటు నీటిలో మునిగి ఉండే ఈ ఆల యం, మిగిలిన నాలుగు నెలలు భక్తులకు దర్శనమిస్తుందని తెలిపారు. అనంతరం వేదమంత్రాలతో ఆశీర్వచనం అందించారు. అంతకుముందు కొల్లాపూర్ మండలంలోని కృష్ణా నది తీరాన ఉన్న సోమశిలలోని సోమేశ్వర స్వామి, లలితాంబిక దేవాలయాలను కూడా కలెక్టర్ దంపతులు సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కలెక్టర్ దంపతుల వెంట జిల్లా పర్యాటక శాఖ అధికారి కల్వరాల నరసింహ, కొల్లాపూర్ తహసీల్దార్ మాధవి, సోమశిల సర్పంచ్ కాట విజయలక్ష్మి, గ్రామ పంచాయతీ అధికారి కురుమయ్య తదితరులు పాల్గొన్నారు.

కుక్కల దాడిలో 36 గొర్రెల మృతి

- బాధిత కుటుంబానికి కాంగ్రెస్ నేతల చేయూత
- బాధిత గొర్రెల కాపరికి రూ.30 వేల ఆర్థిక సహాయం
- ప్రభుత్వ పరంగా నష్టపరిహారం అందిస్తామని హామీ

ప్రజానావ, భువనగిరి : యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం అనంతారం గ్రామంలో కుక్కల దాడిలో 36 గొర్రెలు మృతి చెందిన ఘటన తీవ్ర విషాదాన్ని కలిగించింది. జీవనాధారమైన గొర్రెలను కోల్పోవడంతో గొర్రెల కాపరి ఇట్టబోయిన యాదగిరి తీవ్ర ఆవేదనకు గురయ్యాడు. ఈ ఘటన విషయం తెలుసుకున్న ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య స్థానిక కాంగ్రెస్ నాయకులను బాధిత కుటుంబాన్ని పరామర్శించి తక్షణ సహాయం అందించాలని ఆదేశించారు. దీంతో ఆలేరు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఈరసారపు యాదగిరి గౌడ్, కాంగ్రెస్ నాయకుడు అండెం సంజీవరెడ్డి తదితరులు ఘటన స్థలానికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు. బాధిత కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పిన కాంగ్రెస్ నాయకులు మానవతా దృక్పథంతో వ్యక్తిగతంగా ఆర్థిక సహాయం అందించారు. ఈరసారపు యాదగిరి గౌడ్ రూ.20 వేలు, అండెం సంజీవరెడ్డి రూ.10 వేలు అందజేశారు. అలాగే బాధిత కుటుంబానికి ప్రభుత్వ పరంగా తగిన నష్టపరిహారం అందేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆలేరు నియోజకవర్గ ప్రజలకు ఎలాంటి ఆపద వచ్చినా కాంగ్రెస్ పార్టీ అండగా నిలుస్తుందని, ప్రజాసేవలో ఎల్లప్పుడూ ముందుంటామని నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఇమ్మడి దశరథ గుప్తా, మాజీ ఎంపీపీలు నూనెముంతల వెంకటేశ్వర్లు, సంగి వేణుగోపాల్ యాదవ్, మాజీ జెడ్పీటీసీ గోలుకొండ యాదగిరి, సర్పంచులు తాన్యా నారాయణస్వామి, వల్లాల రమేష్, నాయకులు ఏలూరి రాంరెడ్డి, చిన్నం ప్రకాష్, దార సైదులు, ఆంజనేయులు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

హత్య కేసులో కీలక పురోగతి

- ముగ్గురు అరెస్ట్
- భార్య, కూతురు, అల్లుడు కలిసి పథకం ప్రకారం హత్య చేసినట్లు పోలీసుల వెల్లడి
- కేసును ఛేదించి నిందితులను రిమాండ్‌కు తరలించిన పోలీసులు

ప్రజానావ, నాగర్‌కర్నూల్ : కుటుంబ కలహాల నేపథ్యంలో ఆవంచ గ్రామానికి చెందిన యాదయ్య (45) హత్యకు గురైనట్లు దర్యాప్తులో తేలిందని నాగర్‌కర్నూల్ డీఎస్పీ బుర్రి శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. శుక్రవారం స్థానిక సీఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన కేసు వివరాలను వెల్లడించారు. ఈ నెల 23న మధ్యాహ్నం ఆవంచ గ్రామంలో జరిగిన హత్య ఘటనపై తిమ్మాజీపేట పోలీసులు కేసు నమోదు చేసి నాగర్‌కర్నూల్ సీఐ అశోక్‌రెడ్డి పర్యవేక్షణలో దర్యాప్తు చేపట్టినట్లు తెలిపారు. దర్యాప్తులో కుటుంబ వివాదాల కారణంగానే హత్య జరిగినట్లు నిర్ధారణకు వచ్చినట్లు చెప్పారు. మృతుడు యాదయ్య, అలివేలు దంపతులకు ఒక కుమార్తె ఉందని, ఆమెను మిడ్జిల్ మండలం బోయిన్‌పల్లి గ్రామానికి చెందిన బండారి ఆంజనేయులుతో వివాహం చేసినట్లు తెలిపారు. యాదయ్య పేరిట ఉన్న సుమారు 1.5 ఎకరాల భూమిని అల్లుడు పేరిట రిజిస్ట్రేషన్ చేయాలని కుటుంబ సభ్యులు గత కొంతకాలంగా ఒత్తిడి తీసుకొస్తున్నట్లు వెల్లడించారు. అయితే యాదయ్య అందుకు నిరాకరించడంతో కుటుంబంలో తరచూ వివాదాలు జరుగుతున్నాయని తెలిపారు. ఈ నేపథ్యంలో భూమి, రైతుబంధు ప్రయోజనాల అంశాలను దృష్టిలో పెట్టుకుని భార్య అలివేలు, కుమార్తె పద్మ, అల్లుడు ఆంజనేయులు కలిసి పథకం ప్రకారం హత్యకు పాల్పడినట్లు దర్యాప్తులో తేలిందని డీఎస్పీ పేర్కొన్నారు. ఘటన అనంతరం యాదయ్య ఆరోగ్య సమస్యల కారణంగా సహజ మరణం చెందాడని చూపించే ప్రయత్నం చేసినప్పటికీ, మృతుడి బంధువులకు అనుమానం రావడంతో పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టగా నిందితులను అదుపులోకి తీసుకుని విచారించగా నేరాన్ని ఒప్పుకున్నారని చెప్పారు. ముగ్గురినీ అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు డీఎస్పీ వెల్లడించారు. ఈ మీడియా సమావేశంలో సీఐ అశోక్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రజలందరూ సర్‌లో తప్పక పాల్గొనాలి

- చైర్‌పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి

ప్రజానావ, సంగారెడ్డి : ప్రజలందరూ ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియలో తప్పనిసరిగా పాల్గొనాలని తెలంగాణ స్టేట్ ఇండస్ట్రియల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ (టీజీఐఐసీ) చైర్‌పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం కంది మండలం ఏద్దుమైలారం గ్రామంలో జరుగుతున్న ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడిన నిర్మలా జగ్గారెడ్డి, ఓటు హక్కు ప్రజాస్వామ్యంలో అత్యంత విలువైనదని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును కాపాడుకునేందుకు ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగస్వాములు కావాలని సూచించారు. ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ ఇదే తొలిసారి కాదని, స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ఇది ఎనిమిదోసారి చేపడుతున్న ప్రత్యేక సవరణ ప్రక్రియ అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సంగారెడ్డి నియోజక వర్గ కన్వీనర్ చేర్యాల ఆంజనేయులు, మాజీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రఘుగౌడ్, కంది మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మొగులయ్య, ఏద్దుమైలారం సర్పంచ్ చంద్రయ్య, మాజీ సర్పంచ్ మల్లారెడ్డి, నాయకులు శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

భద్రాద్రి రామయ్యను దర్శించుకున్న ఎమ్మెల్సీ చిన్నమైల్ అంజిరెడ్డి

- ఆలయంలో ప్రత్యేక పూజలు

ప్రజానావ, భద్రాచలం : భారతీయ జనతా పార్టీ పట్టభద్రుల ఎమ్మెల్సీ, మెదక్–నిజామాబాద్–ఆదిలాబాద్–కరీంనగర్ పట్టభద్రుల నియోజకవర్గ శాసన మండలి సభ్యుడు చిన్నమైల్ అంజిరెడ్డి శుక్రవారం భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానాన్ని సందర్శించి స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఆయనకు వేదాశీర్వచనం అందించి స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు. అనంతరం ఆయన సారపాకలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర రాజకీయాలు, ప్రజా సమస్యలు, పట్టభద్రుల సంక్షేమం, విద్య, ఉపాధి అవకాశాలు, అభివృద్ధికి సంబంధించిన పలు అంశాలపై తన అభిప్రాయాలను వెల్లడించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి, నాయకులు కుంజా ధర్మా, కుంజా సంతోష్, నిడదవోలు నాగబాబు, బోడ సత్యనారాయణ, ట్రిపుల్ ఎక్స్ చక్రవర్తి, పాండు రంగాచారి తదితరులు పాల్గొన్నారు.

యాదాద్రి ఈవోగా భవాని శంకర్ పదవీకాల పొడిగింపు

- పదవీ విరమణ అనంతరం తిరిగి ఈవోగా నియామకం
- జీవో ఆర్టీ నెం. 896 ద్వారా ఉత్తర్వుల జారీ

ప్రజానావ, యాదగిరిగుట్ట : యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ (ఈవో)గా విధులు నిర్వహిస్తున్న జె. భవాని శంకర్, ఐఏఎస్ (2019 బ్యాచ్)కు తెలంగాణ ప్రభుత్వం మరో ఏడాది పాటు పదవీకాలాన్ని పొడిగిస్తూ కీలక ఉత్తర్వులు జారీ చేసింది. ప్రస్తుత షెడ్యూల్ ప్రకారం భవాని శంకర్ ఈ నెల 30వ తేదీన (30–06–2026) పదవీ విరమణ పొందనున్నారు. ఈ నేపథ్యంలో ఆలయ అభివృద్ధి పనులు, పరిపాలనా వ్యవస్థలో నిరంతరత, భక్తులకు మెరుగైన సేవలు అందించాలనే లక్ష్యంతో పదవీ విరమణ అనంతరం మరుసటి రోజు నుంచి అమల్లోకి వచ్చేలా ఆయనను తిరిగి ఏడాది కాలపరిమితితో దేవస్థానం ఈవోగా నియమిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ప్రభుత్వ సాధారణ పరిపాలన శాఖ బుధవారం విడుదల చేసిన జీవో ఆర్టీ నెం. 896 ద్వారా ఈ నియామక ఉత్తర్వులు జారీ చేసింది. గతంలో జూన్ 23న జారీ చేసిన జీవో నెం. 878ను పరిగణనలోకి తీసుకుని తాజా ఉత్తర్వులు వెలువడినట్లు సమాచారం. తెలంగాణ గవర్నర్ పేరిట ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు ఈ ఉత్తర్వులపై సంతకం చేశారు. ఉత్తర్వుల ప్రకారం, భవాని శంకర్‌కు చెల్లించే వేతన భత్యాలు ప్రస్తుతం అమల్లో ఉన్న నిబంధనల మేరకు నిర్ణయించబడతాయి. ఆయన చివరిసారిగా పొందిన వేతనం నుంచి పెన్షన్ మొత్తాన్ని మినహాయించి వేతనాన్ని ఖరారు చేయనున్నారు. యాదగిరిగుట్ట ఆలయ పునర్నిర్మాణానంతర అభివృద్ధి పనులు, నిత్య కైంకర్యాల పర్యవేక్షణ, భక్తులకు మెరుగైన సౌకర్యాల కల్పనలో భవాని శంకర్ కీలక పాత్ర పోషిస్తున్న నేపథ్యంలో ఆయన అనుభవాన్ని మరికొంత కాలం వినియోగించుకోవాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఈ పునర్నియామక నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది.

అందోల్‌లో అక్రమ మట్టి తవ్వకాలు

- బీఆర్ఎస్ నేతల ఫిర్యాదుతో జేసీబీ, టిప్పర్ వాహనాల స్వాధీనం
- ప్రభుత్వ అనుమతుల పేరుతో భారీగా మట్టి తరలింపుపై ఆరోపణలు
- రెవెన్యూ, మైనింగ్ అధికారుల సమక్షంలో వాహనాల సీజ్

ప్రజానావ, అందోల్ : సంగారెడ్డి జిల్లా అందోల్ ప్రాంతంలో అక్రమ మట్టి తవ్వకాలు, రవాణా జరుగుతున్నాయంటూ బీఆర్ఎస్ నాయకులు చేసిన ఆరోపణలు స్థానికంగా చర్చనీయాంశంగా మారాయి. అందోల్‌లోని సర్వే నెంబర్ 1141 పరిధిలో గత రెండు సంవత్సరాలుగా కొంతమంది ప్రభుత్వ పనుల పేరుతో భారీ స్థాయిలో అక్రమ మట్టి తవ్వకాలు నిర్వహిస్తూ, అక్రమ రవాణా చేపడుతున్నారని బీఆర్ఎస్ నాయకులు ఆరోపించారు. ప్రభుత్వ అనుమతులు ఉన్నాయనే పేరుతో రోజుకు వందలాది లారీల ద్వారా మట్టిని తరలిస్తూ, కోట్ల రూపాయల ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారని బీఆర్ఎస్ నేత రత్నం గౌడ్, పార్టీ కార్యకర్తలు పేర్కొన్నారు. మైనింగ్, రెవెన్యూ శాఖల నిబంధనల ప్రకారం మట్టి తరలింపునకు ముందుగా రాయల్టీ చార్జీలు చెల్లించి, సంబంధిత అనుమతులు తీసుకోవాల్సి ఉంటుందని, అయితే ఈ వ్యవహారంలో ఎలాంటి రుసుములు చెల్లించకుండా, అనుమతులు లేకుండానే వేల టన్నుల మట్టిని తరలిస్తున్నా రని ఆరోపించారు. ఈ అక్రమ రవాణాపై సమాచారం అందుకున్న బీఆర్ఎస్ నాయకులు రత్నం గౌడ్‌తో పాటు ఇతర కార్యకర్తలు మట్టిని లారీల్లోకి లోడ్ చేస్తున్న ప్రాంతానికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు. రవాణా జరుగుతున్న సమయంలోనే రెవెన్యూ, మైనింగ్ అధికారులకు ఫోన్ ద్వారా సమాచారం అందించారు. అధికారులు ఘటనా స్థలానికి చేరుకునే వరకు నాయకులు అక్కడే ఉండి, మట్టి తరలిస్తున్న లారీలు, తవ్వకాలకు వినియోగిస్తున్న జేసీబీ వాహనాలను కదలకుండా అడ్డుకున్నారు. అనంతరం అధికారుల సమక్షంలో జేసీబీ, టిప్పర్ వాహనాలను సీజ్ చేసినట్లు సమాచారం.

సింగన్నగూడెం 2బీహెచ్‌కే కాలనీ పనులు వేగవంతం చేయాలి

- అదనపు కలెక్టర్ భాస్కరరావు
- విద్యార్థినులతో మాట్లాడి సమస్యలపై ఆరా

ప్రజానావ, యాదాద్రి భువనగిరి : సింగన్నగూడెం 2బీహెచ్‌కే కాలనీలో పెండింగ్‌లో ఉన్న పనులను వేగవంతంగా పూర్తి చేసి లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని యాదాద్రి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కరరావు అధికారులను ఆదేశించారు. భువనగిరి మున్సిపాలిటీ పరిధిలోని సింగన్నగూడెం 2బీహెచ్‌కే కాలనీని శుక్రవారం సందర్శించిన ఆయన అక్కడ జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. నిర్మాణ పనుల పురోగతితో పాటు తాగునీటి సౌకర్యం, విద్యుత్, అంతర్గత రహదారులు, డ్రైనేజీ వ్యవస్థ తదితర అంశాలను సమీక్షించారు. మిగిలిన పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పీడీ హౌసింగ్ అలివేలు, సంబంధిత అధికారులు, ఇంజినీరింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

కాశీ నుంచి కన్యాకుమారి వరకు సాధువుల పాదయాత్ర

ప్రజానావ, భద్రాద్రి కొత్తగూడెం : దేశ పర్యటనలో భాగంగా కాశీ నుంచి కన్యాకుమారి వరకు పాదయాత్ర చేపట్టిన సాధువులు శుక్రవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్లకు చేరుకున్నారు. ఈ సందర్భంగా సాధువులు పాత చర్లలోని శ్రీ ఉమా రామలింగేశ్వర స్వామి ఆలయంలో బస చేశారు. వారి బసకు అవసరమైన ఏర్పాట్లను ఆలయ కమిటీ సభ్యులు చేపట్టారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించారు. విశేష పూజల అనంతరం సాధువులు తమ యాత్రను కొనసాగిస్తూ కన్యాకుమారి వైపు పాదయాత్రగా బయలుదేరారు.

పద్ధతి మార్చుకోండి లేకపోతే చర్యలు తప్పవు

- చట్టవ్యతిరేక కార్యకలాపాలు సహించబోమన్న డీఎస్పీ అరుణ్‌కుమార్

ప్రజానావ, భద్రాచలం : భద్రాచలం పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని రౌడీషీటర్లకు డీఎస్పీ అరుణ్‌కుమార్ శుక్రవారం పట్టణ పోలీస్ స్టేషన్‌లో కౌన్సిలింగ్ నిర్వహించారు. వారి ప్రవర్తన, ప్రస్తుతం అనుసరిస్తున్న జీవన విధానంపై ఆరా తీసిన ఆయన, గత కేసులు, భవిష్యత్ ప్రవర్తనపై పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా డీఎస్పీ అరుణ్‌కుమార్ మాట్లాడుతూ పట్టణంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబో మని స్పష్టం చేశారు. చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. గతంలో జరిగిన నేరాలకు పూర్తిగా దూరంగా ఉండి సమాజంలో బాధ్యతాయుతమైన పౌరులుగా జీవించాలని రౌడీషీటర్లకు సూచించారు. వారి కదలికలపై పోలీసులు నిరంతరం నిఘా ఉంచుతారని, ప్రతి ఒక్కరూ తమ ప్రవర్తనలో మార్పు తీసుకురావాలని తెలిపారు. పట్టణంలో ఎలాంటి అలజడి సృష్టించకుండా శాంతిభద్రతల పరిరక్షణకు సహకరిస్తూ సత్ప్రవర్తన కనబరిచే వారిని రౌడీషీటర్ల జాబితా నుంచి తొలగించేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. లేనిపక్షంలో చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని మరోసారి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఐ నాగరాజు, ఎస్ఐలు, ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సింగరేణిలో రూ.4.40 లక్షల ఐరన్ పైపుల తరలింపు

- **వ్యాన్‌లో తరలిస్తుండగా అడ్డుకున్న సెక్యూరిటీ సిబ్బంది**
- **సుమారు 110 ఐరన్ పైపులు స్వాధీనం**
- **అనుమతుల్లేకుండా తరలింపుపై పోలీసులకు ఫిర్యాదు**

ప్రజానావ, నస్పూర్ : సింగరేణి సివిల్ కార్యాలయానికి చెందిన సుమారు రూ.4.40 లక్షల విలువైన ఐరన్ పైపులను ఎలాంటి అధికారిక అనుమతులు లేకుండా తరలిస్తున్న ఐచర్ వ్యాన్‌ను సింగరేణి సెక్యూరిటీ సిబ్బంది పట్టుకున్నారు. ఈ ఘటన నస్పూర్ ప్రాంతంలో కలకలం రేపింది. సింగరేణి సెక్యూరిటీ విభాగానికి చెందిన జెట్టి నాగమల్లేశ్వర రావు తన సిబ్బందితో కలిసి పెట్రోలింగ్ నిర్వహిస్తున్న సమయంలో సింగరేణి సివిల్ కార్యాలయం నుంచి సుమారు 110 ఐరన్ పైపులను ఐచర్ వ్యాన్‌లో లోడ్ చేసి తరలిస్తున్నట్లు నమ్మదగిన సమాచారం అందింది. వెంటనే అప్రమత్తమైన సెక్యూరిటీ సిబ్బంది వాహనాన్ని వెంబడించి అడ్డగించారు. తనిఖీ చేయగా వ్యాన్‌లో సుమారు రూ.4.40 లక్షల విలువైన ఐరన్ పైపులు ఉన్నట్లు గుర్తించారు. అనంతరం డ్రైవర్ ఎం.డి. అఖీమ్‌తో పాటు సివిల్ కార్యాలయానికి చెందిన ఆఫీస్ బాయ్ ముప్పు రాజును విచారించగా, సింగరేణి సివిల్ సూపర్‌వైజర్ సందీప్ అనుమతితోనే వాటిని తరలిస్తున్నట్లు వారు పేర్కొన్నట్లు సమాచారం. అయితే తరలింపునకు సంబంధించి ఎలాంటి లిఖితపూర్వక అనుమతులు లేకపోవడంతో అనుమానాస్పదంగా భావించిన సెక్యూరిటీ అధికారులు ఘటనపై పూర్తిస్థాయి విచారణ జరిపి బాధ్యులపై తగిన చర్యలు తీసుకోవాలని పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

జాతీయ విద్యుత్ భద్రతా వారోత్సవాలు ప్రారంభం

- **జూలై 2 వరకు వారోత్సవాల నిర్వహణ**
- **ఉద్యోగులు, కాంట్రాక్ట్ కార్మికుల్లో భద్రతపై అవగాహన పెంపే లక్ష్యం**

ప్రజానావ, రామగుండం : తెలంగాణ ఎన్‌టీపీఎస్‌లో జాతీయ విద్యుత్ భద్రతా వారోత్సవాలను శుక్రవారం ఘనంగా ప్రారంభించారు. జూన్ 26 నుంచి జూలై 2 వరకు నిర్వహించనున్న ఈ వారోత్సవాల ప్రారంభ కార్యక్రమం తెలంగాణ సర్వీస్ బిల్డింగ్ ఎదుట ఉన్న ఓపెన్ కార్ పార్కింగ్ ప్రాంగణంలో ఉదయం 9 గంటలకు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఓపీ (ఆర్ అండ్ టి) సి.కె. సమంతా, జీఎం (ఓ అండ్ ఎం) ముకుల్ రాయ్, జీఎం (ఎం అండ్ ఏడీఎం) అవిజిత్ దత్తా, జీఎం (పీ) బినోయ్ జోష్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. వారం రోజుల పాటు నిర్వహించనున్న ఈ కార్యక్రమం ద్వారా ఉద్యోగులు, కాంట్రాక్ట్ కార్మికుల్లో విద్యుత్ భద్రత పట్ల అవగాహన పెంపొందించడం, సురక్షితమైన పని సంస్కృతిని మరింత బలోపేతం చేయడం లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ సందర్భంగా పాల్గొన్న వారందరూ విద్యుత్ ప్రమాదాలను నివారించేందుకు సురక్షితమైన పని విధానాలను పాటిస్తామని సామూహికంగా ప్రతిజ్ఞ చేశారు. అన్ని విభాగాల ఉద్యోగులు తమ తమ బృందాలతో పాటు కాంట్రాక్ట్ కార్మికులను కూడా భాగస్వాములను చేసి, వారోత్సవాల్లో నిర్వహించే వివిధ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలని నిర్వాహకులు కోరారు. జాతీయ విద్యుత్ భద్రతా వారోత్సవం–2026కు "నేటి అవగాహన – రేపటి నివారణ" అనే ఇతివృత్తాన్ని నిర్ణయించారు. విద్యుత్ షార్ట్ సర్క్యూట్లు, ఇతర విద్యుత్ సంబంధిత ప్రమాదాలను నివారించడంలో నిరంతర అప్రమత్తత, అవగాహన ఎంత కీలకమో ఈ ఇతివృత్తం ద్వారా తెలియజేస్తున్నట్లు నిర్వాహకులు పేర్కొన్నారు.

ఉన్నత చదువుల కోసం వెళ్లి అనంతలోకాలకు

- **లండన్‌లో తలమడ్ల యువకుడి అనుమానాస్పద మృతి**
- **ఎంఎస్ చదువుతున్న శ్రీనాథ్‌రెడ్డి మృతితో గ్రామంలో విషాదం**

ప్రజానావ, కామారెడ్డి : ఉన్నత చదువులు పూర్తి చేసి కుటుంబ ఆశయాలను నెరవేర్చాలనే లక్ష్యంతో విదేశాలకు వెళ్లిన ఓ యువకుడి జీవితం అనూహ్యంగా ముగియడంతో కామారెడ్డి జిల్లా రాజంపేట మండలం తలమడ్ల గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. గ్రామానికి చెందిన సావుసాని శ్రీనాథ్ రెడ్డి (25) లండన్‌లో అనుమానాస్పద పరిస్థితుల్లో మృతి చెందాడు. తలమడ్ల గ్రామానికి చెందిన సావుసాని మధుసూదన్‌రెడ్డి, మంజుల దంపతుల కుమారుడైన శ్రీనాథ్‌రెడ్డి గత ఏడాది ఉన్నత చదువుల కోసం లండన్ వెళ్లాడు. అక్కడ లీసెస్టర్‌లోని విశ్వవిద్యాలయంలో ఎంఎస్ చదువుతూ మొదటి సంవత్సరం పూర్తి చేసి ప్రస్తుతం రెండో సంవత్సరం చదువుతున్నాడు. చదువు పూర్తిచేసి మంచి ఉద్యోగం సంపాదించి తల్లిదండ్రుల ఆశలను నెరవేర్చాలనే కలలతో ముందుకు సాగుతున్న శ్రీనాథ్ జీవితం అకాలంగా ముగిసింది. ఈ నెల 22వ తేదీ రాత్రి తన స్నేహితుడి పుట్టినరోజు వేడుకలకు హాజరైన శ్రీనాథ్ అనంతరం తన గదికి వెళ్లి నిద్రపోయినట్లు సమాచారం. మరుసటి రోజు ఉదయం రూమ్‌మేట్ పలుమార్లు పిలిచినా స్పందించకపోవడంతో అనుమానం వచ్చి పరిశీలించగా శ్రీనాథ్ మృతి చెందినట్లు గుర్తించారు. వెంటనే అక్కడి బంధువులకు సమాచారం అందించగా, వారు కుటుంబ సభ్యులకు విషయం తెలియజేశారు. శుక్రవారం శ్రీనాథ్‌రెడ్డి మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించిన అనంతరం స్వగ్రామానికి తరలించేందుకు ప్రవాస భారతీయులు, కుటుంబ సభ్యులు ఏర్పాట్లు చేస్తున్నారు. మృతికి గల కారణాలపై పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

ప్రజాస్వామ్యంలో ఓటే కీలకం

- **సర్ ప్రక్రియ సజావుగా సాగేలా చూడాలి**

ప్రజానావ, వరంగల్ : ప్రజాస్వామ్యంలో ఓటే కీలకం అని బిజెపి నేతలు అన్నారు. ఓటరు జాబితా సవరణ పక్రియ ప్రారంభం కాగా ఎన్యుమరేషన్ పంపిణీ పక్రియను ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా వినయ్‌భాస్కర్ మాట్లాడుతూ.. ఎస్ఐఆర్ ద్వారా కచ్చితమైన సమాచారంతో డిన ఓటరు జాబితా తయారవుతుందన్న ఆశాభావం వ్యక్తం చేశారు. పారదర్శకమైన ఓటరు జాబితా రూపొందించేందుకు తమ పార్టీ కృషి చేస్తుందని తెలిపారు. ఇప్పటి పార్టీపరంగా బీఎల్ఏలను నియమించామని, వారు బూత్ స్థాయిలో ఓటర్లను కలుస్తున్నట్లు చెప్పారు. గ్రామీణ ప్రాంతంలో మ్యాపింగ్ దాదాపు పూర్తయ్యిందని, హనుమకొండ వంటి పట్టణాల్లో మ్యాపింగ్ కొంత కష్టతరంగా మారిందనే సమాచారం పార్టీ శ్రేణుల ద్వారా తెలుసుకున్నామన్నారు. సర్ పక్రియపై పార్టీ పరంగా ఇప్పటి డివిజన్ల వారీగా సమావేశాలు సైతం నిర్వ హించామని స్పష్టం చేశారు.

డ్రగ్స్ రహిత తెలంగాణ లక్ష్యం

- **యువత, విద్యార్థులు డ్రగ్స్‌కు దూరంగా ఉండాలి**
- **తమ భవిష్యత్ ప్రణాళిక వైపు పయనించాలి**
- **ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**
- **అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా ఈగల్ ఫోర్స్ ఆధ్వర్యంలో సిరిసిల్ల లో కార్యక్రమం**
- **హాజరైన జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్**
- **జిల్లా కేంద్రంలో భారీ ర్యాలీ, విద్యార్థుల ప్రదర్శనలు, డ్రగ్స్‌కు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ**

FIGHT AGAINST DRUG ABUSE
EAGLE FORCE TELANGANA
CHILD SAFETY ANTI DRUG DRIVE
SAY NO TO DRUGS
1908
8712671111
SAY NO DRUGS
రాజన్న సిరిసిల్ల జిల్లా పోలీస్

ప్రజానావ, సిరిసిల్ల : డ్రగ్స్ రహిత తెలంగాణ లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం పక్కా ప్రణాళిక తో ముందుకు వెళుతుందని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు. ఈగల్ ఫోర్స్ ఆధ్వర్యంలో మాదక ద్రవ్యాలతో కలిగే నష్టాలపై జిల్లావ్యాప్తంగా వివిధ విద్యాలయాల్లో వారం రోజులుగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నా రు. ఇందులో భాగంగా అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం, మాదక ద్రవ్యాల దుష్ప్రభావాల దినోత్సవం సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం ఆదేశాల మేరకు ఈగల్ ఫోర్స్ ఆధ్వర్యంలో రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో కార్యక్రమాన్ని అంబేద్కర్ చౌరస్తా వద్ద శుక్రవారం నిర్వహించగా, ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, అదనపు ఎస్పీ చంద్రయ్యతో కలిసి జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా ర్యాలీ అంబేద్కర్ చౌరస్తా నుంచి పద్మనాయక కల్యాణ మండపం వరకు నిర్వహించారు. అనంతరం మాదక ద్రవ్యాల దుష్ప్రభావాలు, నష్టాలపై స్కూల్ విద్యార్థులు, సిరిసిల్ల నర్సింగ్ కళాశాల విద్యార్థుల ప్రదర్శనలు అందరినీ ఆలోచింప జేశాయి. డ్రగ్స్ కు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేశారు. వివిధ స్టాళ్లను అతిథులు పరిశీలించి.. వివరాలు అడిగి తెలుసుకున్నారు. పిల్లల భద్రత.. డ్రగ్స్ కు అడ్డుకట్ట సే నో టూ డ్రగ్స్.. సే ఎస్ టూ లైఫ్ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే డ్రగ్స్ రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దుతామని ప్రకటన చేశారని గుర్తు చేశారు. ఇందులో భాగంగా డ్రగ్స్ ను నిర్మూలించేందుకు రాష్ట్రంలో ఈగల్ ఫోర్స్ ఏర్పాటు చేసి విస్తృతంగా దాడులు చేస్తుందని తెలిపారు. యువత, విద్యార్థులకు డ్రగ్స్ తో కలిగే నష్టాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని వివరించారు. యువత సన్మార్గంలో వెళ్లేలా కార్యక్రమాలు చేస్తున్నామని తెలిపారు. యువత, విద్యార్థుల్లు మత్తు పదార్థాల బాట ను వీడండి.. మైదానం బాట పట్టండి అని సీఎం పిలుపునిచ్చారని గుర్తు చేశారు. యువత సన్మార్గంలో నడవాలని పిలుపు నిచ్చారు. ఈగల్ ఫోర్స్ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా డ్రగ్స్ పై దాడులు, డ్రగ్స్ కు వ్యతిరేకంగా ర్యాలీలు, కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని వివరించారు. పోలీస్ శాఖ శాంతి భద్రతల తో పాటు పోలీసులు రోడ్డు భద్రతా చర్యలపై అవగాహన కార్యక్రమాలు చేపట్టారని, హెల్మెట్ ధరించాలని కార్లలో ప్రయాణించే వారు సీటు బెల్ట్ పెట్టుకోవాలని అవగాహన కార్యక్రమాలు నిర్వహించారని, సామాజిక బాధ్యతగా డ్రగ్స్ వ్యతిరేక చర్యలు తీసుకుంటున్నారని అభినందించారు.

డ్రగ్స్ రహిత జిల్లా కోసం కార్యాచరణ

జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. యువత, విద్యార్థులు తమకు నచ్చిన అంశాల్లో రాణించాలని పేర్కొన్నారు. అందరికీ శారీరక, మానసిక ఆరోగ్యం చాలా అవసరమని వివరించారు. దేశంలో యువత ఎక్కువగా ఉన్నారని తెలిపారు. వారందరూ దేశ నిర్మాణంలో భాగస్వామ్యులు కావాలని పిలుపు నిచ్చారు. డ్రగ్స్ కు బానిస కావద్దని పేర్కొన్నారు. యువత, విద్యార్థులు ఖాళీగా ఉండవద్దని, తమకు నచ్చిన అంశాల్లో సమయం కేటాయించాలని సూచించారు. విద్యార్థులు చదువులో.. యువత తాము ఎంచుకున్న రంగం లేదా ఉద్యోగంలో ఉండాలని సూచిం చారు. ఎవరైనా మానసికంగా ఇబ్బంది పడితే సైకాలజిస్ట్ ను సంప్రదించాలని తెలిపారు. డ్రగ్స్ కు బానిస అయిన వారిని జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి లో ఏర్పాటు చేసిన డీ అడిక్షన్ కౌన్సెలింగ్ కేంద్రం కు తరలించాలని సూచించారు. ఈగల్ ఫోర్స్ టోల్ ఫ్రీ నంబర్ 1908, కంట్రోల్ రూం నంబర్ 8712671111, 112 నంబర్ సేవలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ శ్రీధర్ బాబు, డీఎస్పీలు నాగేంద్రచారి, శ్రీనివాసులు, ఎస్బీ డీఎస్పీ వెంకటేశ్వర్లు, జిల్లా రవాణా శాఖ అధికారి శ్రీనివాస్, తహసీల్దార్ మహేష్, సీఐలు, ఆర్ఐలు, ఎస్ఐలు, తదితరులు పాల్గొన్నారు.

ఫోన్ క్లోనింగ్ యాప్‌తో సైబర్ మోసం

- **రూ.6.70 లక్షలు మాయం**

ప్రజానావ, బోధన్ : బోధన్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో సైబర్ మోసగాళ్లు ఫోన్ క్లోనింగ్ యాప్ ద్వారా ఓ వ్యక్తిని భారీగా మోసం చేసిన ఘటన వెలుగులోకి వచ్చింది. బాధితుడి బ్యాంకు ఖాతా నుంచి రూ.6,70,308 నగదును వివిధ దఫాలుగా అక్రమంగా ఇతర ఖాతాలకు బదిలీ చేసినట్లు పోలీసులు వెల్లడించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. బోధన్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధి లోని ఓ గ్రామానికి చెందిన వ్యక్తి తెలియకుండానే తన మొబైల్ ఫోన్‌లో ఫోన్ క్లోనింగ్ యాప్‌ను ఇన్‌స్టాల్ చేసుకున్నాడు. ఈ అవకాశాన్ని వినియో గించుకున్న సైబర్ కేటుగాళ్లు అతని మొబైల్ ఫోన్‌పై పూర్తి నియంత్రణ సాధించి, దూర ప్రాంతం నుంచే ఫోన్‌ను నిర్వహించినట్లు తెలుస్తోంది. అనంతరం బాధితుడి బ్యాంకు లావాదేవీలకు సంబంధించిన ఓటీపీలను తమ ఆధీనంలోకి తీసుకుని, అతని అనుమతి లేకుండానే బ్యాంకు ఖాతాలోని రూ. 6,70,308ను వివిధ దఫాలుగా ఇతర బ్యాంకు ఖాతాలకు బదిలీ చేశారు. బాధితుడి ఫిర్యాదు మేరకు బోధన్ రూరల్ పోలీస్ స్టేషన్‌లో శుక్రవారం కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు ఎస్ఐ రాజశేఖర్ తెలిపారు. ఈ సందర్భంగా బోధన్ రూరల్ సీఐ విజయ్‌బాబు మాట్లాడుతూ ఇటీవల సైబర్ నేరగాళ్లు ఫోన్ క్లోనింగ్, స్క్రీన్ షేరింగ్, రిమోట్ యాక్సెస్ యాప్‌ల ద్వారా ప్రజలను లక్ష్యంగా చేసుకుంటున్నారని హెచ్చరించారు. గుర్తు తెలియని వ్యక్తులు పంపే లింకులు, ఏపీకే ఫైళ్లు లేదా యాప్‌లను ఎట్టి పరిస్థితుల్లోనూ డౌన్‌లోడ్ చేయవద్దని సూచించారు. అలాగే బ్యాంకు ఖాతా వివరాలు, ఏటీఎం పిన్, యూపీఐ పిన్, ఓటీపీ వంటి గోప్యమైన సమాచారాన్ని ఎవరికీ వెల్లడించ రాదని తెలిపారు. ఎవరైనా ఇలాంటి సైబర్ మోసాల కు గురైతే వెంటనే 1930 సైబర్ హెల్ప్‌లైన్‌కు ఫిర్యాదు చేయడంతో పాటు సమీప పోలీస్ స్టేషన్ లేదా సైబర్ క్రైమ్ పోలీసులను సంప్రదించాలని కోరారు. వెంటనే ఫిర్యాదు చేస్తే నష్టపోయిన నగదును నిలిపివేయడం లేదా తిరిగి పొందే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని తెలిపారు. ఈ కేసుకు సంబంధించిన సాంకేతిక ఆధారాలను సేకరిస్తూ నిందితులను గుర్తించేందుకు దర్యాప్తు కొనసాగుతున్నట్లు పోలీసులు వెల్లడించారు.

మతసామరస్యానికి ప్రతీక మొహర్రం

- **పీర్లకు కానుకలు సమర్పించిన భక్తులు**

ప్రజానావ, కరీంనగర్ : కరీంనగర్ శాస్త్రీ రోడ్డులోని జామా మసీదు ఎదురుగా శుక్రవారం రాత్రి నిర్వహించిన మొహర్రం వేడుకలు భక్తిశ్రద్ధలతో పాటు మతసామరస్యానికి ప్రతీకగా నిలిచాయి. హిందూ, ముస్లిం సోదరభావాన్ని ప్రతిబింబిస్తూ పెద్ద సంఖ్యలో ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రత్యేకంగా అలంకరించిన పీర్లను ప్రతిష్ఠించి, హసన్, హుస్సేన్‌ల త్యాగనిరతిని స్మరిస్తూ పాటలు ఆలపించారు. అలాగే ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. మొహర్రం పండుగ సందర్భంగా సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్‌రెడ్డి వేడుకల్లో పాల్గొని దర్శనం చేసుకుని ఆశీర్వచనం తీసుకున్నారు. భక్తులు పీర్లకు కానుకలు సమర్పించి తమ భక్తిని చాటుకున్నారు. చిన్నారులతో కలిసి వచ్చిన కుటుంబాలు మొక్కులు చెల్లించుకున్నారు. మసీదుల వద్ద భక్తులకు షర్బత్ పంపిణీ చేశారు. భారీ పోలీసు బందోబస్తు మధ్య వేడుకలు ప్రశాంతంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో ఎంఐఎం నాయకులు, నగర పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాస్వామ్య పరిరక్షణలో బీఎల్ఏల పాత్ర అత్యంత కీలకం

- **రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

ప్రజానావ, వేములవాడ : ప్రజాస్వామ్య పరిరక్షణలో బీఎల్ఏల పాత్ర అత్యంత కీలకం అని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు.. శుక్రవారం వేములవాడ పట్టణంలోని వేములవాడ రూరల్ మండల మరియు పట్టణపరిధికి చెందిన బూత్ లెవల్ ఏజెంట్లు (బీఎల్ఏలు) ప్రత్యేక ఓటరు జాబితా సవరణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై బీఎల్ఏలకు ఎస్ఐఆర్ ప్రక్రియపై సమగ్ర అవగాహన కల్పించారు.. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు అత్యంత విలువైన హక్కు అని, ప్రతి అర్హుడైన ఓటరు జాబితాలో పేరు నమోదు కావడం, అనర్హుల పేర్లు తొలగించడం, మార్పులు, చేర్పులు, సవరణలు చట్టబద్ధంగా జరిగేలా బీఎల్ఏలు బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారు. ఓటరు జాబితా సవరణ ప్రక్రియలో ఇంటింటికి వెళ్లి ప్రజలకు అవగాహన కల్పించాలని, అవసరమైన పత్రాలను సేకరించి దరఖాస్తులను సక్రమంగా పూర్తి చేయించాలన్నారు.ప్రతి ఓటరు తమ ఓటు పేరు బీఎల్ఓల వద్ద ఉన్న ఓటరు జాబితాలో ఉందో లేదో తప్పనిసరిగా పరిశీలించుకోవాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ సర్పంచులు, నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు సామాజిక బాధ్యతగా గ్రామాల్లో ప్రజలకు ఓటరు జాబితాపై అవగాహన కల్పించాలని తెలిపారు.. ఎన్నికల సంఘం అనుమానాస్పద లేదా పరిశీలన జాబితాలో చేర్చిన ఓట్లకు సంబంధించి ఆయా ఓటర్లకు బీఎల్ఏలు సమాచారం అందించాలని అన్నారు. ఓటరు జాబితాలో ఏదైనా కారణంతో పేరు లేకపోతే, సంబంధిత దరఖాస్తు ఫారాన్ని నింపి గ్రామ, మండల, జిల్లా స్థాయి అధికారులకు సమర్పించేలా ప్రజలకు మార్గనిర్దేశం చేయాలని సూచించారు.. వేములవాడ నియోజకవర్గ పరిధిలో చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేకే బిఆర్ఎస్ పార్టీ వారు అసత్యపు ఆరోపణలో చేస్తున్నారని అన్నారు.. అనునిత్యం అసత్యపు ఆరోపణలు చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టించడానికి చూస్తున్నారని, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు టిఆర్ఎస్ పార్టీ వారు చేస్తున్న ప్రచారాన్ని ఎప్పటికప్పుడు తిప్పి కొట్టాలన్నారు..

కుడా ప్లాట్ల వేలాన్ని రద్దు చేయాలి

- **మాజీ ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్**
- **వేలం ప్రక్రియపై సీబీఐ లేదా ప్రభుత్వ విచారణకు డిమాండ్**
- **అభివృద్ధిపై దృష్టి పెట్టాలని కాంగ్రెస్ ప్రభుత్వానికి సూచన**

ప్రజానావ, హనుమకొండ : ఈ నెల 21న నిర్వహించిన కాకతీయ పట్టణాభివృద్ధి సంస్థ (కుడా) ప్లాట్ల వేలంలో అవకతవకలు జరిగాయని, ఆ వేలాన్ని రద్దు చేసి మళ్లీ నిర్వహించాలని ప్రభుత్వ మాజీ చీఫ్ విప్, మాజీ ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్ డిమాండ్ చేశారు. శుక్రవారం బాలసముద్రంలోని బీఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కుడా పేరిట అభివృద్ధిని పక్కనబెట్టి అవినీతికి తెరలేపారని ఆరోపించా రు. ప్రస్తుతం అన్ని వ్యవహారాలు ఆన్‌లైన్‌లో నిర్వహిస్తున్నప్పటికీ, కుడా ప్లాట్ల వేలం మాత్రం ఆఫ్‌లైన్‌లో నిర్వహించడం అనుమా నాలకు తావిస్తోందని విమర్శించారు. ప్రతిప క్ష పార్టీలపై కేసులు, దాడులు, కూల్చి వేతలు, బెదిరింపుల కంటే ప్రభుత్వం మిగిలిన రెండు న్నరేళ్లలో అభివృద్ధిపై దృష్టి పెట్టాలని సూచిం చారు. వాల్టా చట్టానికి తూట్లు పొడుస్తున్నా రని, వన్యప్రాణి సంరక్షణ చట్టాన్ని కూడా విస్మరిస్తున్నారని ఆరోపించారు. యాదవ్ నగర్ – రెడ్డిపురం మార్గంలోని చెరువును చట్టవిరుద్ధంగా పూడ్చివేస్తున్నారని, దీనివల్ల అక్కడి పక్షులు, జలచరాలు, ఇతర జీవుల మనుగడకు ముప్పు ఏర్పడుతోందని పేర్కొన్నా రు. పేదల ఇళ్ల కూల్చివేతలు కాకుండా నిరుపేదలకు పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నిర్మించిన డబుల్ బెడ్రూం ఇళ్లను పంపిణీ చేయడం సంతోషకరమేనని, అయితే అవి స్థానికంగా ఉన్న అర్హులైన పేదలకు కేటాయించాలని సూచించారు. పేదల ఇళ్లను కూల్చి ఇతర ప్రాంతాల వారిని తరలించే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపించారు. కాంగ్రెస్ నాయకులపై కూడా ఆయన విమర్శలు చేశారు. రెండున్నరేళ్లుగా ఏ అంశం జరిగినా బీఆర్ఎస్‌పైనే ఆరోపణలు చేస్తున్నారని, ప్రజాప్రతినిధులకు ఉండాల్సిన హుందాతనం కనిపించడం లేదన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు, ఆరు గ్యారంటీల అమలును కాంగ్రెస్ ప్రభుత్వం విస్మరించిందని విమర్శిం చారు. ఈ సందర్భంగా కుడా మాజీ చైర్మన్ మర్రి యాదవ రెడ్డి మాట్లాడుతూ.. గతంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కాళోజీ కళాక్షేత్ర నిర్మాణం కోసం వేరే స్థలాన్ని పరిశీలించారని, అనంతరం ప్రస్తుత కుడా స్థలంలో నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. బాలసముద్రం ప్రెస్ క్లబ్ వెనుక ఉన్న స్థలాన్ని మున్సిపాలిటీ కుడాకు అప్పగించిందని, ఆ స్థలాన్నే ఇటీవల వేలం వేశారని పేర్కొన్నారు. బహిరంగ మార్కెట్లో ఆ స్థలానికి గజం ధర సుమారు రూ.1.50 లక్షల వరకు ఉండగా, కేవలం రూ.66 వేలకే వేలం నిర్వహించారని ఆరోపించారు. కొంతమంది సిండికేట్‌గా మారి తక్కువ ధరలకు ప్లాట్లు దక్కించుకు న్నారని, నిర్ణయించిన ధర కంటే ఐదు ప్లాట్లు కేవలం వెయ్యి నుంచి రెండు వేల రూపాయల అదనపు ధరలకే అమ్ముడయ్యా యని తెలిపారు. ఈ ప్రక్రియ వల్ల కుడాకు రూ.50 కోట్ల వరకు నష్టం జరిగిందని ఆరోపిం చారు. కుడా చైర్మన్, వైస్ చైర్మన్, అధికారులు దీనిపై సమాధానం చెప్పాలని డిమాండ్ చేశా రు. ప్లాట్ల వేలంపై సీబీఐ లేదా ప్రభుత్వ స్థాయి విచారణ జరిపించాలని కోరారు. నిబంధన లకు విరుద్ధంగా అవినీతితో నిర్వహించారని ఆరోపిస్తున్న ఈ వేలాన్ని రద్దు చేయకపోతే ప్రజా ఉద్యమంతో పాటు దశలవారీ ఆందోళ నలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్య క్రమంలో మాజీ డిప్యూటీ మేయర్ సిరాజు ద్దీన్, మాజీ కార్పొరేటర్లు, బీఆర్ఎస్ నాయకులు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

డ్రగ్స్‌పై జాగిలాల కన్ను

- **బస్టాండ్‌లు, కిరాణా దుకాణాల్లో విస్తృత తనిఖీలు**

ప్రజానావ, జగిత్యాల : మత్తు పదార్థాల నిర్మూలనపై జగిత్యాల పోలీసులు ప్రత్యేక దృష్టి సారించారు. జిల్లాలో మత్తు పదార్థాల విక్రయాలు, వినియోగాన్ని అరికట్టే లక్ష్యంతో కిరాణా దుకాణాలు, ప్రజలు అధికంగా రద్దీగా ఉండే ప్రాంతాల్లో పోలీస్ డాగ్ స్క్వాడ్‌తో కలిసి ప్రత్యేక తనిఖీలు నిర్వహిస్తున్నారు. జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు పోలీసులు ఈ తనిఖీలు చేపట్టినట్లు తెలిపారు. ఇందులో భాగంగా జగిత్యాల ఆర్టీసీ బస్టాండ్‌లో ఏఎన్ఎల్ సర్వీస్‌కు సంబంధించిన పలు పార్శిళ్లు, ప్యాకింగ్‌లను తనిఖీ చేశారు. అలాగే కిరాణా దుకాణాల్లో విక్రయిస్తున్న చిన్నారులు వినియోగించే చాక్లెట్లు సహా ఇతర వస్తువులను కూడా క్షుణ్ణంగా పరిశీలించారు. మత్తు పదార్థాల అక్రమ రవాణా, విక్రయాలను పూర్తిగా అరికట్టాలనే లక్ష్యంతో ఈ ప్రత్యేక తనిఖీలు కొనసాగిస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు.

కొత్తపల్లి ఘటనపై విచారణ

- **దళితుల ఫిర్యాదు మేరకు ఘటన స్థలం పరిశీలన**
- **ఇరు వర్గాల నుంచి వివరాల సేకరణ**

ప్రజానావ, తిమ్మాపూర్ : కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలంలోని కొత్తపల్లి గ్రామంలో ఇటీవల చోటుచేసుకున్న ఘటనపై దళితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కరీంనగర్ రూరల్ ఏసీపీ విజయ్‌కుమార్ శుక్రవారం విచారణ చేపట్టారు. ఈ నెల 22న గ్రామంలో నిర్వహించిన ఎల్లమ్మ బోనాల సందర్భంగా గ్రామస్తులందరూ సమీపంలోని ఆలయానికి వెళ్లిన సమయంలో రెండు వర్గాల మధ్య వివాదం చోటుచేసుకున్నట్లు సమాచారం. మొదట చిన్న స్థాయిలో ప్రారంభమైన ఈ ఘటన క్రమంగా ఉద్రిక్తంగా మారి పోలీస్ స్టేషన్ వరకు వెళ్లే పరిస్థితి ఏర్పడింది. ఈ నేపథ్యంలో తమను అవమానించారని ఆరోపిస్తూ దళితులు గురువారం ఎల్ఎండి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు అందుకున్న పోలీసులు ఘటనపై దర్యాప్తు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఘటన స్థలాన్ని పరిశీలించిన ఏసీపీ విజయ్‌కుమార్, ఇరు వర్గాల నుంచి వివరాలను సేకరించారు. ఫిర్యాదుకు సంబంధించిన సాక్ష్యాలు, ఆధారాలను పరిశీలించడంతో పాటు సంబంధిత వ్యక్తులను విచారించినట్లు పోలీసులు తెలిపారు. ఈ విచారణలో ఎస్సై సయ్యద్ అన్వర్ పాల్గొన్నారు.

నేడు వరంగల్‌లో జాబ్ మేళా

- **5 వేల ఉద్యోగాల భర్తీకి అవకాశం**
- **సద్వినియోగించుకోనున్న యువతీ, యువకులు**

ప్రజానావ, వరంగల్ : నిరుద్యోగ యువతీ యువకులకు ప్రైవేట్ రంగంలో ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ఈ నెల 27న వరంగల్‌లో మెగా జాబ్ మేళా నిర్వహించనున్నట్లు జిల్లా ఉపాధి అధికారి ఒక ప్రకటనలో తెలిపారు. నేషనల్ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఎన్ఎస్డీసీ) ఆధ్వర్యంలో 'వరంగల్ కౌశల్ మహోత్సవ్' పేరుతో జాబ్ మేళా నిర్వహిస్తున్న ట్లు వెల్లడించారు. వరంగల్‌లోని కాకతీయ ఇనిస్టి ట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (కిట్స్) కళాశాల ప్రాంగణంలో శనివారం ఉదయం 9 గంటల నుంచి జాబ్‌మేళా ప్రారంభం కానుందని, ప్రముఖ ప్రైవేట్ సంస్థలు పాల్గొని సుమారు 5 వేల ఉద్యోగాల భర్తీ చేపట్టనున్నట్లు తెలిపారు. అర్హత, ఆసక్తి కలిగిన నిరుద్యోగ యువతీ యువకులు తమ బయోడేటా, విద్యార్హతల ధ్రువపత్రాల జిరాక్స్ ప్రతులతో హాజరు కావాలని సూచించారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఉద్యోగాలు పొందాలని కోరారు. ప్రైవేట్ రంగంలో ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న యువతకు మంచి అవకాశంగా నిలవనుందన్నారు.

టీసీ ఎఫ్ఎంసీజీకి పెరుగుతున్న ఆదరణ

- రూ. 37 వేల కోట్లకు చేరిన వినియోగదారుల ఖర్చు
- ఏడాదిలోనే 100 కొత్త ఉత్పత్తుల విడుదల
- 28 కోట్ల కుటుంబాలకు చేరిక

న్యూఢిల్లీ: ఐటీసీ ఎఫ్ఎంసీజీ ఉత్పత్తులకు దేశీయ మార్కెట్లో ఆదరణ మరింత పెరుగుతోంది. 2025–26 ఆర్థిక సంవత్సరంలో కంపెనీ ఉత్పత్తులపై వినియోగదారులు చేసిన మొత్తం వ్యయం 8.8 శాతం పెరిగి దాదాపు రూ. 37 వేల కోట్లకు చేరినట్లు ఐటీసీ తాజా వార్షిక నివేదిక వెల్లడించింది. గత మూడు ఆర్థిక సంవత్సరాలుగా ఐటీసీ ఎఫ్ఎంసీజీ విభాగం వినియోగదారుల ఆదరణను నిలకడగా పెంచుకుంటోంది. 2022–23లో దాదాపు రూ. 29 వేల కోట్లుగా ఉన్న వినియోగ వ్యయం, 2023–24లో 12 శాతం పెరిగి రూ. 32,500 కోట్లకు చేరింది. అనంతరం 2024–25లో మరో 4.6 శాతం వృద్ధితో రూ. 34 వేల కోట్లకు చేరగా, తాజాగా 2025–26లో అది రూ. 37 వేల కోట్ల స్థాయిని అందుకుంది. వృద్ధి వేగం కొంత తగ్గినప్పటికీ, 2022–23 నుంచి 2024–25 మధ్య రెండేళ్లలోనే వినియోగదారుల వ్యయం దాదాపు రూ. 5 వేల కోట్లు పెరగడం కంపెనీ బ్రాండ్లపై వినియోగదారుల విశ్వాసాన్ని ప్రతిబింబిస్తోందని నివేదిక పేర్కొంది.

సిగరేట్ల వ్యాపారానిదే ప్రధాన వాటా

ఆహార ఉత్పత్తులు, వ్యక్తిగత సంరక్షణ, విద్యా సామగ్రి, అగ్గిపెట్టెలు, అగరుబత్తులు తదితర విభాగాల్లో ఐటీసీకి 30 ప్రముఖ బ్రాండ్లు ఉన్నాయి. 2025–26 ఆర్థిక సంవత్సరంలో లక్ష మార్కెట్ల అవసరాలకు అనుగుణంగా దాదాపు 100 కొత్త ఉత్పత్తులను కంపెనీ మార్కెట్‌లోకి తీసుకొచ్చింది. వినియోగదారులు కంపెనీ ఉత్పత్తుల కొనుగోలుపై ఖర్చు చేసే మొత్తం విలువను, విక్రయ ఆదాయంతో పాటు పంపిణీదారుల మార్జిన్లు, పన్నులు కలిపి వినియోగ వ్యయంగా లెక్కిస్తున్నట్లు కంపెనీ వివరించింది. 2025–26లో ఐటీసీ ఎఫ్ఎంసీజీ వ్యాపారం రూ. 24,209.75 కోట్ల ఆదాయాన్ని నమోదు చేసి, గత ఏడాదితో పోలిస్తే 10.1 శాతం వృద్ధిని సాధించింది. అయితే కంపెనీ మొత్తం ఆదాయంలో ఇప్పటికీ సిగరెట్ల వ్యాపారమే ప్రధాన వాటాను కలిగి ఉంది. ఉత్పత్తులు, సేవల విక్రయాల ద్వారా వచ్చిన రూ. 80,867.49 కోట్ల స్థూల ఆదాయంలో సిగరెట్ల విభాగం రూ. 37,099.65 కోట్లు, అంటే 45.9 శాతం వాటాను అందించింది.

వెనిజులాకు భారత్ అండ

- భూకంప బాధితుల కోసం 'ఆపరేషన్ అమిస్తాద్' ప్రారంభం
- రెండు సీ–17 విమానాల్లో బయల్దేరిన 41మంది సభ్యుల బృందం
- ఫీల్డ్ ఆస్పత్రి, 35 టన్నులకుపైగా సహాయక సామగ్రి తరలింపు

INDIAN MEDICAL FIELD HOSPITAL

న్యూఢిల్లీ: భారీ భూకంపంతో తీవ్రంగా నష్టపోయిన వెనిజులాకు మానవతా సహాయం అందించేందుకు భారత్ 'ఆపరేషన్ అమిస్తాద్'ను ప్రారంభించింది. ఇందులో భాగంగా భారత వైమానిక దళానికి చెందిన రెండు సీ–17 గ్లోబ్‌మాస్టర్ విమానాలు శుక్రవారం సహాయక సామగ్రి, వైద్య పరికరాలు, ప్రత్యేక వైద్య బృందంతో వెనిజులాకు బయల్దేరాయి. ఈ క్లిష్ట సమయంలో వెనిజులా ప్రభుత్వం, ప్రజలకు భారత్ అండగా నిలుస్తుందని విదేశాంగ మంత్రిత్వ శాఖ (ఎంఈఏ) ప్రకటించింది. ఆపరేషన్ అమిస్తాద్‌లో భాగంగా 41 మంది సభ్యులతో కూడిన ప్రత్యేక సహాయక బృందాన్ని వెనిజులాకు పంపించారు. అనుభవజ్ఞులైన సహాయక సిబ్బంది, వైద్య నిపుణులతో కూడిన ఈ బృందం అక్కడి అధికారులతో సమన్వయం చేసుకుంటూ గాలింపు, సహాయక చర్యలు, అత్యవసర వైద్య సేవలు, విపత్తు నిర్వహణ కార్యక్రమాల్లో పాల్గొననుంది.

ఫీల్డ్ ఆస్పత్రి.. భారీగా సహాయక సామగ్రి

భారత వైమానిక దళ విమానాల్లో భారత సైన్యానికి చెందిన స్వయం సమృద్ధి కలిగిన ఫీల్డ్ ఆస్పత్రి యూనిట్‌తో పాటు హెచ్ఏడీఆర్ (హ్యూమానిటేరియన్ అసిస్టెన్స్ అండ్ డిజాస్టర్ రిలీఫ్) ప్యాలెట్లు, 30 టన్నుల సహాయక సామగ్రి, ఆరు టన్నుల మందులు, వైద్య పరికరాలు, రెండు 'భీష్మ్ క్యూబ్' పోర్టబుల్ ఆస్పత్రులను తరలించారు. విపత్తు ప్రభావిత ప్రాంతాల్లో అత్యవసర వైద్య సేవలు అందించడంలో ఇవి కీలకంగా ఉపయోగపడనున్నాయి. ఈ సందర్భంగా విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ 'ఎక్స్' వేదికగా స్పందిస్తూ, వెనిజులాలో భూకంపానంతర సహాయక చర్యలకు మద్దతుగా అత్యవసర సహాయంతో రెండు సీ–17 గ్లోబ్‌మాస్టర్ విమానాలు బయల్దేరాయని తెలిపారు. భారత సైన్యానికి చెందిన ఫీల్డ్ ఆస్పత్రి, 35 టన్నులకుపైగా సహాయక సామగ్రి, మందులు, వైద్య పరికరాలు, భీష్మ్ క్యూబ్‌లు ఈ మిషన్‌లో భాగమని పేర్కొన్నారు. వెనిజులా ప్రజలకు అవసరమైన అన్ని విధాలా సహకారం అందించేందుకు భారత్ కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. ఇదిలా ఉంటే భూకంపంలో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు భారత్ ప్రగాఢ సానుభూతి తెలిపింది. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ, అవసరమైతే మరింత సహాయం అందించేందుకు కూడా సిద్ధంగా ఉన్నామని విదేశాంగ మంత్రిత్వ శాఖ పేర్కొంది. వెనిజులా ప్రభుత్వంతో నిరంతరం సమన్వయం కొనసాగిస్తూ అవసరమైన మద్దతు అందిస్తామని స్పష్టం చేసింది.

589కు చేరిన మృతుల సంఖ్య

బుధవారం సాయంత్రం వెనిజులాలో సంభవించిన 7.2, 7.5 తీవ్రతల రెండు భూకంపాలు గత శతాబ్దంలో నమోదైన అత్యంత శక్తివంతమైన ప్రకంపనల్లో ఒకటిగా నిలిచాయి. ఈ విపత్తులో ఇప్పటివరకు 589 మంది మృతి చెందగా, 2,980 మంది గాయపడినట్లు ఆ దేశ తాత్కాలిక అధ్యక్షురాలు డెల్సీ రోడ్రిగ్స్ వెల్లడించారు. వేలాది మంది గల్లంతైనట్లు సమాచారం ఉండటంతో మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని అధికారులు భావిస్తున్నారు.

దర్యాప్తు చేపట్టాల్సిందే..

- రామాలయ విరాళాలపై సుప్రీం పర్యవేక్షణలో విచారణ జరపాలి
- డ్రైవర్‌ను అరెస్టు చేసి, అసలు నిందితులను వదిలిపెట్టారు
- ట్రస్ట్ ఖాతాలపై బహిరంగ ఆడిట్‌కు కాంగ్రెస్ నేత హర్షవర్ధన్ సప్కాల్ డిమాండ్

ముంబై: అయోధ్య శ్రీరామాలయానికి భక్తులు సమర్పించిన విరాళాల దుర్వినియోగం ఆరోపణలపై సుప్రీంకోర్టు పర్యవేక్షణలో నిష్పక్షపాత దర్యాప్తు చేపట్టాలని మహారాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడు హర్షవర్ధన్ సప్కాల్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ వ్యవహారంలో అసలు బాధ్యులను భారతీయ జనతా పార్టీ, రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ కాపాడుతున్నాయని ఆయన ఆరోపించారు. రామాలయ విరాళాల వ్యవహారంపై దర్యాప్తు ప్రారంభమైన తర్వాత శ్రీరామ జన్మభూమి తీర్థక్షేత్ర ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి చంపత్‌రాయ్, ట్రస్టీ అనిల్ మిశ్రా తమ పదవులకు రాజీనామా చేసినప్పటికీ, వారిపై ఇప్పటివరకు ఎలాంటి క్రిమినల్ కేసులు నమోదు చేయలేదని సప్కాల్ విమర్శించారు. విరాళాల లెక్కింపులో పాల్గొన్న కొందరు ఉద్యోగులు, చంపత్‌రాయ్‌కు సంబంధించిన ఓ డ్రైవర్‌ను మాత్రమే అరెస్టు చేశారని, అయితే ప్రధాన నిందితులుగా భావిస్తున్న వారిని విచారణ నుంచి తప్పించారని ఆరోపించారు. బీజేపీ, ఆర్ఎస్ఎస్ నాయకులు రాజకీయ ప్రయోజనాల కోసం శ్రీరాముడి పేరును, హిందుత్వాన్ని వినియోగిస్తున్నారని, ఇప్పుడు రామాలయ విరాళాల దుర్వినియోగ ఆరోపణలపై మాత్రం మౌనం వహిస్తున్నారని విమర్శించారు. ఇలాంటి పరిస్థితుల్లో శ్రీరాముడి పేరును ప్రస్తావించే నైతిక హక్కు వారికి లేదని వ్యాఖ్యానించారు.

ఎనిమిది మంది అరెస్టు

ఇదిలా ఉండగా, అయోధ్య రామాలయానికి వచ్చిన విరాళాల దుర్వినియోగం కేసులో నమోదైన ఎఫ్ఐఆర్‌కు సంబంధించి ఇప్పటికే ఎనిమిది మందిని అరెస్టు చేసినట్లు ఉన్నతాధికారులు వెల్లడించారు. ట్రస్ట్ సభ్యుడు కృష్ణమోహన్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు, ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రత్యేక దర్యాప్తు బృందం సమర్పించిన ప్రాథమిక నివేదికలోని సిఫార్సుల ఆధారంగా తదుపరి చర్యలు చేపట్టినట్లు తెలిపారు.

లెక్కలు బహిర్గతం చేయాలి

దేశవ్యాప్తంగా భక్తులు అయోధ్య రామాలయ నిర్మాణం కోసం బంగారం, వెండి ఇటుకలు, వజ్రాభరణాలు, నగదు సహా విలువైన విరాళాలు సమర్పించినప్పటికీ, వాటి పూర్తి లెక్కలను ట్రస్ట్ ఇప్పటివరకు ప్రజల ముందుంచలేదని సప్కాల్ ఆరోపించారు. సింధీ సమాజానికి చెందిన భక్తులు సుమారు 200 కిలోల వెండి ఇటుకలను విరాళంగా అందించినప్పటికీ, వారికి రసీదులు ఇవ్వలేదని పేర్కొన్నారు. అలాగే నగదు విరాళాలు, ఇతర విలువైన కానుకలకు సంబంధించిన పూర్తి వివరాలను కూడా ట్రస్ట్ వెల్లడించలేదని అన్నారు. ఈ వ్యవహారంలో నమోదైన ఎఫ్ఐఆర్‌లో ఆరోపణల తీవ్రతకు తగిన కఠినమైన చట్టపరమైన సెక్షన్లు నమోదు చేయలేదని సప్కాల్ విమర్శించారు. అందువల్ల సుప్రీంకోర్టు పర్యవేక్షణలో స్వతంత్ర దర్యాప్తు జరిపించడంతో పాటు, శ్రీరామ జన్మభూమి తీర్థక్షేత్ర ట్రస్ట్ ఆర్థిక లావాదేవీలపై బహిరంగ ఆడిట్ నిర్వహించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.

ఆన్‌లైన్‌లోనూ నమోదు చేసుకోవచ్చు

- సర్ ప్రక్రియపై కీలక ప్రకటన

న్యూఢిల్లీ, : తెలంగాణలో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ సర్వే ప్రక్రియ గురువారం నుంచి ప్రారంభమైంది. జులై 24 వరకు దీనిని నిర్వహించాలని ఈసీ నిర్ణయించింది. ఈ ప్రక్రియల భాగంగా బూత్ లెవల్ ఆఫీసర్లు(బీఎల్‌వోలు) ఇంటింటికి వెళ్లి ఎన్యూమరేషన్ ఫారాలను అందిస్తున్నారు. ఓటర్లు వీటికి పూర్తి చేసిన తర్వాత బీఎల్‌వోలకు అందించాల్సి ఉంటుంది. ఎన్యూమరేషన్ ఫారంలు అందించిన రెండు, వడు రోజుల తర్వాత బీఎల్‌వోలు మళ్లీ ఇంటింటికి వెళ్లి ఈ ఫారాలను స్వీకరిస్తారు. తెలుగులో కూడా ఈ పత్రాలు ఉంటాయి. దీంతో నిర్లక్ష్యరాస్యులు కూడా సులువుగా అర్థం చేసుకుని ఫారం నింపవచ్చు. ప్రతీ రోజు 50 ఇళ్లకు వెళ్లి బీఎల్‌వోలు ఈ దరఖాస్తులను అందించాల్సి ఉంటుంది. గుడవు తేదీలోపు ప్రక్రియను పూర్తి చేయాలని బీఎల్‌వోలకు ఆదేశాలు వెళ్లాయి. దీంతో బీఎల్‌వోలు ఇంటింటికి వెళ్లి ఈ ప్రక్రియ వేగవంతంగా పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటున్నారు. ఎస్ఐఆర్ ప్రక్రియలో ఎలాంటి ఇబ్బందులు చోటుచేసుకోకుండా పారదర్శకంగా నిర్వహించాలని అధికారులు చూస్తున్నారు. ఎలాంటి విమర్శలు రాకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. తెలంగాణలో మొత్తం 3,38,26,448 మంది ఓటర్లు ఉన్నారు. వీరందరికి బీఎల్‌వోలు అందించాలి. అనతరం ఓటర్లు వాటిని పూర్తి చేసి తిరిగి అందించాలి. జులై 24వ తేదీలోపు వీటిని ఓటర్లందరూ అందించాల్సి ఉంటుంది. అయితే ఆఫ్‌లైన్‌లోనే కాకుండా ఆన్‌లైన్‌లో కూడా ఎన్యూ మరేషన్ ఫారం నింపవచ్చు. ఈ విషయం చాలా మందికి తెలియక ఆన్‌లైన్ సౌకర్యం ఉపయోగించు కోలేకపోతున్నారు. ఎవ్యనరేషన్ పత్రాలను ఈసీ వెబ్‌సైట్ ద్వారా సమర్పించవచ్చు. మొబైల్ నెంబర్ ద్వారా ఓటీపీతో లాగిన్ అయ్యి సులువుగా ఫారం నింపవచ్చు. ఆఫ్‌లైన్ లేదా ఆన్లైన్.. ఈ రెండిటిల్లో ఏ విధానం ద్వారా అయినా సమర్పించవచ్చు.

యూసీసీపై రాజకీయ రగడ

- ప్రతిపక్షాన్ని అణచివేసేందుకే కొత్త చట్టాలు: మహువా మొయిత్రా
- నేరాలను అరికట్టేందుకే చట్టాలు.. భయపడుతోంది తృణమూలే: బీజేపీ

కోల్‌కతా: పశ్చిమ బెంగాల్‌లో ప్రతిపాదిత ఉమ్మడి పౌర స్మృతి (యూసీసీ), శాంతిభద్రతలకు సంబం ధించిన కొత్త బిల్లులపై అధికార, ప్రతిపక్షాల మధ్య రాజకీయ విమర్శలు తీవ్రస్థాయికి చేరాయి. ప్రతిపక్షా న్ని బెదిరించి నిర్మూలించేందుకే ఈ చట్టాలను తీసుకొస్తున్నారని తృణమూల్ కాంగ్రెస్ ఎంపీ మహువా మొయిత్రా ఆరోపించగా, రాష్ట్రంలో శాంతిభద్ర తలను బలోపేతం చేయడానికే ఈ చట్టాలను ప్రవేశపెడుతున్నామని బీజేపీ స్పష్టం చేసింది. ఇదిలాఉంటే పార్టీ అధినేత మమతా బెనర్జీ నివాసంలో జరిగిన సమావేశం అనంతరం మహువా మొయిత్రా మీడియాతో మాట్లాడుతూ, తృణమూల్ కాంగ్రెస్‌ను గ్రామస్థాయి నుంచి బలహీనపరిచేందుకు ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ అమలు చేస్తోందని ఆరోపిం చారు. పార్టీ కార్యకర్తలు సమావేశాలు, ర్యాలీలు నిర్వహిస్తే తప్పుడు కేసులు పెట్టి, పోలీసుల ద్వారా వేధిస్తున్నారని విమర్శించారు. జూలై 21న జరిగే తృణమూల్ అమరవీరుల దినోత్సవ సభను ఎట్టి పరిస్థితుల్లోనూ విజయవంతంగా నిర్వహిస్తా మని, పార్టీ కార్యకర్తలు భయపడాల్సిన అవసరం లేదని పిలుపునిచ్చారు.

కొత్త బిల్లుపై తీవ్ర అభ్యంతరాలు

ప్రభుత్వం తీసుకొస్తున్న పశ్చిమ బెంగాల్ ప్రజా భద్రత, సంఘవ్యతిరేక కార్యకలాపాల నియంత్రణ బిల్లు–2026పై మహువా మొయిత్రా తీవ్ర అభ్యం తరం వ్యక్తం చేశారు. ఈ బిల్లు గతంలో అమల్లో ఉన్న మీసా, ప్రస్తుతం అమల్లో ఉన్న చట్టాల కంటే మరింత కఠినంగా ఉందని ఆరోపించారు. బీజేపీ ప్రభుత్వం ప్రస్తుత బడ్జెట్ సమావేశాల్లో భాగంగా సోమవారం రాష్ట్ర అసెంబ్లీలో ఉమ్మడి పౌర స్మృతి బిల్లును ప్రవేశపెట్టేందుకు సిద్ధమైంది. వీటిలో ఒకటి ప్రస్తుతం అమల్లో ఉన్న పబ్లిక్ ఆర్డర్ నిర్వహణ చట్టం–1972కు సవరణలు ప్రతిపాది స్తుండగా, మరొకటి సంఘవ్యతిరేక కార్యకలాపాల నియంత్రణ కోసం కొత్త చట్టంగా తీసుకురానున్నారు. మరోవైపు మహువా మొయిత్రా ఆరోపణలను బీజేపీ పూర్తిగా ఖండిం చింది. తృణమూల్ కాంగ్రెస్ అధికా రాన్ని కోల్పో యిన తర్వాత భయాందోళన సృష్టించే ప్రయత్నం చేస్తోందని ఆరోపించింది.

సెప్టిక్ ట్యాంక్‌లో విషవాయువు

- ముగ్గురు కార్మికుల మృతి
- ఢిల్లీ శివారు ముండ్కాలో విషాదం
- భద్రతా నిబంధనల ఉల్లంఘనపై కేసు
- ఫ్యాక్టరీ యజమాని, కాంట్రాక్టర్ సహా ముగ్గురి అరెస్టు

న్యూఢిల్లీ: ఢిల్లీ శివారులోని ముండ్కా పారిశ్రామిక ప్రాంతంలో ఓ ఫ్యాక్టరీలో సెప్టిక్ ట్యాంక్‌ను శుభ్రం చేస్తున్న సమయంలో విషవాయువు పీల్చి ముగ్గురు కార్మికులు మృతిచెందిన విషాద ఘటన చోటుచేసుకుంది. ఈ ఘటనలో నిర్లక్ష్యం వహించినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న ఫ్యాక్టరీ యజమాని, అతని సహచరుడు, కాంట్రాక్టర్‌ను పోలీసులు అరెస్టు చేశారు. ఢిల్లీ అగ్నిమాపక శాఖ వివరాల ప్రకారం, శుక్రవారం మధ్యాహ్నం 12.03 గంటలకు ముండ్కా ఇండస్ట్రియల్ ఏరియాలోని ఓ ఫ్యాక్టరీ సెప్టిక్ ట్యాంక్‌లో ముగ్గురు వ్యక్తులు చిక్కుకుపోయారని సమాచారం అందింది. వెంటనే పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకు న్నారు. మార్వా ప్రింటర్స్ సంస్థ తమ ఫ్యాక్టరీలోని సెప్టిక్ ట్యాంక్ శుభ్రపరిచే పనులను నంగ్లోయ్‌కు చెందిన కాంట్రాక్టర్ నీరజ్‌కు అప్పగించినట్లు దర్యా ప్తులో వెల్లడైంది. నీరజ్‌తో పాటు ముగ్గురు కార్మికులు ట్యాంక్‌లోకి దిగిన సమయంలో విషవాయువు ప్రభావానికి గురై అపస్మారక స్థితిలోకి వెళ్లి ప్రాణాలు కోల్పోయారు. ప్రాణాలు కోల్పోయిన వారిలో ఢిల్లీలోని సుల్తాన్‌పురి ప్రాంతానికి చెందిన అరుణ్ (25), సందీప్ (32), చంద్ (42)గా పోలీసులు గుర్తించారు. విషవాయువు పీల్చడం వల్లే వారు ట్యాంక్‌లోనే స్పృహ కోల్పోయి మృతిచెందినట్లు ప్రాథమిక విచారణలో తేలింది.

ఆలస్యమైన సహాయక చర్యలు

ఘటన సమాచారం అందుకున్న వెంటనే రెండు అగ్నిమాపక వాహనాలను పంపించినప్పటికీ, మార్గమధ్యలో తీవ్ర ట్రాఫిక్ కారణంగా సహాయక చర్యలు ఆలస్యమయ్యాయి. దీంతో మరో అగ్నిమాపక వాహనా న్ని తిక్రీ మార్గం ద్వారా పంపించారు. అనంతరం సిబ్బంది ముగ్గురినీ ట్యాంక్‌లో నుంచి బయటకు తీసినా అప్పటికే వారు మృతిచెందినట్లు నిర్ధారించా రు. మృతదేహాలను మంగోల్‌పురిలోని సంజయ్ గాంధీ మెమోరియల్ ఆస్పత్రికి తరలించి పోస్టుమా ర్టం నిర్వహిస్తున్నారు. ఈ ఘటనపై భారతీయ న్యా య సంహిత (బీఎన్ఎస్)లోని నిర్లక్ష్యంతో మరణానికి కారణమైన నిబంధనలతో పాటు మాన్యువల్ స్కావెంజర్ల నియామక నిషేధ, పునరావాస చట్టం, ఎస్సీ, ఎస్టీ అత్యాచార నిరోధక చట్టంలోని సంబంధిత సెక్షన్ల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

ప్రధాన్ రాజీనామాకు దేశవ్యాప్త ఉద్యమం

- కేంద్ర విద్యాశాఖ మంత్రికి వ్యతిరేకంగా 'ప్రధాన్ గో బ్యాక్' ప్రచారం
- జూన్ 28న జంతర్‌మంతర్‌లో నిరసనకు పిలుపు

Krantikari Yuva Sangathan
KYS
SCRAP NTA!
KYS
Krantikari Yuva Sangathan
केंद्रीय
शिक्षा
मंत्री
इस्तीफ़ा दो
क्रांतिकारी युवा संगठन (KYS)

న్యూఢిల్లీ: కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలనే డిమాండ్‌ను మరింత ఉధృతం చేస్తూ 'కాక్‌రోచ్ జనతా పార్టీ' (సీజేపీ) వ్యవస్థాపకుడు అభిజీత్ దిప్కే దేశవ్యాప్తంగా 'ప్రధాన్ గో బ్యాక్' ఉద్యమాన్ని శుక్రవారం ప్రకటించారు. జూన్ 28న ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద నిర్వహించే నిరసనలో విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, రైతు సంఘాలు, పౌర సమాజ సంస్థలు పెద్దఎత్తున పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. జూన్ 29 నుంచి ప్రముఖ సామాజిక కార్యకర్త, విద్యావేత్త సోనమ్ వాంగ్‌చుక్ కూడా జంతర్‌మంతర్‌లో నిరసనలో పాల్గొని నిరవధిక నిరాహార దీక్ష చేపడతారని దిప్కే తెలిపారు. అయితే ఉద్యమ కార్యాచరణకు సంబంధించిన పూర్తి వివరాలను వెల్లడించలేదు. ఈ సందర్భంగా దీప్కే మాట్లాడుతూ నీట్ ప్రశ్నపత్రం లీక్ సహా పరీక్షల అవకతవకలపై ధర్మేంద్ర ప్రధాన్ ఇప్పటివరకు ఎలాంటి బాధ్యత తీసుకోలేదని ఆరోపించారు. విద్యార్థుల ఆత్మహత్యలకు ఎవ్వరూ జవాబుదారీగా నిలవకపోవడం దురదృష్టకరమని, ఇప్పటికే 20 మంది విద్యార్థులు ప్రాణాలు కోల్పోయిన నేపథ్యంలో ఒక విద్యావేత్త నిరాహార దీక్షకు దిగాల్సిన పరిస్థితి ఏర్పడిందని అన్నారు. ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని, లేదంటే విద్యార్థుల మరణాలకు ఆయననే బాధ్యుడిగా ప్రజలు భావిస్తారని పేర్కొన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ తక్షణమే ప్రధాన్‌తో రాజీనామా చేయించాలని, లేకపోతే ఆయన కూడా ఈ వ్యవహారానికి ప్రత్యక్ష బాధ్యత వహించాల్సి ఉంటుందని విమర్శించారు.

విద్యార్థుల కుటుంబాలకు నష్టపరిహారం

ఆత్మహత్యలకు పాల్పడిన విద్యార్థుల కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.1 కోటి చొప్పున పరిహారం చెల్లించాలని సీజేపీ డిమాండ్ చేసింది. ప్రధాన్ రాజీనామాతోనే ప్రజల ఆగ్రహం పూర్తిగా చల్లారదని, అయితే జవాబుదారీతనానికి అది తొలి అడుగు అవుతుందని దిప్కే అన్నారు. జంతర్‌మంతర్‌లో ఆందోళన చేస్తున్న తమ కార్యకర్తలపై కొందరు దాడులు చేసినప్పటికీ పోలీసులు తగిన చర్యలు తీసుకోలేదని దిప్కే ఆరోపించారు. నిరసనకారులకు ఆహారం తీసుకొచ్చిన వారిని కూడా వేధిస్తున్నారని, ఈ ఘటనల వెనుక ముందస్తు కుట్ర ఉందనే అనుమానం వ్యక్తం చేశారు. దాడులకు పాల్పడిన వారిపై హత్యాయత్నం కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. సీజేపీ ప్రతినిధి సౌరవ్ దాస్ మాట్లాడుతూ, తీవ్రంగా గాయపడిన తమ వాలంటీర్‌పై జరిగిన దాడిలో నిందితులపై పోలీసులు తగిన సెక్షన్లు నమోదు చేయలేదని ఆరోపించారు.

కేక్‌తో రాజీనామా డిమాండ్

ధర్మేంద్ర ప్రధాన్ పుట్టినరోజు సందర్భంగా సౌరవ్ దాస్, విజేత దహియా, ఆశుతోష్ రాంకా కలిసి కర్తవ్యభవన్‌లోని విద్యాశాఖ కార్యాలయానికి కేక్ తీసుకెళ్లినా లోపలికి అనుమతించలేదన్నారు. పుట్టినరోజు కానుకగా మీరు మాకు రాజీనామా ఇవ్వండి అంటూ వారు ప్రతీకాత్మకంగా డిమాండ్ చేశారు. మరోవైపు సీజేపీలో వైష్ణవి గౌర్, ఆఫ్రీన్ నవాజ్, దీపక్ బలియాన్, రత్నా సింగ్‌లను కొత్త అధికార ప్రతినిధులుగా నియమించినట్లు సౌరవ్ దాస్ ప్రకటించారు. అలాగే జూన్ 28న జరిగే జంతర్‌మంతర్ నిరసన కార్యక్రమం కోసం ప్రత్యేక సమన్వయ కమిటీని కూడా ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు.

జేకేసీఏ అధ్యక్షుడు జావిద్ కితాబ్ సస్పెన్షన్

- ఏపెక్స్ కౌన్సిల్‌లో 8-0 మెజారిటీతో తీర్మానం
- వెంటనే అమలు చేయాలని ఆదేశాలు

శ్రీనగర్: జమ్మూ–కాశ్మీర్ క్రికెట్ అసోసియేషన్ (జేకేసీఏ) అధ్యక్షుడు జావిద్ అహ్మద్ కితాబ్‌ను తక్షణ ప్రభావంతో సస్పెండ్ చేస్తూ అసోసియేషన్ ఏపెక్స్ కౌన్సిల్ నిర్ణయం తీసుకుంది. జూన్ 25న ఆమోదించిన ఈ తీర్మానానికి ఏపెక్స్ కౌన్సిల్‌లోని సభ్యులు 8–0 మెజారిటీతో మద్దతు తెలిపినట్లు జేకేసీఏ శుక్రవారం విడుదల చేసిన నోటిఫికేషన్‌లో వెల్లడించింది. జేకేసీఏ రాజ్యాంగంలోని నిబంధన 23(ఐ) ప్రకారం అధ్యక్షుడి ప్రవర్తన, సస్పెన్షన్‌కు సంబంధించిన అంశంపై తీర్మానాన్ని అర్హులైన ఏపెక్స్ కౌన్సిల్ సభ్యులకు పంపించారు. ఈ వ్యవహారం నేరుగా అధ్యక్షుడికి సంబంధించినది కావడంతో జావిద్ కితాబ్‌కు తీర్మానాన్ని పంపలేదని పేర్కొన్నారు. మిగిలిన తొమ్మిది మంది సభ్యుల్లో ఎనిమిది మంది తీర్మానానికి అనుకూలంగా ఓటు వేయగా, ఒక సభ్యుడు ఎలాంటి అభిప్రాయం వెల్ల డించలేదని నోటిఫికేషన్‌లో పేర్కొన్నారు. జేకేసీఏ రాజ్యాంగంలోని నిబంధనలు 23(ఐ), 48(6) ప్రకారం తీర్మానం చట్టబద్ధంగా ఆమోదం పొంది దని, దాని ఆధారంగా జావిద్ అహ్మద్ కితాబ్‌ను అధ్యక్ష పదవి నుంచి తక్షణ ప్రభావంతో సస్పెండ్ చేసినట్లు అసోసియేషన్ స్పష్టం చేసింది. ఈ తీర్మానానికి ఏపెక్స్ కౌన్సిల్ సమావేశంలో ఆమోదించిన తీర్మానంతో సమానమైన చట్టబద్ధత, అమలు శక్తి ఉంటుందని జేకేసీఏ తెలిపింది. రాజ్యాంగ నిబంధన ల మేరకు దీనిని తదుపరి ఏపెక్స్ కౌన్సిల్ సమావే శంలో ధ్రువీకరణ కోసం ప్రవేశపెట్ట నున్నట్లు వెల్ల డించింది. ఇదిలాఉంటే సస్పెన్షన్ తీర్మానాన్ని వెంట నే అమలు చేయాలని జేకేసీఏ అధికారులు, ఉద్యోగులు, అనుబంధ యూనిట్లు, ఇతర బాధ్యులందరికీ ఆదేశాలు జారీ చేసింది.

నాలుగేళ్ల తర్వాత!

సింగిల్స్ బరిలోకి సెరెనా విలియమ్స్

- వింబుల్డన్ తొలి రౌండ్‌లో 20 ఏళ్ల మాయా జాయింట్‌తో పోరు
- డబుల్స్‌లో సోదరి వీనస్‌తో జోడీ
- పురుషుల డ్రాలో సిన్నర్–జొకోవిచ్
- సోమవారం నుంచి ప్రారంభం కానున్న వింబుల్డన్

లండన్: టెన్నిస్ దిగ్గజం సెరెనా విలియమ్స్ నాలుగేళ్ల విరామం తర్వాత మళ్లీ వింబుల్డన్ సింగిల్స్ బరిలోకి దిగుతోంది. ఏడు సార్లు వింబుల్డన్ సింగిల్స్ ఛాంపియన్‌గా నిలిచిన 44 ఏళ్ల సెరెనాకు తొలి రౌండ్‌లోనే యువ ప్రత్యర్థి ఎదురైంది. ఆల్ ఇంగ్లండ్ క్లబ్ ఇచ్చిన వైల్డ్‌కార్డ్‌తో టోర్నీలో అడుగుపెడుతున్న ఆమె, ప్రపంచ ర్యాంకింగ్స్‌లో 53వ స్థానంలో ఉన్న 20 ఏళ్ల ఆస్ట్రేలియా క్రీడాకారిణి మాయా జాయింట్‌తో తొలి మ్యాచ్‌లో తలపడనుంది. సింగిల్స్‌తో పాటు డబుల్స్‌లో కూడా సెరెనా తన సోదరి వీనస్ విలియమ్స్‌తో కలిసి పోటీపడనుంది.

యువ ప్రత్యర్థితో సవాల్

మిచిగన్‌లో జన్మించిన మాయా జాయింట్ తన తండ్రి ద్వారా ఆస్ట్రేలియాకు ప్రాతినిధ్యం వహిస్తోంది. గతేడాది ఈస్ట్‌బోర్న్ ఓపెన్‌ను గెలిచి డబ్ల్యూటీఏ టూర్‌లో రెండు సింగిల్స్ టైటిళ్లు సాధించిన ఆమె, అదే సమయంలో వింబుల్డన్‌లో అరంగేట్రం చేసింది. అయితే తొలి రౌండ్‌లోనే నిష్క్రమించింది. ఇక సెరెనా చివరిసారిగా 2022 అమెరికా ఓపెన్‌లో సింగిల్స్ మ్యాచ్ ఆడింది. ఆ టోర్నీ అనంతరం టెన్నిస్‌కు దూరమైన ఆమె, 2023లో రెండో కుమార్తెకు జన్మనిచ్చింది. ఇటీవల రెండు డబుల్స్ వార్మప్ మ్యాచ్‌లతో పునరాగమనం ప్రారంభించిన సెరెనా ఇప్పుడు మళ్లీ సింగిల్స్‌లో అదృష్టాన్ని పరీక్షించుకోనుంది. తొలి రౌండ్‌లో విజయం సాధిస్తే రెండో రౌండ్‌లో 29వ సీడ్ అలెగ్జాండ్రా ఈలా, ఆ తర్వాత మూడో రౌండ్‌లో డిఫెండింగ్ ఛాంపియన్ ఇగా స్వియాటెక్‌ను ఎదుర్కొనే అవకాశం ఉంది. మహిళల డబుల్స్‌లో సెరెనా–వీనస్ విలియమ్స్ సోదరీమణులు వైల్డ్‌కార్డ్ ఎంట్రీతో బరిలోకి దిగుతున్నారు. తొలి రౌండ్‌లో కొలంబియాకు చెందిన కమిలా ఒసోరియో, అర్జెంటీనాకు చెందిన సోలానా సియెరా జోడీని ఎదుర్కొంటారు. ఈ సోదరీమణులు కలిసి ఇప్పటివరకు 14 గ్రాండ్‌స్లామ్ డబుల్స్ టైటిళ్లు, అందులో ఆరు వింబుల్డన్ కిరీటాలు గెలుచుకుని చరిత్ర సృష్టించారు.

పురుషుల డ్రాలో హోరాహోరీ పోటీ

పురుషుల సింగిల్స్‌లో టాప్‌సీడ్, డిఫెండింగ్ ఛాంపియన్ జానిక్ సిన్నర్ తొలి రౌండ్‌లో మియోమిర్ కెచ్‌మనోవిచ్‌తో తలపడనున్నాడు. ఏడు సార్లు వింబుల్డన్ విజేత నోవాక్ జొకోవిచ్ కూడా అదే అర్ధభాగంలో ఉండడంతో సెమీఫైనల్లో వీరిద్దరూ తలపడే అవకాశముంది.

జొకోవిచ్ తొలి రౌండ్‌లో చైనాకు చెందిన వూ యిబింగ్‌ను ఎదుర్కొంటాడు. గత ఏడాది ఫైనలిస్ట్, రెండుసార్లు ఛాంపియన్ కార్లోస్ అల్కరాజ్ మణికట్టు గాయం కారణంగా ఈసారి టోర్నీకి దూరమయ్యాడు. సోమవారం నుంచి వింబుల్డన్ ప్రధాన పోటీలు ప్రారంభం కానున్నాయి.

మహిళా క్రికెటర్లకు ఐసీసీ అండ

- ట్రోలింగ్‌పై కఠిన చర్యలు
- ఆన్‌లైన్ వేధింపుల నుంచి రక్షణకు 100 మందికిపైగా పేర్లు నమోదు

లండన్: సోషల్ మీడియాలో మహిళా క్రికెటర్లపై పెరుగుతున్న ట్రోలింగ్, దుర్భాషల వ్యాఖ్యలను అరికట్టేందుకు అంతర్జాతీయ క్రికెట్ మండలి (ఐసీసీ) చేపట్టిన ప్లేయర్ ప్రొటెక్షన్ ప్రోగ్రామ్‌కు విశేష స్పందన లభిస్తోంది. కృత్రిమ మేధ (ఏఐ) ఆధారిత మోడరేషన్ సంస్థ ఫ్రీడమ్2హియర్ భాగస్వామ్యంతో అమలవుతున్న ఈ కార్యక్రమంలో ఇప్పటికే 100 మందికిపైగా మహిళా క్రికెటర్లు చేరారు. ప్రస్తుతం జరుగుతున్న మహిళల టీ20 ప్రపంచకప్‌లో దాదాపు 60 వేల హానికర పోస్టులు, వ్యాఖ్యలను ఈ వ్యవస్థ తొలగించినట్లు ఐసీసీ వెల్లడించింది. ఏడు జట్ల ఆటగాళ్లు కార్యక్రమంలో భాగస్వామ్యం టీ20 ప్రపంచకప్ ప్రారంభానికి ముందే మరో 50 మందికిపైగా ఆటగాళ్లు ఈ కార్యక్రమంలో చేరారు. ప్రస్తుతం ప్రపంచకప్‌లో పాల్గొంటున్న 12 జట్లలో ఏడు జట్ల క్రికెటర్లు ఈ రక్షణ కార్యక్రమంలో భాగస్వాములయ్యారు. ఆటగాళ్లతో పాటు అంపైర్లు, బ్రాడ్‌కాస్టర్లు కూడా ఇందులో నమోదు కావడం విశేషం. అధికారిక ఐసీసీ సోషల్ మీడియా ఖాతాలకూ ఇదే రక్షణ వ్యవస్థను వర్తింపజేస్తున్నారు.

KALINGA STADIUM
ODISHA
NATIONAL INTER-STATE SENIOR ATHLETICS CHAMPIONSHIPS 2026
INDIAN ATHLETICS
296
QUALIFIED
for
20th Asian Games 2026
Nagoya, Japan

తేజస్‌కు స్వర్ణం

- 110 మీటర్ల హర్డిల్స్‌లో 13.61 సెకన్లలో రేసు ముగింపు
- ఖాయమైన ఆసియా క్రీడల బెర్త్

భువనేశ్వర్: జాతీయ ఇంటర్‌స్టేట్ సీనియర్ అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్‌లో జాతీయ రికార్డ్ హోల్డర్ తేజస్ షిర్సే మరోసారి తన సత్తా చాటాడు. పురుషుల 110 మీటర్ల హర్డిల్స్‌లో స్వర్ణ పతకాన్ని సునాయాసంగా కైవసం చేసుకున్న అతడు ఆసియా క్రీడల అర్హత సమయాన్ని అధిగమించి జపాన్‌లో జరిగే ఆసియా క్రీడల్లో పాల్గొనే అవకాశాన్ని దాదాపు ఖాయం చేసుకున్నాడు. మహారాష్ట్రకు చెందిన 24 ఏళ్ల తేజస్ షిర్సే 13.61 సెకన్లలో రేసును ముగించి స్వర్ణ పతకాన్ని గెలుచుకున్నాడు. అథ్లెటిక్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఏఎఫ్ఐ) నిర్దేశించిన 13.63 సెకన్ల ఆసియా క్రీడల అర్హత సమయాన్ని అధిగమించాడు. ఇటీవల లూథియానాలో జరిగిన ఇండియన్ అథ్లెటిక్స్ సిరీస్‌లో 13.27 సెకన్లతో జాతీయ రికార్డు నెలకొల్పిన తేజస్ ఇప్పటికే కామన్వెల్త్ క్రీడల భారత జట్టులో కూడా స్థానం దక్కించుకున్నాడు. తమిళనాడుకు చెందిన మానవ్ ఆర్ 13.66 సెకన్లతో రజత పతకం, కర్ణాటకకు చెందిన కృషిక్ ఎం 13.69 సెకన్లతో కాంస్య పతకాన్ని సాధించారు.

పతకమే తదుపరి లక్ష్యం

రేసులో మూడు ఫాల్స్ స్టార్ట్‌లు, ఒక అథ్లెట్ అనర్హత చోటు చేసుకున్నాయని, వర్షం కారణంగా ట్రాక్ మెత్తబడటంతో పలువురికి స్టార్టింగ్ బ్లాక్‌ల వద్ద ఇబ్బందులు ఎదురయ్యాయని తేజస్ తెలిపాడు. తన ప్రధాన లక్ష్యం ఆసియా క్రీడల అర్హత సాధించడమేనని, అందుకే పూర్తి స్థాయిలో వేగాన్ని ప్రదర్శించలేదని పేర్కొన్నాడు. ప్రస్తుతం ఆసియా సీజన్ ర్యాంకింగ్స్‌లో ఐదో స్థానంలో ఉన్నానని, ఆసియా క్రీడల్లో పతకం గెలవడమే తన లక్ష్యమని స్పష్టం చేశాడు. జులై 16న లౌసానే లేదా జులై 18న బుడాపెస్ట్‌లో జరిగే పోటీల్లో పాల్గొని, అనంతరం జులై 27 నుంచి కామన్వెల్త్ క్రీడల్లో బరిలోకి దిగనున్నట్లు తెలిపాడు.

టీమిండియాకు షాక్

- తొలి టీ20లో ఐర్లాండ్ చేతిలో పరాభవం
- తుది జట్టులో సూర్యవంశీకి దక్కని చోటు

బెల్‌ఫాస్ట్: ప్రపంచ టీ20 చాంపియన్ భారత జట్టుకు ఐర్లాండ్ ఊహించని షాక్ ఇచ్చింది. రెండు మ్యాచ్‌ల ట్వంటీ–20 సిరీస్‌లో భాగంగా శుక్రవారం జరిగిన తొలి మ్యాచ్‌లో 34 పరుగుల తేడాతో భారత్‌ను ఓడించి చరిత్ర సృష్టించింది. ప్రస్తుత ప్రపంచ ట్వంటీ–20 చాంపియన్‌పై ఏ ఫార్మాట్‌లోనైనా ఐర్లాండ్‌కు ఇదే తొలి విజయం. ఈ గెలుపుతో రెండు మ్యాచ్‌ల సిరీస్‌లో 1–0 ఆధిక్యంలో నిలిచింది. 183 పరుగుల విజయలక్ష్యంతో బరిలోకి దిగిన భారత్ 148 పరుగులకే ఆలౌటైంది. ఆరంభంలో దూకుడుగా ఆడిన అభిషేక్ శర్మ కేవలం 20 బంతుల్లోనే అర్ధశతకం సాధించి ఆశలు రేకెత్తించినా, మరోవైపు వరుసగా వికెట్లు పడిపోవడంతో భారత్ కోలుకోలేకపోయింది. అంతర్జాతీయ అరంగేట్రం చేసిన ఐర్లాండ్ పేసర్ జై మూంద్రా (2/26) తొలి దెబ్బ కొట్టాడు. సంజూ శాంసన్‌ను బౌల్డ్ చేసి భారత పతనానికి శ్రీకారం చుట్టాడు. అనంతరం మాట్ హోలార్డ్ (3/28) అద్భుత బౌలింగ్‌తో ఇషాన్ కిషన్, శ్రేయస్ అయ్యర్‌లను పెవిలియన్‌కు పంపాడు. టీ20 జట్టుకు పూర్తి స్థాయి కెప్టెన్‌గా తొలి మ్యాచ్ ఆడిన శ్రేయస్ అయ్యర్ నిరాశపరిచాడు. పవర్‌ప్లే ముగిసే సమయానికి భారత్ 68 పరుగులు చేసినప్పటికీ మూడు కీలక వికెట్లు కోల్పోయింది.

అభిషేక్ ఒంటరి పోరాటం

లియామ్ మెక్‌కార్తీ బౌలింగ్‌లో వరుస బౌండరీలతో అభిషేక్ శర్మ వేగంగా అర్ధశతకం పూర్తి చేశాడు. అయితే అతను అవుటైన తర్వాత తిలక్ వర్మ, శివమ్ దూబే, వాషింగ్టన్ సుందర్, అర్ష్‌దీప్ సింగ్ పెద్దగా ప్రభావం చూపలేకపోయారు. చివరికి భారత ఇన్నింగ్స్ 148 పరుగుల వద్ద ముగియడంతో ఐర్లాండ్ చారిత్రక విజయాన్ని సొంతం చేసుకుంది. అంతకుముందు టాస్ ఓడి తొలుత బ్యాటింగ్ చేసిన ఐర్లాండ్ 20 ఓవర్లలో 9 వికెట్లకు 182 పరుగులు చేసింది. భారత పేసర్లు ఆరంభంలోనే వరుస వికెట్లు పడగొట్టి ఆతిథ్య జట్టును 30/3, అనంతరం 51/4తో కష్టాల్లోకి నెట్టారు. నాలుగు నెలల గాయం నుంచి కోలుకుని తిరిగి జట్టులోకి వచ్చిన హర్షిత్ రాణా అద్భుతంగా బౌలింగ్ చేసి 3 వికెట్లు పడగొట్టాడు. అర్ష్‌దీప్ సింగ్ రెండు వికెట్లు, అక్షర్ పటేల్ రెండు వికెట్లు సాధించి ఐర్లాండ్‌ను కట్టడి చేశారు.

ఆదుకున్న టక్కర్, డెలానీ

ఐర్లాండ్ కెప్టెన్ లోర్కన్ టక్కర్ 36 బంతుల్లో 50 పరుగులు చేసి జట్టును ఆదుకున్నాడు. అనంతరం గారెత్ డెలానీ (49) జార్జ్ డాక్రెల్‌తో కలిసి కీలక భాగస్వామ్యం నెలకొల్పాడు. ముఖ్యంగా ప్రసిద్ధ్ కృష్ణ వేసిన 16వ ఓవర్‌లో నాలుగు, ఆరు, ఆరు, ఆరు బాదుతూ 27 పరుగులు రాబట్టాడు. ప్రసిద్ధ్ కృష్ణ నాలుగు ఓవర్లలో 57 పరుగులు

సమర్పించుకోగా, వాషింగ్టన్ సుందర్ వేసిన ఏకైక ఓవర్‌లోనే 19 పరుగులు రావడం ఐర్లాండ్‌కు భారీ స్కోరు అందించడంలో కీలకంగా మారింది. ఇదిలాఉంటే ఈ మ్యాచ్‌లో యువ సంచలనం వైభవ్ సూర్యవంశీ అంతర్జాతీయ అరంగేట్రం చేస్తాడని అభిమానులు ఆసక్తిగా ఎదురుచూసినా, తుది జట్టులో చోటు దక్కలేదు. రెండో టీ20లో అతడికి అవకాశం లభించే అవకాశాలు కనిపిస్తున్నాయి.

Business బిజినెస్

మళ్లీ పెరిగిన ఫారెక్స్ నిల్వలు

- ఆర్‌బీఐ తాజా గణాంకాల్లో 96.3 కోట్ల డాలర్ల వృద్ధి
- బంగారం విలువ పెరగడంతో 6,725.87 కోట్ల డాలర్లకు చేరిన నిల్వలు

ముంబై: దేశ విదేశీ మారక నిల్వలు మరోసారి పెరిగాయి. జూన్ 19తో ముగిసిన వారంలో విదేశీ మారక నిల్వలు 96.3 కోట్ల డాలర్లు పెరిగి 6,725.87 కోట్ల డాలర్లకు చేరినట్లు భారతీయ రిజర్వు బ్యాంకు (ఆర్‌బీఐ) శుక్రవారం విడుదల చేసిన గణాంకాలు వెల్లడించాయి. అంతకుముందు వారంలో విదేశీ మారక నిల్వలు 998.5 కోట్ల డాలర్లు తగ్గి 6,716.25 కోట్ల డాలర్లకు చేరిన విషయం తెలిసిందే. తాజా వారంలో బంగారం నిల్వల విలువ పెరగడం వల్ల మొత్తం నిల్వలు మళ్లీ వృద్ధి బాట పట్టాయి. విదేశీ మారక నిల్వల్లో అత్యధిక వాటా కలిగిన విదేశీ కరెన్సీ ఆస్తులు మాత్రం తగ్గుముఖం పట్టాయి. జూన్ 19తో ముగిసిన వారంలో ఇవి 307.2 కోట్ల డాలర్లు తగ్గి 5,412.17 కోట్ల డాలర్లకు చేరాయి. విదేశీ కరెన్సీ ఆస్తుల విలువను డాలర్లలో లెక్కించేటప్పుడు యూరో, పౌండ్, యెన్ వంటి ఇతర కరెన్సీల మారకపు విలువల్లో వచ్చిన పెరుగుదల లేదా తగ్గుదల ప్రభావం కూడా పరిగణనలోకి తీసుకుంటారు.

భారీగా పెరిగిన బంగారం నిల్వలు

ఈ వారంలో దేశ బంగారం నిల్వల విలువ 411 కోట్ల డాలర్లు పెరిగి 1,079.30 కోట్ల డాలర్లకు చేరింది. మొత్తం విదేశీ మారక నిల్వలు పెరగడంలో ఇదే ప్రధాన కారణమని ఆర్‌బీఐ తెలిపింది. అంతర్జాతీయ ద్రవ్య నిధి కేటాయించే ప్రత్యేక డ్రాయింగ్ హక్కులు (ఎస్‌డీఆర్) 5.2 కోట్ల డాలర్లు తగ్గి 186.47 కోట్ల డాలర్లకు చేరాయి. అలాగే అంతర్జాతీయ ద్రవ్య నిధి (ఐఎంఎఫ్) వద్ద భారత్‌కు ఉన్న రిజర్వు స్థానం కూడా 2.2 కోట్ల డాలర్లు తగ్గి 47.93 కోట్ల డాలర్లుగా నమోదైనట్లు ఆర్‌బీఐ వెల్లడించింది.

ఏఐ షేర్లతో ఆసియా మార్కెట్లకు షాక్

- లాభాల స్వీకరణతో జపాన్, దక్షిణ కొరియా సూచీల్లో భారీ పతనం

చమురు ధరలు దిగివేత.. అమెరికా ఫ్యూచర్స్ కూడా నష్టాల బాటలో

బ్యాంకాక్: కృత్రిమ మేధ (ఏఐ) ఆధారిత కంపెనీల షేర్లలో ఇటీవల నమోదైన భారీ ర్యాలీ అనంతరం పెట్టుబడిదారులు లాభాల స్వీకరణకు మొగ్గు చూపడంతో శుక్రవారం ఆసియా స్టాక్ మార్కెట్లు తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొన్నాయి. ముఖ్యంగా జపాన్, దక్షిణ కొరియా స్టాక్ మార్కెట్లలో భారీ అమ్మకాలు చోటుచేసుకోవడంతో ప్రధాన సూచీలు ఒక్కరోజే గణనీయంగా క్షీణించాయి. అమెరికా ఫ్యూచర్స్ కూడా నష్టాల్లో ట్రేడవుతుండగా, అంతర్జాతీయ మార్కెట్లో ముడి చమురు ధరలు తగ్గుముఖం పట్టాయి. జపాన్ నిక్కీ–225 సూచీ 5 శాతం క్షీణించి 68,783.50 వద్ద ముగిసింది. దక్షిణ కొరియా కోస్పీ సూచీ 8.4 శాతం పతనమై 8,182.54కు చేరింది. ఈ రెండు సూచీలు వారారంభంలోనే రికార్డు గరిష్ఠాలను నమోదు చేయడం గమనార్హం. హాంకాంగ్ హ్యాంగ్ సెంగ్ సూచీ 1.9 శాతం తగ్గి 22,644.49కు చేరగా, చైనా షాంఘై కాంపోజిట్ సూచీ 2.1 శాతం క్షీణించి 4,032.30 వద్ద ముగిసింది. తైవాన్ తైఎక్స్ సూచీ 3.3 శాతం నష్టపోగా, ఆస్ట్రేలియా ఎస్ అండ్ పీ/ఏఎస్ఎక్స్–200 సూచీ మాత్రం దాదాపు స్థిరంగా కొనసాగింది. ఏఐ డేటా సెంటర్లు, సాంకేతిక రంగ పెట్టుబడుల్లో భారీగా నిధులు ప్రవహించడంతో ఇటీవలి కాలంలో ఈ రంగ షేర్లు గణనీయంగా పెరిగాయి. అయితే షేర్ల విలువలు వేగంగా పెరగడంతో వాటి లాభదాయకత అదే స్థాయిలో కొనసాగుతుందా అనే సందేహాలు పెట్టుబడిదారుల్లో పెరిగాయి. దీంతో లాభాలను సొంతం చేసుకునేందుకు విక్రయాలకు దిగడంతో మార్కెట్లలో తీవ్ర హెచ్చుతగ్గులు కనిపించాయి.

తగ్గిన స్పేస్‌ఎక్స్, చమురు ధరలు

స్పేస్‌ఎక్స్ షేరు మరో ఒక శాతం క్షీణించి, ఈ నెల ప్రారంభంలో నాస్‌డాక్‌లో నమోదైన తర్వాత కనిష్ఠ ముగింపు స్థాయికి చేరింది. అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ ముడి చమురు ధర 1.8 శాతం తగ్గి బ్యారెల్‌కు 74.13 డాలర్లకు చేరగా, అమెరికా ప్రమాణ క్రూడ్ చమురు ధర 2 శాతం క్షీణించి 70.46 డాలర్లకు పడిపోయింది. ఇరాన్ యుద్ధం కారణంగా హోర్ముజ్ జలసంధి మూసివేతతో గతంలో బ్యారెల్ ధర 100 డాలర్లకు పైగా చేరిన చమురు ప్రస్తుతం క్రమంగా తగ్గుతోంది. అమెరికాలో ద్రవ్యోల్బణం ఏప్రిల్‌లో 3.8 శాతం ఉండగా, మేలో 4.1 శాతానికి పెరిగింది. అయినప్పటికీ చమురు ధరలు తగ్గుతుండటంతో భవిష్యత్‌లో ద్రవ్యోల్బణ ఒత్తిడి తగ్గే అవకాశముందని ఆర్థిక నిపుణులు అంచనా వేస్తున్నారు. కరెన్సీ మార్కెట్లో అమెరికా డాలర్‌తో పోలిస్తే జపాన్ యెన్ స్వల్పంగా బలపడగా, యూరో విలువ కూడా డాలర్‌తో పోలిస్తే కొద్దిగా పెరిగింది.

ఉబెర్‌కు ప్రభ్‌జీత్ రాజీనామా

- దశాబ్దానికి పైగా సేవల అనంతరం తప్పుకున్న ఇండియా అధ్యక్షుడు

న్యూఢిల్లీ: ఆన్‌లైన్ క్యాబ్ సేవల సంస్థ ఉబెర్ ఇండియా, దక్షిణాసియా అధ్యక్షుడు ప్రభ్‌జీత్ సింగ్ తన పదవికి రాజీనామా చేశారు. దశాబ్దానికి పైగా ఉబెర్‌లో వివిధ బాధ్యతలు నిర్వహించిన ఆయన, మరో నాయకత్వ అవకాశాన్ని స్వీకరించేందుకు సంస్థను వీడుతున్నట్లు ఉబెర్ అధికారికంగా ప్రకటించింది. ఈ సందర్భంగా ఉబెర్ ప్రతినిధి మాట్లాడుతూ.. ప్రభ్‌జీత్ సింగ్ పదేళ్లకు పైగా సంస్థ అభివృద్ధికి అందించిన నాయకత్వం, సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. ఆయన చేసిన కృషికి సంస్థ తరపున కృతజ్ఞతలు తెలిపారు. భారత్ ఉబెర్‌కు ప్రపంచవ్యాప్తంగా అత్యంత కీలకమైన మార్కెట్లలో ఒకటిగా కొనసాగుతోందని, ఆవిష్కరణలు, దీర్ఘకాలిక వృద్ధికి ఇది ప్రధాన కేంద్రంగా ఉందని సంస్థ వెల్లడించింది. ప్రస్తుతం ఉబెర్ వ్యాపారం బలమైన స్థాయిలో ఉండడానికి గత కొన్నేళ్లుగా నిర్మించిన సమర్థవంతమైన బృందం, పటిష్ఠమైన వ్యవస్థలే కారణమని పేర్కొంటూ, భారత్‌లో తదుపరి వృద్ధి దశపై పూర్తిస్థాయి దృష్టి కొనసాగుతుందని ఉబెర్ స్పష్టం చేసింది.

మైక్రోఫైనాన్స్ రుణాలకు కొత్త భద్రత

- ఉమ్మడి క్రెడిట్ రిజిస్ట్రీ ప్రారంభం
- ఒకే వ్యక్తి పలుమార్లు రుణాలు పొందకుండా నిఘా
- లాభాపేక్షలేని మైక్రోఫైనాన్స్ సంస్థలకు రికార్డెంట్ కొత్త వేదిక

కోల్‌కతా: లాభాపేక్షలేని మైక్రోఫైనాన్స్ సంస్థల కోసం ఫిన్‌టెక్ సంస్థ రికార్డెంట్ ఉమ్మడి రుణ సమాచార వేదికను అందుబాటులోకి తీసుకొచ్చింది. 'మైక్రోఫైనాన్స్ క్రెడిట్ రిజిస్ట్రీ' పేరుతో రూపొందించిన ఈ వ్యవస్థ ద్వారా రుణగ్రహీతలు ఇప్పటికే ఇతర సంస్థల నుంచి తీసుకున్న రుణాల వివరాలను ముందుగానే తెలుసుకునే అవకాశం కలుగుతుంది. దీంతో ఒకే వ్యక్తి అనేక సంస్థల నుంచి అధికంగా రుణాలు తీసుకుని ఆర్థిక భారం పెంచుకునే పరిస్థితులను నివారించడం, రుణ ఎగవేతలను తగ్గించవచ్చని సంస్థ తెలిపింది.

ముందే సమగ్ర సమాచారం

ఈ వేదిక ద్వారా సెక్షన్–8 కింద పనిచేస్తున్న లాభాపేక్షలేని మైక్రోఫైనాన్స్ సంస్థలు రుణగ్రహీతల రుణాలు, చెల్లింపుల వివరాలను పరస్పరం పంచుకోగలుగుతాయి. కొత్త రుణం మంజూరు చేసే ముందు సంబంధిత వ్యక్తిగత రుణ చరిత్రపై సమగ్ర సమాచారం అందుబాటులో ఉండటంతో రుణాల మదింపు మరింత పారదర్శకంగా, సమర్థవంతంగా జరిగే అవకాశం ఉంటుందని రికార్డెంట్ వెల్లడించింది. పెద్ద మైక్రోఫైనాన్స్ సంస్థలకు రుణగ్రహీతల సమాచారం విస్తృతంగా అందుబాటులో ఉన్నప్పటికీ, చిన్నస్థాయిలో పనిచేసే సెక్షన్–8 సంస్థలకు అలాంటి సౌకర్యం పరిమితంగా ఉందని సంస్థ పేర్కొంది. ఈ కారణంగా ఒకే వ్యక్తి రుణాలు తీసుకోవడం, చెల్లింపుల్లో విఫలమవడం వంటి సమస్యలు ఎదురవుతున్నాయని వివరించింది.

విమానయాన రంగానికి నష్టాల తుఫాన్

- ఈ ఏడాది రూ. 36–38 వేల కోట్ల నష్టాలు తప్పవన్న ఇక్రా
- పశ్చిమాసియా ఉద్రిక్తతలతో భారీగా పెరిగిన నిర్వహణ వ్యయాలు

ముంబై: దేశీయ విమానయాన రంగం ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో మరింత తీవ్రమైన ఆర్థిక ఒత్తిడిని ఎదుర్కోనున్నట్లు రేటింగ్ సంస్థ ఇక్రా హెచ్చరించింది. రూపాయి విలువ అమెరికా డాలర్‌తో పోలిస్తే క్షీణించడం, విమాన ఇంధన ధరలు భారీగా పెరగడం, కొత్త విమానాల డెలివరీలు కొనసాగుతుండటంతో లీజు అద్దెలు అధికమవడం వంటి కారణాలతో దేశీయ విమానయాన సంస్థల నికర నష్టాలు రూ. 36 వేల కోట్ల నుంచి రూ. 38 వేల కోట్ల వరకు చేరే అవకాశముందని తాజా అంచనాల్లో వెల్లడించింది. గతంలో 2027 ఆర్థిక సంవత్సరంలో విమానయాన సంస్థల నష్టాలు రూ. 11 వేల కోట్ల నుంచి రూ. 12 వేల కోట్లకు పరిమితమవుతాయని అంచనా వేసిన ఇక్రా, తాజా పరిస్థితుల నేపథ్యంలో ఆ అంచనాలను పూర్తిగా సవరించింది. అలాగే 2026 ఆర్థిక సంవత్సరంలో దేశీయ విమానయాన రంగం రూ. 32 వేల కోట్ల నుంచి రూ. 34 వేల కోట్ల వరకు నికర నష్టాలను చవిచూసిందని పేర్కొంది. అంతకుముందు ఇదే కాలానికి రూ. 17 వేల కోట్ల నుంచి రూ. 18 వేల కోట్ల మధ్యే నష్టాలు ఉంటాయని అంచనా వేసినప్పటికీ, పరిస్థితులు పూర్తిగా మారిపోయాయని వివరించింది.

చమురు ధరలతో పెరిగిన వ్యయభారం

పశ్చిమాసియాలో కొనసాగుతున్న ఘర్షణలతో ముడి చమురు ధరలు పెరగడం విమానయాన రంగంపై తీవ్ర ప్రభావం చూపింది. దీంతో విమాన ఇంధన ధరలు భారీగా పెరగడమే కాకుండా, రూపాయి బలహీనపడటంతో విదేశీ మారక నష్టాలు కూడా అధికమయ్యాయి. కొత్త విమానాల రాకతో లీజు అద్దెలు పెరగడం కూడా సంస్థల నిర్వహణ వ్యయాలను మరింత భారంగా మార్చిందని ఇక్రా పేర్కొంది. ఈ అదనపు వ్యయాలను పూర్తిగా టికెట్ ధరల రూపంలో ప్రయాణికులపై మోపే అవకాశం లేకపోవడంతో విమానయాన సంస్థల లాభదాయకత మరింత దెబ్బతింటుందని నివేదిక స్పష్టం చేసింది. జూన్ 1న ప్రకటించిన విమాన ఇంధన ధరలు నెలవారీగా మార్పులేకుండా ఉన్నప్పటికీ, గతేడాది ఇదేకాలంతో పోలిస్తే 26.9 శాతం అధికంగా ఉన్నాయని తెలిపింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికంలో సగటు విమాన ఇంధన ధరలు వార్షిక ప్రాతిపదికన 22.8 శాతం పెరిగినట్లు వెల్లడించింది.

ప్రయాణికుల వృద్ధి అంచనాలకు కోత

దేశీయ విమాన ప్రయాణికుల వృద్ధి అంచనాలను కూడా ఇక్రా తగ్గించింది. గతంలో 6 నుంచి 8 శాతం వృద్ధి నమోదవుతుందని అంచనా వేయగా, ఇప్పుడు దానిని 3 నుంచి 6 శాతానికి కుదించింది. మే నెలలో దేశీయ విమాన ప్రయాణికుల సంఖ్య 1.40 కోట్ల నుంచి 1.56 కోట్లకు పెరిగి 11.3 శాతం వృద్ధి నమోదైనప్పటికీ, గత ఏడాది ఇదే సమయంలో పహల్గామ్ ఉగ్రదాడి, అనంతరం భారత్–పాకిస్తాన్ సైనిక ఉద్రిక్తతల కారణంగా ప్రయాణికుల సంఖ్య గణనీయంగా తగ్గిన నేపథ్యంలో తక్కువ ప్రాతిపదికపై ఈ వృద్ధి నమోదైందని వివరించింది.

రామ్ చరణ్‌కు కొత్త ట్యాగ్?



మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ హీరోగా నటించిన 'పెద్ది' చిత్రం ఆయన కెరీర్‌లో మరో విజయాన్ని నమోదు చేసినట్లు సినీ వర్గాల్లో చర్చ జరుగుతోంది. ఈ సినిమా అనంతరం రామ్ చరణ్‌కు సంబంధించిన ఒక ఆసక్తికర అంశం ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. గతంలో విడుదలైన 'గేమ్ ఛేంజర్' సినిమా సమయంలో రామ్ చరణ్‌కు 'గ్లోబల్ స్టార్' అనే ట్యాగ్‌ను ఉపయోగించారు. అయితే ఆ తర్వాత మళ్లీ 'మెగా పవర్ స్టార్' ట్యాగ్‌కే ప్రాధాన్యం ఇచ్చారు. తాజాగా ఇప్పుడు 'న్యూ ఏజ్ మెగాస్టార్' అనే కొత్త ట్యాగ్ సోషల్ మీడియాలో చర్చనీయాంశంగా మారింది. ఇటీవల ఈ ట్యాగ్ విషయంలో మెగాస్టార్ చిరంజీవి కూడా ఆనందం వ్యక్తం చేసినట్లు ప్రచారం జరుగుతోంది. ఇదే సమయంలో సోషల్ మీడియా వేదికగా రామ్ చరణ్‌కు 'మెగా పవర్ స్టార్'కు బదులుగా 'న్యూ ఏజ్ మెగాస్టార్' అనే ట్యాగ్‌ను అభిమానులు విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు. దీంతో భవిష్యత్తులో టాలీవుడ్‌లో రామ్ చరణ్‌కు ఇదే కొత్త గుర్తింపుగా మారుతుందా అనే చర్చ మొదలైంది. అలాగే దర్శకుడు సుకుమార్‌తో చేయనున్న తదుపరి ప్రాజెక్ట్‌కు కూడా ఇదే ట్యాగ్ ఉపయోగిస్తే అభిమానుల్లో మరింత ఉత్సాహం పెరిగే అవకాశాలు ఉన్నాయని సినీ వర్గాలు భావిస్తున్నాయి. అయితే ఈ కొత్త ట్యాగ్ అధికారికంగా కొనసాగుతుందా లేదా అనేది భవిష్యత్తులో తేలనుంది.

ఐటెం సాంగ్ అనడం కరెక్ట్ కాదు!

ఐటెం సాంగ్' అనడం కరెక్ట్ కాదు. మిల్కీ బ్యూటీ తమన్నా భాటియా ఇటీవల చేసిన వ్యాఖ్యలు మరోసారి సినీ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి. ఇటీవల దక్షిణ భారత సినీ పరిశ్రమలో మహిళల పాత్రల చిత్రణపై ఆమె చేసిన వ్యాఖ్యలు వార్తల్లో నిలిచాయి. సౌత్ సినిమాల్లో మహిళలను చూసే విధానంలో పురుషాధిక్య దృక్పథం కనిపిస్తోందని, హీరోయిన్లను గౌరవప్రదమైన పాత్రల కంటే ఎక్కువగా గ్లామర్ కోణంలోనే చూపించే ప్రయత్నం జరుగుతుందని ఆమె అభిప్రాయపడింది. బాలీవుడ్‌లో నటన లేదా గ్లామర్‌కు ప్రాధాన్యం ఇచ్చే స్వేచ్ఛ నటీమణులకు ఉంటుందని, కానీ సౌత్ ఇండస్ట్రీలో మాత్రం రెండింటినీ సమతుల్యం చేయాల్సిన పరిస్థితి ఉంటుందని తమన్నా పేర్కొంది. ఇక ప్రస్తుతం సినిమాల్లో ఎక్కువగా కనిపించకపోయినా, ప్రత్యేక గీతాల ద్వారా తమన్నా ప్రేక్షకులను అలరిస్తోంది. ముఖ్యంగా 'జైలర్' సినిమాలో చేసిన స్పెషల్ సాంగ్ మంచి ఆదరణ పొందింది. అనంతరం మరికొన్ని చిత్రాల్లో కూడా ఆమె ప్రత్యేక పాటల ద్వారా ప్రేక్షకులను ఆకట్టుకుంది. అయితే ఈ తరహా పాటలను 'ఐటెం సాంగ్స్' అని పిలవడాన్ని తమన్నా తప్పుబట్టింది. అలాంటి పదజాలం మహిళలకు మర్యాదపూర్వకంగా ఉండదని ఆమె స్పష్టం చేసింది. ఒక ప్రత్యేక పాట కోసం నటీమణులు ఎంతో కష్టపడతారని, అలాంటి శ్రమకు తగిన గౌరవం ఇవ్వాల్సిన అవసరం ఉందని పేర్కొంది. 'ఐటెం సాంగ్' అనే పదం ఉపయోగించడం వల్ల నటీమణుల కృషికి సరైన గుర్తింపు దక్కదని, ఈ విధానంలో మార్పు రావాల్సిన అవసరం ఉందని తమన్నా అభిప్రాయపడింది. నటీమణులను కేవలం గ్లామర్ డాల్స్‌గా కాకుండా, వారి నటనా ప్రతిభకు కూడా సమాన ప్రాధాన్యం ఇవ్వాలని ఆమె సూచించింది.

భవిష్యత్‌లో బాహుబలి పార్ట్ –3?

దర్శకధీరుడు ఎస్.ఎస్. రాజమౌళి తెరకెక్కించిన 'బాహుబలి' సిరీస్ భారతీయ సినీ చరిత్రలో సరికొత్త అధ్యాయాన్ని సృష్టించింది. ఈ రెండు చిత్రాలు కేవలం భారీ వసూళ్లను సాధించడమే కాకుండా, భారతీయ చిత్ర నిర్మాణ స్థాయిని ప్రపంచవ్యాప్తంగా కొత్త స్థాయికి తీసుకెళ్లాయి. 'బాహుబలి: ది బిగినింగ్', 'బాహుబలి: ది కన్‌క్లూజన్' చిత్రాలు ఘన విజయాలు సాధించడంతో మూడో భాగం కూడా వస్తుందనే ఆశలను అభిమానులు ఎన్నో రోజులుగా వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే పలుమార్లు ఈ అంశంపై రాజమౌళి ఇంటర్వ్యూల్లో స్పందిస్తూ, భవిష్యత్తులో 'బాహుబలి పార్ట్–3' వచ్చే అవకాశాలను ప్రస్తావించారు. అయితే తాజాగా ఈ విషయంపై అధికారిక ప్రకటన వెలువడింది. 'బాహుబలి పార్ట్–3'కు సంబంధించి ప్రముఖ ఓటీటీ సంస్థ నెట్‌ఫ్లిక్స్ ప్రత్యేక వీడియోను విడుదల చేసింది. 'బాహుబలి: ది టార్చ్ బేరర్' స్ట్రీమింగ్ సందర్భంగా విడుదల చేసిన ఈ వీడియోలో ప్రభాస్, అనుష్క శెట్టి, రానా దగ్గుబాటి కనిపించారు. ఇందులో దర్శకుడు రాజమౌళి లేకపోయినా, ఈ విషయాన్ని తానే చెబుతున్నానంటూ రానా 'బాహుబలి పార్ట్–3' గురించి వెల్లడించారు. దీంతో 'బాహుబలి పార్ట్–3'పై అధికారికంగా స్పష్టత వచ్చినట్లైంది. ఈ ప్రకటనతో ప్రభాస్, రానా అభిమానులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఇదిలా ఉండగా, 'బాహుబలి: ది టార్చ్ బేరర్' శుక్రవారం నుంచి నెట్‌ఫ్లిక్స్‌లో స్ట్రీమింగ్‌కు అందుబాటులోకి వచ్చింది.

'ఓజీ-2'పై భారీ అంచానా!

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ నటించనున్న 'ఓజీ–2'పై ఇప్పటికే అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. భారీ బడ్జెట్‌తో రూపొందనున్న ఈ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్ట్‌కు పవన్ కళ్యాణ్ స్వయంగా నిర్మాణ బాధ్యతలు కూడా చేపట్టనున్నట్లు సినీ వర్గాల్లో చర్చ జరుగుతోంది. ఈ చిత్రాన్ని దర్శకుడు సుజీత్ ప్రత్యేకంగా తెరకెక్కించేందుకు విభిన్న ప్రణాళికలతో ముందుకు వెళ్తున్నట్లు సమాచారం. ఇటీవల ఈ సినిమాకు సంబంధించిన చర్చల్లో దర్శకుడు సుజీత్ చేసిన ఓ వ్యాఖ్య ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. సినిమాలో హీరోకు 'పెట్ డ్రాగన్' ఉంటుందని ఆయన చేసిన వ్యాఖ్య అభిమానుల్లో ఆసక్తిని మరింత పెంచింది. అయితే ఈ వ్యాఖ్యపై కొంతమంది అభిమానులు వాస్తవానికి భిన్నంగా ఊహాగానాలు చేస్తున్నట్లు కనిపిస్తోంది. 'పెట్ డ్రాగన్' అంటే నిజంగానే సినిమాలో హీరో ఒక డ్రాగన్‌ను పెంచుకుంటాడని భావిస్తూ సోషల్ మీడియాలో వివిధ కథనాలు ప్రచారం చేస్తున్నారు. కానీ వాస్తవానికి డ్రాగన్ అనేది పురాణ గాథలు, కల్పిత కథల్లో ఎక్కువగా కనిపించే అంశం. ముఖ్యంగా చైనా పురాణాల్లో డ్రాగన్‌కు ప్రత్యేక ప్రాధాన్యం ఉంది. దీంతో ఒక పీరియాడిక్ యాక్షన్ చిత్రంలో ఫాంటసీ అంశాలను అభిమానులు తమ ఊహలతో మరింత విస్తరించి చూసే అవకాశం ఉందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. గతంలో మహేష్ బాబు నటించిన 'స్పైడర్' చిత్రం గ్లింప్స్ విడుదల సమయంలో కూడా ఇలాంటి పరిస్థితి నెలకొంది. టైటిల్‌ను బట్టి సినిమాలో స్పైడర్‌కు సంబంధించిన ప్రత్యేక అంశాలు ఉంటాయని కొందరు భావించినప్పటికీ, ఆ తర్వాత అలాంటివి లేకపోవడంతో నిరాశ వ్యక్తమైంది. ఇదే తరహాలో 'ఓజీ–2' విషయంలోనూ అభిమానులు అతిగా అంచనాలు పెట్టుకోకుండా వాస్తవాలను అర్థం చేసుకోవాలని సినీ విశ్లేషకులు సూచిస్తున్నారు.

భయపెట్టనున్న 'డిమాంటి కాలనీ–3'

హారర్ థ్రిల్లర్ జానర్‌లో ప్రత్యేక గుర్తింపు పొందిన తమిళ చిత్రం 'డిమాంటి కాలనీ' సిరీస్ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంది. హీరో అరుళ్‌నిధి ప్రధాన పాత్రలో రూపొందిన ఈ చిత్రానికి ఇప్పటికే విడుదలైన రెండు భాగాలు ఘన విజయాలను సాధించి మంచి ఆదరణ పొందాయి. ఈ నేపథ్యంలో ఇప్పుడు మూడో భాగం 'డిమాంటి కాలనీ–3: ముగింపు ఇంకా చాలా దూరంలో ఉంది' పేరుతో ప్రేక్షకుల ముందుకు రానుంది. గత రెండు భాగాలను తెరకెక్కించిన దర్శకుడు అజయ్ జ్ఞానముత్తు ఈ చిత్రానికి కథను అందించడంతో పాటు దర్శకత్వ బాధ్యతలను కూడా నిర్వహించారు. ఫ్యాషన్ స్టూడియోస్ అధినేత సుధన్ సుందరంతో కలిసి మనీష్ సింఘాల్, దుర్గా రామ్ చౌదరి సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మించారు. ఈ సినిమాకు సంబంధించిన ప్రతి అప్‌డేట్ అభిమానులతో పాటు సినీ వర్గాల్లో కూడా ఆసక్తిని పెంచుతూ వచ్చింది. తాజాగా ఈ చిత్రాన్ని సెప్టెంబర్ 11న విడుదల చేయనున్నట్లు చిత్ర బృందం అధికారికంగా ప్రకటించింది. ఈ సందర్భంగా నిర్మాతల్లో ఒకరైన సుధన్ సుందరం మాట్లాడుతూ, 'ఈ సిరీస్‌లో వచ్చిన తొలి రెండు భాగాలు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఒక విజయవంతమైన చిత్రానికి సీక్వెల్ రూపొందించడం అంత సులభం కాదు. కానీ 'డిమాంటి కాలనీ' విషయంలో దర్శకుడు అజయ్ జ్ఞానముత్తు దాన్ని విజయవంతంగా సాధించారు. ఈ ప్రాజెక్ట్ కోసం దర్శకుడు, హీరో ఇద్దరూ ఎంతో బాధ్యతతో, అంకితభావంతో పనిచేసి సినిమాను మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లారు. త్వరలోనే ప్రమోషన్, మార్కెటింగ్ కార్యక్రమాలను ప్రారంభిస్తాం' అని తెలిపారు. ఇక ఈ చిత్రంలో అరుళ్‌నిధితో పాటు ప్రియా భవానీ శంకర్, గురు సోమసుందరం, జీఎం కుమార్, ముత్తుకుమార్, శ్రీకుమార్, మీనాక్షి గోవిందరాజన్, కదిర్, అర్చన రవిచంద్రన్ తదితరులు కీలక పాత్రల్లో నటించారు.

రూ.74 కోట్ల వసూళ్లు చేసిన

'కాక్‌టైల్–2'



భారీ అంచనాల నడుమ ప్రేక్షకుల ముందుకు వచ్చిన 'కాక్‌టైల్–2' చిత్రం బాక్సాఫీస్ వద్ద విజయవంతంగా తొలి వారాన్ని పూర్తి చేసుకుంది. ట్రేడ్ వర్గాల సమాచారం ప్రకారం, ఈ సినిమా మొదటి వారంలోనే రూ.74.31 కోట్ల గ్రాస్ వసూళ్లను సాధించి మంచి ప్రదర్శన కనబరిచింది. మొదటి రోజు నుంచే పట్టణ ప్రాంతాల్లోని సినీ ప్రేక్షకుల నుంచి ఈ చిత్రానికి మంచి ఆదరణ లభించింది. విడుదలైన తొలి రోజు శుక్రవారం రూ.14.10 కోట్ల వసూళ్లతో మంచి ఓపెనింగ్స్ సాధించిన ఈ చిత్రం, శనివారం రూ.17.15 కోట్లు, ఆదివారం రూ.18.85 కోట్లతో వీకెండ్‌లో భారీ వసూళ్లను నమోదు చేసింది. అలాగే వర్కింగ్ డేస్‌లో కూడా సినిమా నిలకడైన వసూళ్లను కొనసాగించింది. సోమవారం రూ.6.90 కోట్లు, మంగళవారం రూ.7.35 కోట్లు, బుధవారం రూ.5.46 కోట్లు, గురువారం రూ.4.50 కోట్లు రాబట్టి తొలి వారాన్ని విజయవంతంగా ముగించింది. ఈ చిత్రంలో షాహిద్ కపూర్, కృతి సనన్, రష్మిక మందన్న వంటి స్టార్ నటీనటులు కీలక పాత్రలు పోషించడం సినిమాకు ప్రధాన బలంగా మారింది. వీరి నటన, గ్లామర్, స్క్రీన్ ప్రెజెన్స్ ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. ముఖ్యంగా ప్రధాన పాత్రల మధ్య కెమిస్ట్రీ నగర ప్రాంతాల్లోని ప్రేక్షకులను థియేటర్లకు ఆకర్షించడంలో కీలక పాత్ర పోషించింది. అయితే స్టార్ కాస్ట్ పరంగా మంచి స్పందన వచ్చినప్పటికీ, బి మరియు సి సెంటర్లతో పాటు మాస్ ఏరియాల్లో మాత్రం సినిమా ఆశించిన స్థాయిలో రాణించలేకపోయినట్లు ట్రేడ్ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి. మాస్ ప్రేక్షకుల నుంచి ఆశించిన స్థాయిలో స్పందన లేకపోవడం చిత్ర యూనిట్‌ను కాస్త ఆందోళనకు గురిచేస్తోంది. ఇక రెండో వారంలోకి అడుగుపెడుతున్న సమయంలో 'కాక్‌టైల్–2'కు కొత్త సవాళ్లు ఎదురయ్యే అవకాశం కనిపిస్తోంది. భారీ తారాగణంతో రూపొందిన మల్టీస్టారర్ చిత్రం 'వెల్కమ్ టు ది జంగిల్' ఈ వారమే విడుదల కానుండటంతో పోటీ మరింత పెరగనుంది. ఈ నేపథ్యంలో బాక్సాఫీస్ వద్ద వసూళ్ల జోరును కొనసాగించేందుకు చిత్ర బృందం కొత్త వ్యూహంతో ముందుకొచ్చింది. శుక్రవారం నుంచి థియేటర్లలో 'బై వన్ గెట్ వన్' టికెట్ ఆఫర్‌ను అందుబాటులోకి తీసుకొచ్చింది.

నేను ఏ రిలేషన్‌షిప్‌లో లేను

తన వ్యక్తిగత జీవితంపై సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారానికి హీరోయిన్ శృతి హాసన్ స్పందించారు. ప్రస్తుతం తాను ఎవరితోనూ ఎలాంటి రిలేషన్‌షిప్‌లో లేనని ఆమె స్పష్టంచేశారు. ఒకప్పుడు తమిళ, తెలుగు, హిందీ చిత్రాల్లో వరుస అవకాశాలతో బిజీగా ఉన్న శృతి హాసన్, గత కొన్ని నెలలుగా సినిమాల్లో తన ప్రదర్శనను కొంత తగ్గించారు. ఇదే సమయంలో సోషల్ మీడియా వేదికగా అభిమానులతో మరింతగా మమేకమవుతూ, వారు అడిగే ప్రశ్నలకు సమాధానాలు ఇస్తున్నారు. ఈ క్రమంలో ఓ అభిమాని తన వ్యక్తిగత జీవితానికి సంబంధించిన ప్రశ్న అడగగా, దానికి స్పందించిన శృతి హాసన్ 'నేను ఎవరితోనూ, ఎలాంటి రిలేషన్‌షిప్‌లో లేను' అని స్పష్టం చేశారు. అలాగే మరో అభిమాని, 'నటి కాకపోయి ఉంటే ఏ వృత్తిని ఎంచుకునేవారు?' అని ప్రశ్నించగా, చిన్నపిల్లల మానసిక వైద్యురాలిగా ఉండేదానినని శృతి తెలిపారు. ఇదిలా ఉంటే, ఇటీవల రామ్ చరణ్ నటించిన 'పెద్ది' సినిమాలో శృతి హాసన్ ప్రత్యేక పాటలో కనిపించారు. అలాగే హీరోయిన్‌గా నటిస్తున్న 'సలార్–2' చిత్రం షూటింగ్ ఈ ఏడాది చివర్లో ప్రారంభం కానున్నట్లు సమాచారం.

Published and Editor Owned by Adula Thirupathi, and Printed by vattemula Rama krishna, RK Printers Mig 11, Block No 16, Ground Floor 4, Baghlingampally, Hyderabad 500044. Telangana State. and Published from 16-11-13/A, saleemnagar colony, Malakpet, Hyderabad, Telangana State. **Editor: Adula Thirupathi. RNI NO : TGTEL/25/A4244** Email: prajanaava@gmail.com. Phone No: 99484 33277